www.peoplesnews.in

హైదరాబాద్

# పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక...

దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 07 సోమవారం, సెప్టెంబర్ 29, 2025 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## ఛత్తీస్‌గఢ్‌లో ఎదురుకాల్పులు..

### - ముగ్గురు మావోయిస్టులు మృతి



**రాయ్‌పూర్,సెప్టెంబర్ 28:** ఛత్తీస్‌గఢ్‌లోని కాంకేర్ జిల్లాలో తుపాకులు గర్జించాయి. చింద్‌ఖేడ్ అటవీ ప్రాంతంలో తూటాల వర్షం కురిసింది. భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య భీకరమైన ఎదురుకాల్పులు సంభవించాయి. ఈ ఎదురుకాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఎదురుకాల్పులు కాంకేర్ ఎస్పీ కల్యాణ్ ఆధ్వర్యంలో ఆపరేషన్ జరిగింది. ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.





## నష్టపోనివ్వం..

# కష్టపడనివ్వం..

**మూసీనది పునరుజ్జీవానికి సహకరించండి**

**మహానగర మాయగాళ్ల మాటలు నమ్మకండి : పరివాహక ప్రాంత పేదలకు సీఎం రేవంత్‌రెడ్డి**

**హైదరాబాద్,సెప్టెంబర్ 28:** మూసీనది పరివా హక ప్రాంత పేద ప్రజలను నష్టపోనీవ్వం.. కష్టపడనివ్వమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భరోసా ఇచ్చారు. మూసీనది అంటే ముగ్గురు అన్నట్టుగా తయారైం దని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ఆ నది పునరుజ్జీవనానికి పేదలు సహకరించాలని కోరారు. మహానగరంలో మిగతా2లో...



## ఆ రోజు అందరూ ఖాదీ వస్త్రాలే ధరించండి..

### - 'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ పిలుపు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 28:** ప్రపంచ ఆర్థిక రంగం అస్థిరతను, అనిశ్చితిని ఎదుర్కొంటున్న తరుణంలో మిగతా దేశాల మాదిరిగానే మనం కూడా సొంత ఆర్థిక ప్రయోజనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, స్వదేశీ ఉత్పత్తుల వాడకానికి పెద్దపీట వేయాలని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. 'వికసిత్ భారత్ ' లక్ష్య సాధనకు దేశ ప్రజలు స్వయంసమృద్ధి బాటలో నడవడం తప్పనిసరని అన్నారు.దేశ స్వయంసమృద్ధి కోసం స్వదేశీ తయారీ మిగతా2లో...

## పాక్‌తో ఉత్కంఠ పోరు..

# ఆసియా కప్ భారత్ సొంతం


2లో

## రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు..

# నల్లమల నక్క

**తెలంగాణలో ఉన్నది జాయింట్ వెంచర్ ప్రభుత్వం**

**ముఖ్యమంత్రి పదవిని కాపాడుకోవడం కోసమే కర్నాటక కాంగ్రెస్ కుట్రలపై రేవంత్ రెడ్డి మౌనంగా ఉన్నాడు**

**హామీలు మరిచిన కాంగ్రెస్‌కు బాకీ కార్డులతో బుద్ధి చెప్పాలి**

**కాంగ్రెస్, బీజేపీది తెలంగాణలో జాయింట్ వెంచర్ ప్రభుత్వం**

**స్థానిక ఎన్నికల్లో ఆ రెండు పార్టీలను బొంద పెట్టాలి**

**రేవంత్‌రెడ్డి పుట్టిన గడ్డం నుంచే బిఆర్ఎస్ జైత్రయాత్ర ఆరంభం అచ్చంపేట జన గర్జనలో కెటిఆర్ వ్యాఖ్యలు**



**అచ్చంపేట సెప్టెంబర్ 28:** తెలంగాణలో ఉన్న ది బిజెపి కాంగ్రెస్ జాయింట్ వెంచర్ ప్రభుత్వమని.. నల్లమల్ల పులినని చెప్పుకునే రేవంత్ రెడ్డి.. కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తుతో కృష్ణా నీళ్లను పాలమూరుకు రాకుండా అడ్డుకునే కుట్ర చేస్తుంది. దాన్ని అడ్డుకునే ధైర్యం సీఎం రేవంత్ రెడ్డికి ఉందా అని బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ప్రశ్నిం చారు. ఆదివారం అచ్చంపేటలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో అ చ్చంపే ట జనగర్జన బహిరంగ సభ నిర్వహించారు. మిగతా2లో...

### వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న

## పవన్‌కు పరామర్శ !



**హైదరాబాద్, సెప్టెంబర్ 28:** హైదరాబాద్ లోని ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఇంటికి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు వచ్చారు. గత కొన్ని రోజులుగా వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్ కల్యాణ్‌ను ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మిగతా2లో...




## బిహార్, మరో 7 రాష్ట్రాలకు 470 మంది పరిశీలకులను నియమించిన ఈసీ

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 28:** బిహార్ అసెంబ్లీ ఎన్నికలు, మరో ఏడు అసెంబ్లీ ఉప ఎన్నికలకు జనరల్, పోలీస్, ఎక్స్‌పెండిచర్ పరిశీలకులుగా 470 మంది అధికారులను కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదివారం మిగతా2లో...



## తెలంగాణలో మరో రెండురోజులు వానలే..

### హెచ్చరించిన వాతావరణశాఖ..

**హైదరాబాద్,సెప్టెంబర్ 28:** తెలంగాణలో రాగల రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే సూచనలున్నాయని తెలిపింది. పశ్చిమ విదర్భ, పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన వాయుగుండం దాదాపు పశ్చిమ దిశకు కదిలి అల్పపీడనంగా బలహీనపడిందని వాతావరణశాఖ పేర్కొంది. ఉపరితల ఆవర్తనం సగటు సముద్రమట్టానికి 7.6కిలోమీటర్ల వరకు విస్తరించి నైరుతి వైపునకు ఎత్తుకు వంగి ఉందని.. ఇది రాబోయే 24గంటల్లో బలహీనపడు తుందని తెలిపింది. ఆదివారం నుంచి మంగళవారం మధ్య మహారాష్ట్ర, దక్షిణ గుజరాత్, సౌరాష్ట్ర మీదుగా పశ్చిమం వైపు కదులుతూ అక్టోబర్ ఒకటి నాటికి గుజరాత్ తీరం వెంబడి ఈశాన్య అరేబియా సముద్రం మిగతా2లో...

### రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను

## అందుబాటులో ఉంచండి..

### - అధికారులకు మంత్రి పొన్నం ఆదేశాలు



**హైదరాబాద్, సెప్టెంబర్ 28:** బతుకమ్మ, దసరా పండుగల నేపథ్యంలో ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి అని ఆర్టీసీ అధికారులకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. ఆర్టీసీ ఉన్నతాధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇవాళ టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు.సద్దుల బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే వారికి రవాణాపరమైన ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌లో ప్రధాన రద్దీ ప్రాంతాలైన ఉప్పల్, ఎల్బీనగర్, ఆరాంఘర్, తదితర ప్రాంతాలకు ప్రయాణికులకు సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ప్రతి బస్ స్టేషన్‌లోనూ ప్రత్యేక అధికారిని నియమించాలని, అక్కడ రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆర్ఎంలు, డిప్యూటీ ఆర్ఎంలు, డీఎంలతో పాటు ఉన్నతాధికారులందరూ క్షేత్రస్థాయిలో ఉంటూ.. 97 డిపోలు 340 బస్ స్టేషన్లు సమన్వయం చేసుకొని మిగతా2లో...

## తొక్కిసలాటపై సీబీఐ

# దర్యాప్తు చేయాలి



**విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ హైకోర్టులో పిటిషన్**

**మృతుల కుటుంబాలకు విజయ్ రూ.20 లక్షల చొప్పున సాయం**

**పోలీసుల నిబంధనలను టీవీకే ఉల్లంఘించింది: ఏడీజీపీ**

**చెన్నై,సెప్టెంబర్ 28:** ప్రముఖ నటుడు విజయ్ నేతృత్వంలోని టీవీకే పార్టీ ఆదివారం మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. కరూర్‌లో శనివారం జరిగిన బహిరంగ సభలో తొక్కిసలాట దుర్ఘటనపై దర్యాప్తు చేయాలని సీబీఐ లేదా సిట్‌ను ఆదేశించాలని కోరింది. జస్టిస్ దండపాణి సమక్షంలో పిటిషన్ దాఖలు చేసింది. ఈ దుర్ఘటనలో 40 మంది మరణించగా, అనేక మంది గాయపడ్డారు. సోమవారం తమ పిటిషన్‌పై విచారణ జరుగుతుందని టీవీకే నేతలు చెప్పారు. **మృతుల కుటుంబాలకు రూ.20 లక్షలు** తొక్కిసలాటలో మరణించినవారి కుటుంబాలకు రూ.20 లక్షలు చొప్పున, గాయపడినవారికి రూ.2 లక్షలు చొప్పున ఆర్థిక సాయం అందజేయనున్నట్లు విజయ్ ఆదివారం ప్రకటించారు. "మీరు అనుభవిస్తున్న నష్టానికి ఇది పెద్ద మొత్తం కాదు. మీకు జరిగిన నష్టాన్ని మరొకదానితో పూడ్చలేమని నాకు తెలుసు. ఈ సమయంలో మీ పక్కన ఉంటూ, మీ విచారాన్ని పంచుకోవడం నా కర్తవ్యం" అని ఎక్స్ పోస్ట్‌లో విజయ్ తెలిపారు. గాయపడినవారు సత్వరం కోలుకోవాలని ఆకాంక్షించారు. **నిబంధనలను టీవీకే ఉల్లంఘించింది: ఏడీజీపీ** కరూర్ బహిరంగ సభ నిర్వహణ కోసం విధించిన కొన్ని నిబంధనలను ఆ పార్టీ ఉల్లంఘించిందని ఏడీజీపీ డేవిడ్సన్ దేవాశీర్వాదం చెప్పారు. తొక్కిసలాట ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. రాళ్లు విసరడం వల్ల తొక్కిసలాట జరిగినట్లు టీవీకే చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. సభాస్థలిని వేరొక చోటుకు మార్చుకోవాలని తాము చెప్పామని, అందుకు టీవీకే పార్టీ నేతలు అంగీకరించలేదని తెలిపారు.

మిగతా2లో...

## ఆ రోజు అందరూ ఖాదీ వస్త్రాలే ధరించండి..

(మొదటి పేజీ తరువాయి)

ఉత్పత్తులనే విక్రయించాలని ప్రధాని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మన్‌కీ బాత్ 126వ ఎపిసోడ్‌లో భాగంగా ప్రజలను ఉద్దేశించి ఆయన ఆలిండియా రేడియోలో మాట్లాడారు. అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రజలంతా ఖాదీ వస్త్రాలు కొనుగోలు చేసి ధరించాలని కోరారు.మహాత్మాగాంధీ.. స్వాతంత్ర్య పోరాట సమయంలో స్వదేశీ ఉత్పత్తులపై ప్రజల్లో పెద్దఎత్తున అవగాహన కల్పించారని ప్రధాని తెలిపారు. కాలక్రమంలో ఖాదీకి ప్రజాదరణ క్షీణించినప్పటికీ గత 11 ఏండ్లుగా మళ్లీ ఖాదీ ఉత్పత్తి పెరిగిందని చెప్పారు. రాజకీయ పార్టీలు కూడా విభేదాలను పక్కనబెట్టి దీనిపై దేశవ్యాప్త విప్లవానికి నడుం బిగించాలని, కేవలం భారతీయులు తయారుచేసిన వస్తువులనే కొనుగోలు చేయాలని అన్నారు.

## పాక్‌తో ఉత్కంఠ పోరు.. ఆసియా కప్ భారత్ సొంతం

ఉత్కంఠ భరింతగా సాగిన ఆసియా కప్ టోర్నీ ఫైనల్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. దుబాయ్ స్టేడియం వేదికగా పాక్‌తో జరిగిన తుది పోరులో విజేతగా నిలిచింది. పాక్ నిర్దేశించిన 146 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని (19.1 ఓవర్లకు ఆలౌట్) ఐదు వికెట్‌ల తేడాతో భారత్ దిగ్విజయంగా ఛేదించింది. మొదట్లోనే అభిషేక్ శర్మ, సూర్యకుమార్, శుభ్‌మన్ గిల్‌ను కోల్పోయి చిక్కుల్లో పడిన భారత్‌ను విజయ తీరాలకు చేర్చడంలో తిలక్ వర్మ కీలకంగా వ్యవహరించాడు. 53 బంతుల్లో 69 పరుగులు చేసి మర్చిపోలేని విజయాన్ని అందించాడు. తిలక్‌తో కలిసి సంజూ శాంసన్ (24), దూబే (33) కీలక భాగస్వామ్యాల్ని నెలకొల్పారు. సరైన సమయంలో దూబే బౌండరీలు సాధించి భారత్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. పాక్ బౌలర్‌లలో ఫహీమ్ అష్రాఫ్ మూడు వికెట్లు, అబ్రార్ అహ్మద్, షహీన్ అఫ్రీదీ చెరో వికెట్ తీశారుమొదట బ్యాటింగ్‌కు దిగిన పాక్ 146 పరుగులు చేసింది. సాహిబ్‌జాదా (57), ఫకార్ జమాన్(46) రాణించారు. మొదట్లో పటిష్ఠ స్థితిలో కనిపించిన పాక్ మిడిల్ ఓవర్స్‌లో భారత బౌలర్ల ధాటికి తట్టుకోలేక కేవలం 146 పరుగులకే చతికిల పడింది. వరుసగా వికెట్లు కోల్పోయి ఓటమికి చేరువైంది. భారత్ బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అక్షర్ పటేల్ చెరో రెండు వికెట్లు తీయగా, కుల్దీప్ యాదవ్ ఏకంగా 4 వికెట్లు తీసి పాక్ పతనాన్ని శాసించాడు. పాక్ జట్టులో ఫర్హాన్, ఫకార్, సైమ్ (14) మాత్రమే రెండంకెల పరుగులు చేయగలిగారు.

## వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్న పవన్‌కు పరామర్శ !

(మొదటి పేజీ తరువాయి)

డాక్టర్లతో మాట్లాడి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని కోరారు. పవన్ వైరల్ జ్వరంతో బాధపడుతున్నట్లు ఐదు రోజుల క్రితం ఏపీ డిప్యూటీ సీఎం కార్యాల యం ప్రకటన విడుదల చేసింది.

## బిహార్, మరో 7 రాష్ట్రాలకు 470 మంది పరిశీలకులను నియమించిన ఈసీ

(మొదటి పేజీ తరువాయి)

నాడు నియమించింది. ఎన్నికలు సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేలా అధికారులు తమ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపింది. 470 మంది అధికారుల్లో 320 మంది ఐఏఎస్‌లు, 60 మంది ఐపీఎస్‌లు, 90 మంది ఐఆర్ఎస్, ఐఆర్ఏఎస్, ఐసీఏఎస్ సర్వీసులకు చెందిన వారు ఉన్నారుఎన్నికల పరిశీలకులు బిహార్‌లోని నియోజకవర్గాలతోపాటు బుద్గాం, నగ్రోటా (జమ్మూ అండ్ కశ్మీర్), అంతా (రాజస్థాన్), ఘాట్‌సిలా (జారా?ండ్), జూబ్లీహిల్స్ (తెలంగాణ), తరన్ తారన్ (పంజాబ్), డంపా (జార?ండ్), నువాపడా (ఒడిశా)లో పని చేయనున్నారు. రాజ్యాంగ నిర్దేశించిన ప్రకారం ఎన్నికలు స్వేచ్ఛగా, సజావుగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్‌కు పరిశీలకులు సహకరిస్తారని, ఎప్పటికప్పుడు కమిషన్‌కు రిపోర్ట్ చేస్తుంటారని ఎలక్షన్ కమిషన్ ఒక ప్రకటనలో తెలిపింది. అడ్మినిస్ట్రేటివ్ సర్వీసుల్లో తమకున్న సీనియారిటీ, సుదీర్ఘ అనుభవంతో ఎన్నికల సజావుగా జరిగేందుకు వీరంతా ఈసీకి సహకరిస్తారని, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని పరిశీలించేందుకు ఎక్స్‌పెండిచర్ అబ్జర్వర్లను నియమించామని పేర్కొంది.రాజ్యాంగంలోని 324వ నిబంధన, ప్రజా ప్రాతినిధ్య చట్టం-1951లోని సెక్షన్ 20బి కింద తమకు లభించిన ప్లీనరీ పవర్స్‌తో పరిశీలకులను నియమించినట్టు ఈసీ తెలిపింది.

## తొక్కిసలాటపై సీబీఐ దర్యాప్తు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆదివారం కరూర్‌లో పర్యటించారు. టీవీకే బహిరంగ సభలో జరిగిన తొక్కిసలాటలో మరణించిన వారి కుటుంబ సభ్యులను, గాయపడినవారిని పరామర్శించారు. తమిళనాడు చరిత్రలో ఓ రాజకీయ పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో ఇంత ఎక్కువ మంది ఎన్నడూ మరణించలేదన్నారు. ఇటువంటి విషాదం ఎన్నడూ జరగకూడదన్నారు. ప్రస్తుతం ఐసీయూలో 51 మంది చికిత్స పొందుతున్నారు.

## గ్రూప్-2 తుది ఫలితాలు విడుదల

**హైదరాబాద్, మన జనప్రగతి సెప్టెంబర్ 28:** తెలంగాణలో గ్రూప్-2 తుది ఫలితాలు విడుదలయ్యా యి. తుది ఫలితాల జీఆర్ఎల్‌ను టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం విడుదల చేశారు. మొత్తం 18 రకాల పోస్టులకు సంబంధించి.. ఎంపికైన వారి జాబితాను టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందు బాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

## తెలంగాణలో మరో రెండురోజులు వానలే..

(మొదటి పేజీ తరువాయి)

మీదుగా అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. సెప్టెంబర్ 30న ఉత్తర అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశం ఉందని.. దాని ప్రభావంతో అక్టోబర్ ఒకటిన ఉత్తర, మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది.

## రద్దీకి అనుగుణంగా ప్రత్యేక బస్సులను అందుబాటులో ఉంచండి..

(మొదటి పేజీ తరువాయి)

ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని ఆదేశించారు.దసరా నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా 7754 స్పెషల్ బస్సులను టీజీఎస్ఆర్టీసీ నడుపుతున్నట్లు మంత్రి దృష్టికి ఆర్టీసీ ఉన్నతాధికారులు తీసుకెళ్లారు. సద్దుల బతుకమ్మ ఈ నెల 30న, దసరా అక్టోబర్ 2న

## నష్టపోనివ్వం.. కష్టపడనివ్వం..

(మొదటి పేజీ తరువాయి)

మహా మాయగాళ్లు ఉంటారనీ, వారి మాటలు నమ్మి మోసపోవద్దని కోరారు. మాయమాటలు చెప్పి ప్రభుత్వ భూములను అగ్గువ, సగ్గువకు అమ్మితే కొనవద్దని సూచించారు. పేదలకు ఎలా మేలు చేయాలో సూచించాలని కోరారు. హైదరాబాద్ అంబర్‌పేటలో పునరుద్ధరించిన బతుకమ్మ కుంట చెరువును ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం ప్రారంభించారు. అనంతరం చెరువులో బతుకమ్మలు వదిలి గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి మాట్లాడారు. ఆడబిడ్డలను మన సంతోషంలో భాగస్వాములను చేసినప్పుడే బతుకమ్మ పండుగకు నిండుదనం వస్తుందని అభిప్రాయపడ్డారు. మాజీ ఎంపీ వి.హనుమంతరావు తన జీవితాశయంగా ఈ కుంట విముక్తి కోసం పోరాడారని గుర్తు చేశారు.హైడ్రా ఏర్పాటు చేసినప్పుడు కొంతమందికి అర్థం కాలేదనీ, మరికొంత మందికి అర్థమైనా కబ్జాలను కాపాడుకునేందుకే ప్రయత్నం చేశారని విమర్శించారు. హైడ్రా ఏర్పాటు చేస్తే చాలా మంది తమ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారని గుర్తు చేశారు. ఒడిదుడుకులు వచ్చినప్పుడు సమయస్ఫూర్తితో పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్లాలని సూచించారు. హైదరాబాద్ డ్రైనేజీ వ్యవస్థ రెండు సెంటీ మీటర్ల వర్షాన్ని తట్టుకునేందుకు మాత్రమే ఏర్పాటు చేయబడిందని గుర్తు చేశారు. వర్షం వస్తే గంటలో మూసీ పరివాహక కాలనీలు జలమయ మవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ప్రకృతి వైపరీత్యాలను తట్టుకునేలా ఈ నగరాన్ని మనం అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఒకప్పుడు జీవధారగా ఉన్న మూసీ ఇప్పుడు మురికి కూపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. చెరువులను విడిపించడం, నాలా లను విస్తరించడం, మూసీ పునరుజ్జీవనం చేయడం తమ ప్రభుత్వం లక్ష్యమని పునరుద్ఘాటించారు.రాజకీయాలకుతీతంగా మూసీ పునరుజ్జీవా నికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. 'కొంత మందికి పేదరికం ఎక్స్‌కర్షన్ లాంటిది. కానీ తమకు అలా కాదు. పేదరికం విలువ ఏమిటో నాకు తెలుసు' అని సీఎం వివరించారు. అంబర పేట మూసీ పరివాహక ప్రాంతాల పేదలకు పునరావాసం కల్పించేందుకు క్షేత్ర స్థాయిలో పర్యటించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆదేశించారు.హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. బతుకమ్మ కుంటకు వి.హన్మంతరావు పేరు పెట్టాలనే స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ సూచనమేరకు ఆ దిశగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఆనాడు హన్మంతరావు సూచన మేరకే ప్రగతిభవన్ పేరును జ్యోతిరావు పూలే ప్రజా భవన్‌గా మార్చామని గుర్తుచేశారు. ఆయన గౌరవానికి భంగం కలగకుండా సలహాలు సూచనలు తీసుకుంటూ ముందుకెళ్తామని సీఎం చెప్పారు.

**ఇదొక అద్భుతం ఘట్టం : హైడ్రా కమిషనర్ రంగనాథ్**

బతుకమ్మ కుంట పునరుజ్జీవం వంటి అద్భుతం ఘట్టంలో హైడ్రా భాగస్వామికావడం సంతోషకరమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు. గతంలో బతుకమ్మ కుంట కబ్జాకు గురై మాయమైందన్నారు. కంపచెట్లు, బీర్ల బాటిల్, చెత్త, చెదారంతో నిండిపోయిందని చెప్పారు. ఇక్కడికి రావాలంటే మాస్కులు పెట్టుకుని వచ్చే పరిస్థితులు ఉండేవన్నారు. బతుకమ్మ కుంట మొత్తం 16 ఎకరాల విస్తర్ణంలో ఉండేదనీ, ప్రస్తుతం ఐదెకరాల్లో మాత్రమే చెరువు పునర్జీవం పోసుకుందని వివరించారు. మిగతా భూమిలో పేదలు ఇండ్లు కట్టుకున్నారనీ, సీఎం ఆదేశాలమేరకు హైడ్రా పేదల జోలికి పోలేదని చెప్పారు.హైదరాబాద్‌లో రూ.50వేల కోట్ల విలువైన 900 ఎకరాల భూములను హైడ్రా రక్షించిందని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మీ, డిప్యూటీ మేయర్ శ్రీలత, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు, కాంగ్రెస్ నియో జకవర్గ ఇన్‌ఛార్జి రోహిన్ రెడ్డి ఉన్నతాధికారు లతోపాటు పెద్ద సంఖ్యలో మహిళలు హాజరయ్యారు. ప్రజా గాయకులు విమలక్క, కనకవ్వ పాటలు పాడి అలరించారు. హైడ్రా రూపొందించిన ప్రత్యేక పాటను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

## రేవంత్ రెడ్డి నల్లమల పులి కాదు.. నల్లమల నక్క

(మొదటి పేజీ తరువాయి)

నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే, పార్టీ అచ్చంపేట నియోజకవర్గ సమన్వయకర్త మర్రి జనార్దన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన బహిరంగ సభకు కేటీ రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ అచ్చంపేట నియోజకవర్గానికి చెందిన రేవంత్ రెడ్డి రోజుకు మాట మాట్లాడుతున్నారు. ఒక రోజు పేద రైతు కుటుంబానికి చెం దిన వ్యక్తి సీఎం అయితే కేసీఆర్‌కు నచ్చడం లేదని.. మరోసారి మా తాత పోలీస్ పటేల్, మాది చాలా పెద్ద కుటుంబమని చెప్తున్నాడు. ఆయన చూస్తే అతనిలో ఒక అపరిచితుడు ఉన్నాడని అనిపిస్తుంది. పొద్దున రాము, సాయంత్రం రేమో.. ఇలా ఒక్కరోజులో రెండు విధాలుగా వ్యవహరిస్తున్నాడు. అందుకే సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన అచ్చంపేట గడ్డ నుంచే బీఆర్ఎస్ జైత్రయాత్ర ఆరంభం చేస్తున్నాము. రాష్ట్ర ప్రజలు రాబోయే స్థానిక సం స్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వాళ్లకు తగిన బుద్ధి చెప్తారని నమ్మకం ఉందనీ ధ్వజమెత్తారు. కర్ణాటక ప్రభుత్వం కృష్ణా నదిపై రూ. 70 వేల కోట్లు ఖర్చు చేసి ఎత్తు పెంచి.. కృష్ణా జలాలను కిందికి రా కుండా కుట్ర చేస్తుంది. దీనివలన పాలమూరు, నల్గొండకు నీళ్లు రాకుండా అడ్డుకుంటే సీఎం ఏం చేస్తున్నాడని నిలదీశారు.ప్రభుత్వం ప్రజలకు ఇవ్వాల్సిన హామీల బకాయి గురించి. కాంగ్రెస్ బాకీ కార్డులను ఇంటింటికీ పంచబోతున్నామని తెలిపారు. కేవలం మహాలక్ష్మి పథక కింద ఒక్కో ఆడబిడ్డకు రూ. 55 వేల బకాయి ఉందన్నారు. రైతుబంధు కెసిఆర్ ఉన్నప్పుడు నాట్లప్పు డు.. రేవంత్ రెడ్డి ఉంటే ఓట్లు పడుతుందని ఆరోపిం చారు. ఢిల్లీలోని కేంద్ర ప్రభు త్వం తనకు అపాయి ంట్మెంట్ ఇవ్వకుండా దొంగలా చూస్తున్నాడని రేవంత్‌రె డ్డి ముసలి కన్నీరు కారుస్తున్నా డు. దొంగను దొంగల ను చూస్తారు. ఓటుకు నో టు కేసులో రూ.50 లక్షల తో దొరికిన దొంగను దొంగలా చూడకుండా మరి ఎలా చూస్తారు. చెప్పులు ఎత్తుకుపోతాడని ఢిల్లీలో అ పాయింట్మెంట్ ఇవ్వడం లేదమోనని చమత్కరించారు.

## డిసెంబర్‌లోగా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ భవనం

### స్కిల్ యూనివర్సిటీని పూర్తిచేస్తాం
### సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన

**హైదరాబాద్ సెప్టెంబర్ 28:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచబోతున్న ఫ్యూచర్ సి టీ చరిత్రలో ప్రత్యేక స్థానం సం పా దించుకుంటుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వ్యాఖ్యా నించారు. ఫ్యూచర్ సిటీకి కేంద్ర బిం దువుగా నిలిచే డెవలప్మెంట్ భవ నంను డిసెంబర్ లోగా పూర్తి చేస్తా మని, అదే సందర్భంలో స్కిల్ యూ నివర్సిటీని సైతం పూర్తి చేస్తామని సీఎం కీలక ప్రకటన చేశారు. డెవల ప్మెంట్ భవనం పూర్తి కాగానే అ ప్పు డు నెలకు మూడుసార్లు ఇక్కడికే వచ్చి ఇక్కడి నుంచి కార్యకలాపా లు నిర్వహిస్తామని చెప్పారు. ప్ర పంచంలో ఎవరు ఇక్కడ పెట్టుబ డులు పెట్టేందుకు వచ్చినా ఫ్యూచర్ సిటీ డెవలప్మెంట్ అథారిటీ కార్యా లయంలోనే కూర్చుని మాట్లాడు తానని తెలిపారు. ఆనాటి రాజ్యం అవస రాలకు దక్షిణ మూసి అనువైన ప్రాంతంగా గుర్తిం చి 436 సంవత్సరాల క్రితం సుసం పన్నమైన, ప్రపంచ పటంలో స్థానం దక్కించుకున్న హైదరాబాద్ నగరం రూపుదిద్దుకుంది అన్నారు.ఈ నగర నిర్మాణ సమయ ంలో కు లీకుతుబ్షా దేవుని ప్రార్థిస్తూ దేవా న దులన్ని టిని చేపలతో నింపినట్టు నా నగరాన్ని జనాభాతో నిం పండి అని ప్రార్థించాడని డిప్యూటీ సీఎం గుర్తు చేశారు. కులి కుతు బ్ షా హై దరాబాద్ నగరాన్ని ఎలా నిలబెట్టా రో.. ఫ్యూచర్ సిటీని సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభు త్వం, ఇందిరమ్మ ప్రభుత్వం ఈరోజు శంకుస్థాపన చేస్తూ పిలుపునిచ్చిం దన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజె న్స్ టెక్నాలజీ తో కూడిన అనేక కా ర్యక్రమా లతో ఫ్యూచర్ సిటీ నిర్మా ణం జరుగుతోంది ఆశీర్వదించమని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు ఆహ్వానంతో అంతా కదిలి వచ్చాం అన్నారు. వారి ఆహ్వానంతో కులీ కుతుబ్ షా నాటి రోజులు గుర్తుకు వస్తున్నాయి అన్నారు.ఫ్యూచర్ సిటీ దేశానికే కాదు ప్ర పం చానికే తలమానికం కాబోతోంది, ఈ సిటీ ద్వారా ఈ పరిసర ప్రాంత ప్రజ లకు గొప్ప వైద్య, విద్యా సంస్థలు రా బోతున్నాయి అన్నారు. పనుల కో సం దేశ, విదేశాల్లో తిరిగి మంచి శాంతి భద్రతలతో స్థిర నివాసం ఎ క్కడ అంటే ఫ్యూ చర్ సిటీ అని చె ప్పుకునే భూమి పూజ కార్యక్రమం లో పాల్గొనడం తనకు సంతోషంగా ఉంది అన్నారు. గొప్ప సంకల్ప బ లంతో సీఎం రేవంత్ రెడ్డి నాయక త్వంలోని ప్రజా ప్రభుత్వం మొదలు పెట్టిన ఫ్యూచర్ సిటీ నిర్మాణ కా ర్యక్రమం త్వరితగతిన పూర్తి కావాలని ఆ దేవుని కోరుకుంటున్న ట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సిటీ నిర్మాణంలో ఈ పరిసర ప్రాంత ప్రజలు పాల్గొనాలని, చరిత్రలో నిలిచిపోయే నగరం దేశానికే కాదు ప్రపంచానికే తలమానికం అన్నారు.రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లా డుతూదిగ్గజ కంపెనీలు తెలంగాణ వైపు చూసేలా



ప్రపంచంలోని ఇతర నగ రాలకు రోల్ మోడల్ గా నిలిచేలా 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని అభివృద్ధి చేయాలన్నదే మా ప్రభుత్వ సంక ల్పమని స్పష్టం చేశారు. ఇప్పుడు ప్రణాళికాబద్ధమైన నగరం అనగానే అందరికీ చండీఘర్ గుర్తుకొస్తుంద న్నారు. రాబోయే రోజుల్లో ప్రణా ళి కాబద్ధమైన నగరం అంటే 'భారత్ ఫ్యూచర్ సిటీ' గుర్తుకొస్తుందని గుర్తు చేశారు.మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగం యా వత్తు ఆయన మాటల్లోనే..'లివ్ - లెర్న్ -వర్క్ - ప్లే' అనే కాన్సెప్ట్ తో పరిశ్రమలు, ఆసుపత్రులు, పాఠశా లలు, షాపింగ్ మాల్స్ అన్ని ఒకే చో ట ఉండేలా అంతర్జా తీయ ప్రమా ణాలతో ఈ నగరాన్ని అభివృద్ధి చే యబోతున్నాం. భావి తరాల కోసం, మన బిడ్డల కోసం, వారి బంగారు భవిష్యత్తు కోసం ఈ రోజు మనందరం కలిసి వేస్తున్న పునాదే ఈ భారత్ ఫ్యూచర్ సిటీ.ఇది 'నెట్ జీరో కార్బన్ సిటీ'. ఇక్కడ పచ్చదనం ఉంటుంది, కాలుష్యం ఉండదు. పరిశ్రమలు వస్తాయి, కానీ పర్యావ రణానికి ఎలాంటి హాని జరగదు.రేపటి తరాల కోసం, తెలంగాణ కో సం చిత్తశుద్ధితో నిరంత రం కృషి చేస్తున్న ఈ ప్రజా ప్రభుత్వ ంతో కలిసి నడవా లని ప్రజలకు విజ్ఞప్తి చేస్తు న్నా. మమ్మల్ని ఆశీర్వది ంచాలని కో రుతున్నా. 'భారత్ ఫ్యూ చర్ సిటీ' నిర్మా ణంలో పాలు పంచుకుని... రా ష్ట్రాభి వృద్ధిలో భాగస్వా మ్యం కావాలని ఆహ్వానిస్తున్నానని పేర్కొన్నారు.

## విద్యుత్ రంగాన్ని గాడిన పెట్టి అనేక సమస్యలు పరిష్కరించాం: చంద్రబాబు



**అమరావతి: సెప్టెంబర్ 28:**పార్టీ కార్యకర్తలైనా.. నాయకులైనా ప్రజలకు దగ్గరగా ఉండాలని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. ఎన్నికల సమయంలోనే ప్రజల వద్దకు వెళ్తానంటే ప్రజలు హర్షించరు అని అన్నారు. టిడిపి ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సిలతో సిఎం టెలికాన్ఫరెన్స్ జరిపారు. సిఎంతో టెలీకాన్ఫరెన్స్ లో గ్రామస్థాయి కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..11మంది వైసిపి ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రారని, వైసిపి ఎమ్మెల్సిలు సభకు రావడం ఇదేం ద్వంద వైఖరి అని విమర్శించారు.

# వైభవంగా బతుకమ్మ వేడుకలు.

**చీరలు పంపిణీ చేసిన కంచర్ల విజయలక్ష్మి మహిళలతో కలిసి ఆటపాట.**



**జూబ్లీహిల్స్ : సెప్టెంబర్ 28 (పీపుల్స్ న్యూస్)** తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ వేడుకలను ఇంత అధిక సంఖ్యలో మహిళలు మధ్య నిర్వహించుకోవడం తనకెంతో ఆనందంగా ఉందని జూబ్లీహిల్స్ కాంగ్రెస్ నాయకురాలు కంజర్ల విజయలక్ష్మి పేర్కొన్నారు. ఆదివారం షేక్ పేటలో ఆమె ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు భారీ ఎత్తున మహిళలు పాల్గొని, రంగురంగుల బతుకమ్మలను చేర్చారు. ఈ సందర్భంగా వందల సంఖ్యలో పేర్చిన బతుకమ్మల చుట్టూ మహిళలతో కలిసి కంజర్ల విజయలక్ష్మి బతుకమ్మ పాటలకు ఆడి పాడారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు బతుకమ్మ చీరలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం బతుకమ్మ వేడుకలకు ఎంతో ప్రాధాన్యతనిస్తుందన్నారు. రాష్ట్రంలోని మహిళలు ఎంతో ఆనందంగా బతుకమ్మ వేడుకలను నిర్వహించుకోవడం ఇందుకు నిదర్శనం అన్నారు. ఈ బతుకమ్మ మహిళల జీవితాలను వెలుగును నింపేదిగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

# ఘనంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు.





**సనత్ నగర్, సెప్టెంబర్ 28, (పీపుల్స్ న్యూస్ ) :** దేవీ నవరాత్రులలో భాగంగా ఆదివారం సీతాఫల్ మండి లోని మధురానగర్ లో గల శ్రీ బంగారు మైసమ్మ అమ్మవారు స్కందమాత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ చైర్మన్ గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ ను ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే వెంట ఆలయ అధ్యక్షుడు బాల్ రెడ్డి, సభ్యులు ప్రకాష్, ధన శేఖర్, మహేష్, శ్రీకాంత్ రెడ్డి, బి ఆర్ ఎస్ నాయకులు శైలేందర్, బాల్ రెడ్డి, కరాటే రాజు తదితరులు ఉన్నారు.

# రంగురంగుల బతుకమ్మల చుట్టూ ఆటపాట

**బహుమతులు ప్రధానం.**
**అభినయ భరతం సొసైటీ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు.**





**సనత్ నగర్ : సెప్టెంబర్ 28 (పీపుల్స్ న్యూస్):**బతుకమ్మ వేడుకలను సనత్ నగర్‌లో అభినయ భారతం సొసైటీ ఆధ్వర్యంలో బతుకమ్మ ఘనంగా నిర్వహించారు. బతుకమ్మ లను అందంగా తీర్చిదిద్దిన మహిళలకు బహుమతులను అందజేశారు. వెల్ఫేర్ గ్రౌండ్లో జరిగిన ఈ ఉత్సవాల్లో మహిళలు సంప్రదాయంగా వివిధ రంగుల పువ్వులతో బతుకమ్మను అందంగా పేర్చారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రదాన కార్యక్రమంలో, అభినయ భారతం సొసైటీ నేషనల్ ప్రెసిడెంట్ పి. సునీల్ కుమార్ సతీమణి వైష్ణవి చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతిని శ్రీదేవి రూ.10,000, రెండో బహుమతిని కావేరి రూ.7,500, మూడో బహుమతిని మంజుల రూ.5,000, నాలుగో బహుమతి శ్రీలత రూ.3,500గా అందుకున్నారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు వెన్నెల రామ్మోహన్, వైయస్సార్ స్టేట్ సెక్రెటరీ జీవన్ రాజ్, టీడీపీ నాయకులు శ్రీపతి సతీష్, సిలిండర్ సూర్యనారాయణ, బీజేపీ సనత్ నగర్ అధ్యక్షులు నరేష్, నాయకులు పోలిమేర సంతోష్ కుమార్, సత్యనారాయణ, మాధవి, స్వప్న గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# కోడి వారి రిసెప్షన్ కి హాజరైన బొంబాయి, ఉపసర్పంచ్ కాసా

**యాడికి :**యాడికి మండల కేంద్రంలో లాలెప్ప కాలనీలో నివాసం ఉంటున్నా కోడి ఆంజనేయులు గారి కుమార్తె వివాహ రిసెప్షన్ కోన రోడ్డు నందు గల షాదీ ఖానా లో ఏర్పాటు చేయగా ప్రత్యేక ఆహ్వానం మేరకు హాజరైన వైస్సార్సీపీ సీనియర్ నాయకులు బొంబాయి రమేష్ నాయుడు, ఉపసర్పంచ్ కాసా చంద్రమోహన్ నూతన వధూవరులను ( సంధ్య వెడ్స్ వెంకటేష్ ) ఆశీర్వదించిడం జరిగింది. మరియు ఈ కార్యక్రమంలో కోడి బాలకృష్ణ, చలపతి,వలిపి రాజు,కడ్డీలా నాగేంద్ర, పొంతల కిట్టయ్య, ఓగేటి రంగా,శ్రీరంగ, వెంకటేష్. మరియు కోడి వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# దేశం కోసం ప్రాణత్యాగం చేసిన భగత్ సింగ్ స్ఫూర్తి కావాలి: నేతలు

**వనపర్తి, సెప్టెంబర్ 28, (పీపుల్స్ న్యూస్ ) :** దేశ స్వాతంత్రం, సమసమాజ ఆశయం కోసం ప్రాణాలర్పించిన భగత్ సింగ్ స్ఫూర్తితో ప్రజల కోసం పనిచేయాలని నేతలు పిలుపునిచ్చారు. వనపర్తి సిపిఐ ఆఫీస్ వద్ద షాహిద్ భగత్ సింగ్ 118 వ జయంతిని నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి శివ తదితరులు మాట్లాడారు. 23 ఏళ్ల వయసులో స్వాతంత్రం కోసం భగత్ సింగ్ పోరాడారన్నారు. బ్రిటీష్ పార్లమెంటులో పొగ బాంబులు వేసి స్వాతంత్రం నా జన్మ హక్కు అని నినదించిన అసమాన ధైర్యశాలి భగత్సింగ్ అన్నారు. క్షమాపణ కోరితే ప్రాణం పిచ్చి పెడతామని బ్రిటిషర్లు కోరిన, కుటుంబ సభ్యులు అభ్యర్థించిన ఆయన క్షమాపణ కోరని ఆయన ధైర్యం స్వాతంత్రంపై ఆయన చిత్తశుద్ధిని తెలియజేస్తుందన్నారు.ఇంక్విలాబ్ జిందాబాద్ అన్న ఆయన నినాదం ఇప్పటికి దేశ ప్రజల గుండెల్లో ధ్వనిస్తూనే



ఉందన్నారు. బ్రిటిష్ వాళ్ళను తరిమికొట్టిన ఆయన సమసమాజ ఆశయం నెరవేరలేదని దేశంలో నిరుద్యోగం దారిద్యం పేదరికం ఉన్నాయన్నారు. ప్రజలు ఎన్నో సమస్యలతో బాధపడుతూ ఉన్నారని వాటి పరిష్కారానికి పోరాడాలని కోరారు. ఈ



కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళావతమ్మ, శ్రీరామ్, గోపాల్, గోపాలకృష్ణ, జయమ్మ శిరీష జయ శ్రీ వంశీ తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో ఆడపిల్లలను, బతకనిచ్చి ఎదగనివ్వాలి

**ఎన్ ఎఫ్ ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి**

**వనపర్తి, సెప్టెంబర్ 28, (పీపుల్స్ న్యూస్ ) :** సమాజంలో ఆడపిల్లలను, బతకనిచ్చి ఎదగనివ్వాలని ఎన్ ఎఫ్ ఐడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి, గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ పిలుపునిచ్చారు. వనపర్తి సిపిఐ ఆఫీస్, అంబేద్కర్ చౌక్ ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. బతుకమ్మలను తలపై పెట్టుకుని ఆఫీస్ నుంచి ఊరేగింపుగా అంబేద్కర్ చౌక్ కు చేరుకొని సుమారు నాలుగు గంటల పాటు బొడ్డెమ్మలు కొట్టి ఆటలు ఆడి పాటలు పాడారు. 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో..ఆడపిల్లను బతకని ఇవ్వాలని ఉయ్యాలో" అంటూ పాడి ఆకట్టుకున్నారు. నేతలు మాట్లాడుతూ.. సమాజం ఆడపిల్లను చిన్నచూపు చూస్తున్నారు అన్నారు. ఆడపిల్ల పుడితే తల్లిదండ్రి కూడా భారంగా భావిస్తున్నారని, చదివి ఎదిగితే తమకు ఫ్రెండ్కి కష్టం అవుతుందని మధ్యలోనే ఆపేస్తున్నార న్నారు. ఆడపిల్లలు మగపిల్లలు సమానమని భావన పెరగాల న్నారు. ఆడపిల్ల గడప దాటితే పాడవుతుందనే దురభిప్రాయం పోవాలన్నారు. చేయూతనిస్తే ఎంతో ఉన్నత స్థాయికి ఎదుగు తున్నారని తల్లితండ్రులను కూడా వృద్ధాప్యంలో పోషిస్తున్నారని గుర్తు చేశారు. అయితే ఆడపిల్ల బయటకు వెళ్తే క్షేమంగా ఇంటికి చేరుతుందని పరిస్థితి ఇప్పటికీ లేదన్నారు, అత్యాచారాలు హత్య



లు దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. రచ్చని కల్పించాల్సిన బాధ్యత పాలకులతో పాటు సమాజానికి ఉందన్నారు. ఆడపిల్లను కడుపులోనే చంపేయడంతో పురుషులతో పోలిస్తే మహిళ సంఖ్య తగ్గిందని, ఆడపిల్లలు తగ్గిన కారణాలు మగ పిల్లలకు పెళ్లిళ్ల కావటం లేదన్నారు. ప్రభుత్వం బతుకమ్మ సంబరాలతోని సరిపెట్టడం సరికాదని, అడుగడుగునా ఆడపిల్లకు సమాజంలో రక్షణ గౌరవం కల్పించాలన్నారు. ఆడపిల్లలు ధైర్యంగా సమాజంలో ఎదిగేందుకు సిద్ధం కావాలన్నారు. ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యూ జిల్లా గౌరవ అధ్యక్షురాలు కళావతమ్మ, పట్టణ కన్వీనర్ జయమ్మ, కో కన్వీనర్ శిరీష, నేతలు వెంకటమ్మ శంకరమ్మ శ్రీదేవి జ్యోతి జయశ్రీ సుమిత్ర సుప్రియ కురుమమ్మ, సిపిఐ





ఏఐటీయూసీ నేతలు రమేష్ శ్రీరామ్ గోపాలకృష్ణ వంకా గోపాల్ వంశీ ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

# భవానీ దేవి అలంకరణలో పెద్దమ్మతల్లి

**యాడికి :**యాడికి శ్రీ పెద్దమ్మ తల్లికి భవానీ దేవి అలంకారం దసరా శరన్నవరాత్రులలో భాగంగా ఏడవ రోజు చాలా ఘనంగా నిర్వహించారు ఈరోజు పూజకు ఇచ్చిన ఉభయదారులకు హెూమాధి కార్యక్రమాలు పూజారి కార్యక్రమాలు నిర్వహించి సన్మాన కార్యక్రమాలు చేసి ఖడ్గమాల కార్యక్రమము యువకులు పెద్ద ఎత్తున నిర్వహించారు పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తులకు మహా మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు జై పెద్దమ్మ తల్లి జై జై పెద్దమ్మ తల్లి అంటూ ఆలయ ప్రాంతమంతా మారుమోగింది

# స్వస్థనారి సర్వశక్తి అభియాన్. ఎస్ ఎన్ ఎస్ పి.

**అల్లూరి: అడ్డతీగల :** అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం. కొనాలోవ గ్రామ పంచాయితీలో గల వీరభద్రపురం గ్రామంలో. స్వస్థనారి సర్వశక్తి కార్యక్రమం. జరిగింది స్థానిక సర్పంచ్. భూముల అజ్జమ్మ. ఎంపీటీసీ. ఉమామహేశ్వరి. పీచ చట్టం చైర్మన్. ఒడుగుల వీరబాబు. మరి హెల్త్ డిపార్ట్మెంట్ వారు. అలాగే అంగన్వాడీ టీచర్లు. ఆశా వర్కర్లు. మరి గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ 118 వ జయంతి కార్యక్రమం

**ఆస్పరి :**విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్ 118 వ జయంతి సందర్భంగా ఆస్పరి మండలం బిల్లేకళు ్ళ గ్రామంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య మండల కార్యదర్శి విరుపాక్షి పాల్గొన్నారుద

# ధర్మాజీ గూడెం లో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో 262 బూత్ నెంబర్ లో మనకీ బాత్ కార్యక్రమం.

**ఏలూరు జిల్లా :**28వ.తారీఖున ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో బూతు నెంబర్ 262 మన్ కీబాత్ కార్యక్రమం ఏలూరు జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యదర్శి కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వర ప్రసాద్ ఇంటి వద్ద జరిగినది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గారపాటి సీతా రామాంజనేయ చౌదరి ఏలూరు పార్లమెంట్ కన్వీనర్, ప్రసాద్ ,రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు చక్రధర్ రావు , మండల ప్రధాన కార్యదర్శులు ఎస్ వి నాగేశ్వరరావు, ప్రవీణ్ కుమార్, సాయి కృష్ణ, సత్యనారాయణ,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ చేస్తున్న కర్నూలు పోలీసులు

**కర్నూలు :**చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో నేరనియంత్రణ , శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి , చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు

# నగర సుందరికరణ పనులు వేగవంతం

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**కర్నూలు :**కర్నూలు నగర ప్రధాన రహదారుల వెంట సుందరికరణ పనులు వేగవంతం చేయాలని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. ఆదివారం ఆయన బుధవారపేట, కలెక్టరేట్, గాయత్రి ఎస్టేట్ ప్రాంతాల్లో జరుగుతున్న పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. నాణ్యతలో ఎలాంటి రాజీ పడకూడదని స్పష్టం చేస్తూ, నగరాన్ని ఆధునిక హంగులతో తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తక్షణమే చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డిఈఈ గిరిరాజ్, పట్టణ ప్రణాళికాధికారి అంజాద్ బాష తదితరులు పాల్గొన్నారు

# బ్రహ్మకుమారీల కార్యక్రమాలు ప్రతి ప్రాంతంలో ఉండాలి-ఎమ్మెల్యే పరిటాల సునీత

**ధర్మవరం సెప్టెంబర్ 28 :**రామగిరిలో ఆదివారం ఈశ్వరీయ విద్యాలయం ప్రారంభమైంది.వారి దైవచింతన, సేవా కార్యక్రమాలు పలువురికి ఆదర్శంగా ఉంటాయని MLA పరిటాల సునీత తెలిపారు సమాజాన్ని సన్మార్గంలో నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తున్న బ్రహ్మకుమారీల కార్యక్రమాలు.. అన్ని ప్రాంతాల్లో ఉండాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యాలయానికి ఎమ్మెల్యే పరిటాల సునీత వెళ్లారు. రాజయోగిని బ్రహ్మకుమారి సుగంధ సిస్టర్, కమల సిస్టర్, హేమలత సిస్టర్ లు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఆలయాన్ని పరిశీలించి.. అక్కడ నిర్వహించే కార్యక్రమాల గురించి తెలుసుకున్నారు. ధ్యానం, ఆధ్యాత్మిక బోధనలు, సామాజిక కార్యక్రమాలు, సేవా కార్యక్రమాలు, ఆహార నియమాలు, బ్రహ్మచర్యం, ఆత్మశుద్ధి వంటి కార్యక్రమాలు సమాజంలో ఉన్నత జీవనానికి దోహదపడుతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత అన్నారు. ఎంతో మందిని బ్రహ్మకుమారీల కార్యక్రమాలు ఆకర్షిస్తున్నాయన్నారు. రాజయోగ ధ్యానం ద్వారా వ్యక్తిగత వికాసం, సామాజిక శ్రేయస్సు, పర్యావరణ పరిరక్షణ వంటి అనేక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు అన్ని ప్రాంతాల్లో ఉండాలని ఆకాంక్షించారు.

# ఉంగుటూరు నియోజకవర్గం ఉంగుటూరు మండలం కైకరం గ్రామంలో అభివృద్ధి పనులకు శ్రీకారం

**ఏలూరు సెప్టెంబర్ 28 :**జిల్లా పరిషత్ నిధులతో నిర్మించబోయే సీసీ రోడ్లు మరియు సీసీ డ్రైన్లకు శంకుస్థాపన కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్, ఏలూరు పార్లమెంట్ సభ్యులు శ్రీ పుట్టా మహేష్ కుమార్ గారు, ఉంగుటూరు ఎమ్మెల్యే శ్రీ పత్సమట్ల ధర్మరాజు గారు, ఆప్కోబ్ చైర్మన్ శ్రీ గన్ని వీరాంజనేయులు గారు పాల్గొన్నారు.ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని, త్వరలోనే ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు.

# ప్రభుత్వ మెడికల్ కాలేజీ లను ప్రైవేటు పరం చేయరాదు మంత్రి సత్య కుమార్ యాదవ్ తో చంద్ర చర్ల హరి

**అనంతపురం :** వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ తో ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేయరాదని పి పి పి విధానాలను మార్చుకోవాలని మరియు నిన్న అనంతపురం అమ్మ హాస్పిటల్ లో మరణించిన చిన్నారి విషయం అలాగే ఉరవకొండ ప్రభుత్వాసుపత్రి నందు నర్సు ట్రీట్మెంట్ వల్ల మరణించిన బాబు విషయం చర్చించి వారిపై తక్షణమే తగిన చర్యలు తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. ఆయన కూడా సానుకూలంగా స్పందించి విచారణ చేస్తామని హామీ ఇచ్చారు.

# కమ్మ కార్పొరేషన్ చైర్మన్ గా నాదెండ్ల బ్రహ్మాం చౌదరి.

**ఆంధ్రప్రదేశ్ :–** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మాం చౌదరి ఆదివారం ఉదయం పెదవేగి మండలం రాట్నాలకుంట గ్రామంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.. కమ్మ కార్పొరేషన్ ద్వారా చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ గారికి వివరించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ చైర్మన్ నాదెండ్ల బ్రహ్మాం చౌదరి ని దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# ఆర్.నడుంపల్లి గ్రామంలో దసరా క్రికెట్ టోర్నమెంట్

**రామసముద్రం, సెప్టెంబర్ 28, :** రామసముద్రం మండలం ఆర్.నడుంపల్లి గ్రామంలో దసరా పండుగ సందర్భంగా గ్రామస్తుల ఆధ్వర్యంలో అక్టోబర్ 1వ తేదీ బుధవారం నుండి 2వ తేదీ గురువారం వరకు దసరా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పత్రికా సమావేశంలో గ్రామస్తులు తెలిపారు.ఈ క్రీడా పోటీలలో మొదటి బహుమతి 25116 రూపాయలు, రెండవ బహుమతి 15116రూపాయలు, మూడవ బహుమతి 10116 రూపాయలు, నాలుగో బహుమతి 5116 రూపాయలు ఉంటాయని తెలిపారు.

సోమవారం,
సెప్టెంబర్ 29, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# చెడు పై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

















## మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**సనత్ నగర్ ,సెప్టెంబర్ 28, (పీపుల్స్ న్యూస్ ) :** చెడు పై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దేవీ శరన్నవరాత్రులు, విజయదశమి జరుపుకుంటామని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. దేవీ నవరాత్రులలో భాగంగా ఆదివారం ఆయన పలు దేవాలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.

సనత్ నగర్ లో...


సనత్ నగర్ డివిజన్ లోని సెవెన్ టెంపుల్స్ ను దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పండితులు ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన అనంతరం వేద మంత్రాలతో ఆశీర్వదించి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ కొలన్ లక్ష్మీ, ఆలయ ఈఓ సత్యనారాయణ, డివిజన్ బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సురేష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, శేఖర్, రాజేష్, భూపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

అమీర్ పేట లో....

దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అమీర్ పేట డివిజన్ లోని బల్కంపేట ఎల్లమ్మ ఆలయం, కనకదుర్గమ్మ ఆలయం, గణేష్ ఆలయాలను దర్శించుకున్నారు. బల్కంపేట ఆలయం వద్ద ఆలయ పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఎల్లమ్మ అమ్మవారిని నవరాత్రుల మండపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఎమ్మెల్యే ను ఆలయ ఆశీర్వచనం చేసి ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా ఆయా దేవాలయాల వద్ద పూజల అనంతరం ఎమ్మెల్యే ను సన్మానించారు. ఎమ్మెల్యే వెంట మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి, ఆయా ఆలయాల ఈఓ లు శేఖర్, అంబుజ, నరేందర్ రెడ్డి, బల్కంపేట ఆలయ చైర్మన్ సాయిబాబా గౌడ్, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు హన్మంతరావు, నాయకులు అశోక్ యాదవ్, నామన సంతోష్ కుమార్, ప్రవీణ్ రెడ్డి, కూతురు నర్సింహ, బలరాం, వేణు, బాబా గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

బేగంపేట లో.....

దేవీ నవరాత్రుల సందర్భంగా ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ బేగంపేట లోని కట్ట మైసమ్మ



అమ్మవారిని దర్శించుకున్నారు. పూజల అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే ను సన్మానించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ టి. మహేశ్వరి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీహరి, నరేందర్, శేఖర్, నాగరాజు, ఆరీఫ్, ఆలయ నిర్వాహకులు సుభాష్ తదితరులు ఉన్నారు.

రాంగోపాల్ పేట లో....

రాంగోపాల్ పేట డివిజన్ లోని ప్రముఖ దేవాలయం శ్రీ ఉజ్జయినీ మహంకాళి అమ్మవారిని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ పండితులు ఎమ్మెల్యే కు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం నవరాత్రుల మండపాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న చండీహోమం లో పాల్గొన్నారు. తదనంతరం మహంకాళి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆలయ పండితులు వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసి ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ లు అత్తిలి మల్లిఖార్జున్ గౌడ్, అత్తిలి అరుణ గౌడ్, ఆలయ ఈఓ మనోహర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు నాగులు, గణేష్, రాంమోహన్ యాదవ్, సతీష్, అనురాగ్, మహేందర్, చంద్రప్రకాష్ తదితరులు ఉన్నారు.

బన్సీలాల్ పేట లో....

బన్సీలాల్ పేట లోని జబ్బార్ కాంప్లెక్స్ వద్ద గల ఆటోస్టాండ్ లో ఏర్పాటు చేసిన దుర్గామాత మండపాన్ని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం మెట్లబావి సమీపంలో గల ఎర్ర పోచమ్మ ఆలయాన్ని దర్శించుకున్నారు. అనంతరం బండ మైసమ్మ నగర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సముదాయం లో గల అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. పూజల అనంతరం నిర్వాహకులు ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పద్మారావు నగర్ లోని పోల్ బాల్ హనుమాన్ దేవాలయాన్ని దర్శించుకుని పూజలలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు ప్రేమ్ కుమార్, అంబులెన్స్ సురేష్, మహేందర్ గౌడ్, కొత్తూరు వెంకట్, జనార్దన్, రంజిత్ తదితరులు ఉన్నారు.

## దుండిగల్ ప్లాట్ నెంబర్ 88 లో

# అక్రమ నిర్మాణం

### అనుమతి G+3, నిర్మాణం G+5. అక్రమార్కులకు అండగా నిలుస్తున్నది ఎవరు..?







**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 28 (పీపుల్స్ న్యూస్)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దొమ్మర పోచంపల్లి విలేజ్ ప్లాట్ నెంబర్ 88 లో అక్రమ నిర్మాణం జరుగుతుంది. 223 గజాల స్థలంలో నిర్మిస్తున్న భవనానికి G+3, అనుమతి తీసుకున్నారు. కానీ నిర్మాణదారుడు మాత్రం G+5 నిర్మిస్తున్నాడు. ఒకవైపు యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు పరంపర కొనసాగుతూ ఉన్నప్పటికీ కూడా, వాటిపై చర్యలు తీసుకోకపోగా అక్రమ నిర్మాణదారులతో దోస్తీ కట్టి మద్దతు తెలుపుతున్నట్లు తెలుస్తోంది. అదనంగా నిర్మించిన మూడు అంతస్తులపై దుండిగల్ మున్సిపల్ కమిషనర్, సంబంధిత టౌన్ ప్లానింగ్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలను కట్టడి చేయలేకపోతే రానున్న రోజుల్లో అస్తవ్యస్తంగా భవన నిర్మాణాలు జరిగి, ఒకే భవనంలో పదుల సంఖ్యలో కుటుంబాలు నివసించడం వలన మౌలిక సదుపాయాలలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు.

**ఆదిలోనే కట్టడి చేయకపోతే ఎలా..!**

అనుమతులకు మించి నిర్మాణాలు చేపడుతున్న భవనాలు పై అధికారులు ప్రాథమిక దశలోనే చర్యలు తీసుకోకపోతే, ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టం వాటిల్లడంతో పాటు, నాసిరకం నిర్మాణాలు వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు గుర్తు చేస్తున్నారు. గతంలో పట్టణ ప్రణాళిక విభాగపు అధికారులు అక్రమ నిర్మాణాలపై పక్కా సమాచారం తీసుకొని వాటిపై చర్యలు తీసుకునేవారు. నేడు అలాంటి ఘటనలు మచ్చుకైనను దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో కనిపించడం లేదని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. నిర్మాణాలు ఇచ్చిన భవనాలపై అధికారులు నిఘా లేకపోవడం వలన రోజురోజుకు అక్రమ నిర్మాణాల సంఖ్య అధికమవుతున్నాయి. వాస్తవానికి ఏదైనా ఓ నిర్మాణానికి అనుమతులు ఇచ్చిన తర్వాత, ఆ బిల్డింగ్ ప్రోగ్రెస్ ను సదరు పట్టణ ప్రణాళిక విభాగప అధికారులు పర్యవేక్షించాల్సిన ఉండగా వారు మాత్రం మొద్దు నిద్ర విడటం లేదు.

**అద్దెలు వాసులే లక్ష్యంగా నిర్మాణాలు..?**

దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో పలు ప్రాంతాలలో అద్దెల వసూళ్ల లక్ష్యంగా అక్రమ నిర్మాణాలకు తెగబడుతున్నారు. ఈ ప్రాంతంలో చాలావరకు హాస్టల్ లు, ఇతర కమర్షియల్ స్పేస్ కోసం ఎక్కువ డిమాండ్ ఉంటుంది. దీనినే లక్ష్యంగా చేసుకున్న కొందరు.. నామమాత్రపు అనుమతులు తీసుకొని ఏకంగా అనుమతులు పెంచి నిర్మాణాలు చేపడుతున్నారు. అతి తక్కువ సమయంలోనే డబ్బులు సంపాదన లక్ష్యంగా ఎలాంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఐదు నుండి 6 నెలల్లోనే పెద్ద పెద్ద నిర్మాణాలు పూర్తి చేసుకోవడం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో కనిపిస్తున్నాయి. ప్లాట్ నెంబర్ 88 దొమ్మర పోచంపల్లిలో జరుగుతున్న ఈ నిర్మాణం కూడా ఈ కోవలోకే వస్తుందని స్థానిక ప్రజలు పేర్కొంటున్నారు. అసలు మూడు అంతస్తులు నిర్మాణానికి అనుమతులు తీసుకున్న వ్యక్తి, అదనంగా మరో రెండు అంతస్తులు వేసేంతవరకు అధికారులు ఏమి చేస్తున్నారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.



OFFICE OF THE DUNDIGAL MUNICIPALITY
MEDCHAL - MALKAJGIRI DISTRICT
TG-bPASS

TG-bPASS - BUILDING PERMIT ORDER U/S.174(2) OF TELANGANA MUNICIPALITIES ACT 2019
WITH MORTGAGE) 75 Sq.Yds (63 Sq.Mts)to 239.2 Sq.Yds (200 Sq.Mts)

To,

Sri. NADENDLA RAJENDRA
S/o NADENDLA GURUVAIAH
H.NO. 2-156, PEDDIREDDYPALLI VILLAGE, VARIKONDAPADU MANDALAM, NELLORE DISTRICT, ANDHRA PRADESH-524302

| | |
|---|---|
| Application No / Permit No | 488404/DUND/0198/2025 |
| Date | 07-03-2025 |

Sir/Madam,

**Sub:** **Dundigal Municipality, Medchal - Malkajgiri District - Permission for construction of individual Residential Building in 223.41 Sq.Mtrs (267.2 Sq.Yds) consisting of Stilt For Parking + 3 Upper Floor situated at Plot No: 88, Locality: Dommara pochampally, Survey No: 179 /1, 179/A, 180/AA, 182, 212/AA & 214 /1, Dommara pochampally(V), Dundigal-Gandimaisamma(M), Dundigal, Medchal - Malkajgiri(Dist). Building Permit Order- Issued - Reg**

**Ref:**
1. **Your Application No:488404/DUND/0198/2025 dated: 07-03-2025**
2. **G.O.Ms.No. 168 MA&UD, Dt.07-04-2012.**
3. **G.O.Ms.No.7 MA&UD, Dt.05-01-2016.**
4. **G.O.Ms.No. 62, MA&UD Dt. 21-03-2020.**

Your application for individual residential building permission submitted in the reference cited has been sanctioned based on the self-certification given by you as detailed below and subject to conditions mentioned therein

| | | |
|---|---|---|
| A | APPLICANT DETAILS | |
| 1 | Name | Sri NADENDLA RAJENDRA |
| B | PLOT DETAILS | |
| 1 | Plot No | 88 |
| 2 | Survey No | 179 /1, 179/A, 180/AA, 182, 212/AA & 214 /1 |
| 3 | Approved Layout Plan | |
| 4 | Street | N/A |
| 5 | Village Name | Dommara pochampally |

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక




# విజయ్ ర్యాలీలో తొక్కిసలాట కారణాలు ఇవేనా



**కరూర్:** తమిళ సినీ నటుడు, తమిళ వెట్రి కళగం (%ఎఖ%) అధ్యక్షుడు విజయ్ శనివారం కరూర్‌లో నిర్వహించిన రోడ్‌షోలో మరణ మృదంగం మోగింది. ఈ విషాదంలో 39 మంది మరణించారు. వంద మందికిపైగా గాయపడ్డారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని తెలుస్తోంది. ఇంతటి భారీ విషాదానికి పోలీసుల నిర్లక్ష్యమే కారణమని విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు డీజీపీ జి. వెంకటరామన్ ఈ కరూర్ సభకు పది వేల మంది వస్తారని నిర్వాహకులు ఊహించారని, కానీ దాదాపు 27,000 మంది వచ్చారని, ర్యాలీ కోసం 500 మంది సిబ్బందిని నియమించామని డీజీపీ అన్నారు. విజయ్ సభ కోసం మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 10 గంటల మధ్య అనుమతి కోరారని, అయితే టీవీకే ట్విటర్ ఖాతాలో మాత్రం విజయ్ 12 గంటలకే వస్తారని పేర్కొన్నారని తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి జనం రావడం ప్రారంభించారని, విజయ్ చివరకు సాయంత్రం 7.40 గంటలకు వచ్చారని తెలిపారు. అంతసేపు ఎండలో ఉన్న ప్రజలకు ఆహారం, నీరు లేదని తెలిపారు జన సమూహాన్ని పెంచడం కోసమే విజయ్ కరూర్ సభకు అంత ఆలస్యంగా వచ్చారని కొందరు విమర్శిస్తున్నారు ఈ నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తునకు ఆదేశించారు. రిటైర్డ్ జడ్జి అరుణా జగదీశన్ నేతృత్వంలోని కమిషన్ ఘటనపై పూర్తి నివేదికను అందించబోతోంది. కాగా, ఈ ఘటనపై దేశవ్యాప్తంగా పలువురు అగ్రనేతలు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఆదివారం ఉదయం మార్నింగ్ వాక్‌కు వెళ్లిన తమిళనాడులోని కరూర్‌వాసులకు షాకిచ్చే సీన్లు కనిపించాయి. పట్టణంలోని వేలుసామిపురం సెంటర్‌లో చెప్పులు, షూస్ కుప్పలుకుప్పలుగా పడి ఉన్నాయి. చిదిమేసిన వాటర్ బాటిల్స్, చిరిగిపోయిన పార్టీ జెండాలు, దుస్తుల పీలికలు, కాగితాల ముక్కలు, విరిగిపోయిన స్తంభాలు చెల్లాచెదురుగా పడి ఉండటాన్ని మార్నింగ్ వాకర్లు చూశారు. ఆ ప్రదేశం చుట్టూ 'క్రాస్ చేయొద్దు' అని రాసి ఉన్న టేప్‌ను పోలీసులు ఏర్పాటు చేశారు. దాని అవతలి నుంచే మొత్తం సీన్లను షూట్ చేస్తున్న వీడియో గ్రాఫర్లను కొందరు సీనియర్ సిటిజెన్లు "ఇంతకీ ఇక్కడ ఏం జరిగింది ?" అని అడిగారు. "ప్రముఖ నటుడు, టీవీకే అధినేత విజయ్ శనివారం రాత్రి ఇక్కడ నిర్వహించిన సభలో తొక్కిసలాట జరిగింది. 38 మంది చనిపోయారు" అని ఫొటోగ్రాఫర్లు చెప్పిన సమాధానాన్ని వారు వెంటనే నమ్మలేకపోయారు. 10వేల మందితో ర్యాలీకి అనుమతి–కానీటీవీకే పార్టీ అధినేత విజయ్ నటుడిగా చాలా ఫేమస్. యూత్, మహిళల్లో ఆయనకు పెద్ద ఫాలోయింగ్ ఉంది. సెప్టెంబరు 13 నుంచి విజయ్ రాష్ట్రవ్యాప్త పర్యటన మొదలుపెట్టారు. ఇందులో భాగంగా శనివారం (సెప్టెంబరు 27న) రాత్రి 7.30 గంటలకు కరూర్‌లోని కరూర్ – ఇరోడ్ హైవే సమీపంలోని వేలుసామి పురం సెంటర్‌లో ర్యాలీ నిర్వహించారు. దాదాపు 10వేల మందితో టీవీకే పార్టీ ర్యాలీ నిర్వహణకు అనుమతులు తీసుకున్నారు. కానీ అంతకంటే చాలా పెద్దసంఖ్యలో జనం అక్కడికి చేరుకున్నారు. ర్యాలీ ప్రదేశంలో పోలీసులు ముందస్తుగా ఏర్పాటు చేసిన బ్యారికేడ్లను సభకు హాజరైన వారు పక్కకు నెట్టేశారు. ర్యాలీ ప్రదేశం చుట్టూ ఉన్న దుకాణాల ఎదుట గడ్డితో వేసిన తేలికపాటి షెడ్లు ఉన్నాయి. చివరకు వాటిపైకీ జనం ఎక్కి కూర్చున్నారు. తొక్కిసలాట మొదలయ్యాక పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. దీంతో ఆ షెడ్ల కిందకు జనం పరుగులు తీశారు. షెడ్లు కదిలిపోయి, వాటిపై కూర్చున్న వారంతా కిందపడి గాయాలపా లయ్యా రు. ఈ ర్యాలీకి ఎంతోమంది తమ పిల్లల తో కలిసి వచ్చారు. పలువురు పిల్లలకు ఈ తొక్కిసలా టలో తీవ్ర గాయాలయ్యాయి. ఏం జరుగుతోందో గ్రహించలేకపోయిన జనంతోపు లాట మొదలయ్యాక ఏం జరుగుతోందో జనం గ్రహించలే కపోయారు. ఆలోపే చాలా నష్టం జరిగిపోయింది. మొత్తం 38 మంది చనిపోయారు. వారిలో 16 మంది మహిళలు, 12 మంది పురుషులు, 10 మంది పిల్లలు ఉన్నారు. తొక్కిసలాట జరిగిన తర్వాత కూడా ర్యాలీ ప్రదేశంలో పరిస్థితి అదుపులోకి రాలేదు. దీంతో అక్కడ గుమిగూడిన జనాన్ని చెదరగొట్టేందుకు పోలీసులు దాదాపు గంటసేపటి వరకు లాఠీఛార్జీని కొనసాగించాల్సి వచ్చింది. ఈ ఉద్రిక్తతల నడుమ టీవీకే పార్టీ అధినేత విజయ్ ర్యాలీ వేదిక నుంచి వెళ్లిపోయారు. ఇరుకైన స్థలంలో పెద్దసంఖ్యలో జనం గుమిగూడినందువల్లే తొక్కిసలాట జరిగిందని స్థానికులు అంటున్నారు. ర్యాలీ కోసం విశాలమైన స్థలాన్ని ఎంపిక చేసుకొని ఉంటే ఇలా జరిగేదే కాదనే అభిప్రాయం వారిలో వ్యక్తమవుతోంది. ఈ ర్యాలీకి సంబంధి ంచిన ప్లానింగ్‌లో ఏ లోపం జరిగిందనే దానిపై ఇప్పటివరకు టీవీకే పార్టీ నుంచి ఎవ్వరూ క్లారిటీ ఇవ్వలేదు. మరోవైపు డీఎంకే అధినేత, సీఎం స్టాలిన్ హుటాహుటిన శనివారం అర్ధరాత్రే కరూర్‌కు చేరుకున్నారు. డాక్టర్లతో సమావేశమై గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.

## విజయ్ ఇంటికి భారీ భద్రత జనాగ్రహం నేపథ్యంలో కీలక నిర్ణయం



**కరూర్:** తమిళ సూపర్‌స్టార్, తమిళ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ శనివారం కరూర్‌లో నిర్వహించిన రోడ్‌షో భారీ విషాదానికి కారణమైన సంగతి తెలిసిందే ఈ తొక్కిసలాటలో 39 మంది మరణించగా, 100 మందికి పైగా గాయపడ్డారు. ఈ నేపథ్యంలో చెన్నైలోని విజయ్ నివాసం వద్ద భద్రతను పెంచినట్లు తమిళనాడు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. తొక్కిసలాట మరణాల తర్వాత విజయ్ తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్నారు. ర్యాలీలో మార్గదర్శకాలను విజయ్ ఉల్లంఘించారని పలువురు ఆరోపిస్తున్నారుర్వాహకులు తాగునీరు, ఆహారం కోసం సరైన ఏర్పాట్లు చేయలేదని, అందువల్ల ప్రజలు నీరసించిపోయారని విమర్శిస్తున్నారు. విజయ్ దాదాపు 7 గంటలు ఆలస్యంగా వేదిక వద్దకు చేరుకున్నారని, అతడిని చూసేందుకు ఇరుకుగా ఉన్న ప్రదేశంలోకి వేల మంది చేరుకున్నారని నివేదికలు చెబుతున్నాయి. విజయ్ మాట్లాడుతున్న సమయంలో కూడా కొంతమంది కుప్పకూలిపోయారని, కానీ విజయ్ ప్రసంగం కొనసాగిందని, అంబులెన్స్‌లను వేదికలోకి అనుమతించలేదని వర్గాలు తెలిపాయి ఇన్ని మరణాలు సంభవించడానికి కారకుడైన విజయ్‌పై జనాగ్రహం కలగవచ్చని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అందుకే విజయ్ ఇంటి దగ్గర భద్రతను పెంచారు కాగా, ఈ ఘటన కారణంగా విజయ్‌పై కూడా కేసులు నమోదయ్యాయి. కాగా, 2026 ప్రారంభంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల కోసం విజయ్ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. వారంలో శని, ఆది వారాల్లో ర్యాలీల్లో పాల్గొంటున్నారు.

## కుప్వారాలో చొరబాటు యత్నం భగ్నం ఇద్దరు ఉగ్రవాదులు హతం



**శ్రీనగర్:** జమ్మూకశ్మీర్ లోని కుప్వారా జిల్లాలో నియంత్రణ రేఖ వెంబడి ఉగ్రవాదుల చొరబాటు యత్నాన్ని భద్రతా బలగాలు ఆదివారంనాడు భగ్నం చేశాయి. పాకిస్థాన్ ఆక్రమిత భాగం నుంచి భారత భూభాగంలోకి అడుగుపెట్టేందుకు ఉగ్రవాదులు ప్రయత్నించడంతో అప్రమత్త ంగా ఉన్న భద్రతా బలగాలు కాల్పులు ప్రారంభించాయి. కెరాన్ సెక్టార్‌లో కాల్పు లు కొనసాగుతుండటం, ఎల్‌ఓసీ వెంబడి వాతావరణ ప్రతికూలతల కారణంగా మృతదేహాలను ఇంకా స్వాధీనం చేసుకోలేదని తెలుస్తోంది. మిలిటెంట్లు ఎవ్వరూ తప్పించుకుపోకుండా బలగాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. ఇరువైపులా హోరాహోరీ కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు ఉగ్రవాదులను బలగాలు హతమార్చాయి. కాగా, కెరాన్ సెక్టార్‌లో కాల్పులు కొనసాగుతుండటం, ఎల్‌ఓసీ వెంబడి వాతావరణ ప్రతికూలతల కారణంగా మృతదేహాలను ఇంకా స్వాధీనం చేసుకోలేదని తెలుస్తోంది. మిలిటెంట్లు ఎవ్వరూ తప్పించుకుపోకుండా బలగాలు గాలింపు చర్యలు కొనసాగిస్తున్నాయి. బోర్డర్ బెల్ట్ వెంబడి తప్పించుకునేందుకు అవకాశమున్న అన్ని మార్గాలను సీల్ చేసేందుకు అదనపు బలగాలను మోహరించారు. అతి సున్నితమైన చొరబాట్ల జోన్‌గా కెరాన్ సెక్టార్‌కు పేరుంది. శీతాకాలానికి ముందు రెండు నెలలూ ఉగ్రవాదులు ఈ జోన్ నుంచి చొరబాటు యత్నాలకు పాల్పడుతుంటారు. దీంతో క్రాస్–బోర్డర్ టెర్రరిజాన్ని నిరోధించేందుకు భద్రతా బలగాలు నిఘా ముమ్మరం చేస్తుంటాయి.

# బాధ్యులపై చర్యలు తీసుకుంటాం



**కరూర్:** తొక్కిసలాట ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ స్పందించారు. ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. తొక్కిసలాటపై విచారణకు రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో కమిషన్‌ను నియమించినట్లు తెలిపారు. కమిషన్ విచారణలో పూర్తి వివరాలు తెలుస్తాయని, ఆ నివేదిక ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. అంతకుముందే అంటే శనివారం రాత్రి ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను సీఎం స్టాలిన్ పరామర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. 'కరూర్ ఘటన తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇప్పటివరకు 39 మంది ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్ర చరిత్రలో ఒక రాజకీయ పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో ఇంతమంది మరణించడం ఇదే తొలిసారి. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకూడదు. ప్రస్తుతం 51 మంది చికిత్స పొందుతున్నారు. మృతుల కుటుంబాలకు రూ.10 లక్షలు, గాయప డిన వారికి రూ.లక్ష పరిహారం అందిస్తాం' అని స్టాలిన్ పేర్కొన్నారురాజకీయ ఉద్దేశంతో తాను ఈ వ్యాఖ్యలు చేయడం లేదని, విచారణలో నిజాలు బయటకు వచ్చాక బాధ్యులపై కఠిన చర్యలు తీసు కుంటామని స్టాలిన్ చెప్పారు. మృతుల కుటు ంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా టీవీకే చీఫ్ విజయ్ నిర్వహించిన ప్రచారసభలో శనివారం తొక్కిసలాట చోటుచేసుకుంది. ఈ ఘటనలో 39 మంది ప్రాణాలు కోల్పోయారు. 50 మందికిపైగా గాయపడ్డారు.

# ప్రజలను రక్షించేందుకు జాతీయ విధానాన్ని తేవాలి.





**కరూర్ :** తమిళనాడు కరూర్‌లో తొక్కిసలాట ఘటనపై కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ స్పందించారు. ఈ ఘటన విచారకరమైందని, బాధాకరమైందన్నారు. దేశంలో క్రౌడ్ మేనేజ్‌మెంట్ నిర్వహణలో ఏదో తప్పు జరుగుతోందన్నారు. ప్రతి సంవత్సరం ఏదో ఒక సంఘటన జరుగుతుందని.. గతంలో బెంగళూరులో జరిగిన ఘటన కూడా మనకు గుర్తుకు వస్తుందన్నారు. ఈ తొక్కిసలాటల్లో పిల్లలు చనిపోతున్నారన్న వార్తలు వినడం చాలా విచారకరమన్నారు. సామాన్య ప్రజలను రక్షించేందుకు ఓ స్థిరమైన జాతీయ విధానాన్ని రూపొందించేందుకు మనం ఏం చేయగలం అన్నదే ప్రశ్న అని థరూర్ పేర్కొన్నారు. ప్రజలు రాజకీయ నాయకులు, సినీ నటులు, క్రికెటర్ల మాట వినేందుకు వెళ్తుంటారని.. ప్రాథమిక విషయం ఏంటంటే కొన్ని రూల్స్, ప్రమాణాలు, ప్రోటోకాల్స్ ఉండడం అవసరమన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ పెద్ద జనసమూహాన్ని నియంత్రించేందుకు చాలా కఠినమైన విధానాలను అవలంబించడానికి కేంద్ర, అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు అంగీకరించాలని కోరుతున్నానన్నారు. తద్వారా మనం ప్రియమైన వారిని కోల్పోయినందుకు బాధపడాల్సిన అవసరం లేదని.. ఈ భయంకరమైన తొక్కిసలాటలతో బాధపడాల్సిన అవసరం లేదని థరూర్ పేర్కొన్నారు. ప్రపంచం మారుతోందని.. అనేక మార్పులు జరుగుతున్నాయన్నారు. నిరంతరం ప్రపంచ క్రమం గురించి మాత్రమే కాకుండా మనం ఎదుర్కొంటున్న ప్రపంచ గందరగోళం గురించి కూడా తాను మాట్లాడుతున్నానన్నారు. ఈ పరిస్థితులలో మనం చురుగ్గా ఉండాలని.. ఈ మార్పుల నేపథ్యంలో మనం అప్రమత్తంగా ఉండాలని, వీలైనన్ని ఎక్కువ ఆప్షన్స్ ఉండాలని తాను నమ్ముతున్నానన్నారు. తాను మల్టి పోలార్ కాన్సెప్ట్‌ని నమ్ముతానని.. తద్వారా మన తలుపులు అందరికీ తెరిచి ఉంటాయని.. అది అమెరికా, చైనా మనం ఏ ఒక్క దేశం ప్రభావానికి లోనుకామన్నారు. ఇతరుల ఏకపక్ష నిర్ణయాలకు బాధితులయ్యేంత బలహీనంగా మారకూడదని.. అందువల్ల బలం, ధైర్యం, సొంతకాళ్లపై దృఢంగా నిలబడే సామర్థ్యం ఉండాలన్నారు.

## కరూర్ విషాదంపై సీబీఐ దర్యాప్తు కోరుతూ హైకోర్టుకు టీవీకే




**చెన్నై:** కరూర్‌లో శనివారంనాడు నిర్వహించిన పార్టీ ర్యాలీలో తొక్కిసలాట (జరిగి 40 మంది మృతిచెందిన ఘటనపై సీబీఐ లేదా సిట్ చేత దర్యాప్తు జరిపించాలని నటుడు–రాజకీయనేత విజయ్ సారథ్యంలోని టీవీకే మద్రాసు హైకోర్టును కోరింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.దండపాణి ముందు ఈ విషయాన్ని ప్రస్తావనకు తెచ్చింది. టీవీకే న్యాయవాదుల విభాగం అధ్యక్షుడు ఎస్.అరివాళగన్ సారథ్యంలోని కొందరు అడ్వకేట్లు ఆదివారంనాడు గ్రీన్‌వేస్ రోడ్డులోని జస్టిస్ ఎం.దండపాణి నివాసానికి వెళ్లి ఈ విషయాన్ని ప్రస్తావించారు. ప్రత్యామ్నాయంగా కరూర్ విషాద ఘటనను సుమోటోగా స్వీకరించాలని కోరారు.కాగా, మద్రాసు హైకోర్టు మదురై బెంచ్ ముందు పిటిషన్ దాఖలు చేయాలని జడ్జి సూచించినట్టు టీవీకే పార్టీ కార్యకర్త నిర్మల్ కుమార్ తెలిపారు. సోమవారం మధ్యాహ్నం 2.15 గంటలకు పిటిషన్‌పై విచారణ చేపడతామని జస్టిస్ దండపాణి తెలిపినట్టు వెల్లడించారు. మరోవైపు ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తునకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఆదేశించారు. రిటైర్డ్ జడ్జి అరుణా జగదీశన్ నేతృత్వంలోని కమిషన్ ఘటనపై పూర్తి నివేదికను అందించనుంది.

# మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ మావోయిస్టుల మృతదేహాలు స్వాధీనం



**రాయపూర్, సెప్టెంబర్ 28:** ఛత్తీస్‌గఢ్ – ఒడిశా సరిహద్దుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ముగ్గురు మావోయిస్టులు మృతి చెందారు. కాంకేర్ జిల్లా దుమార్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారని నిఘా వర్గాల నుంచి ఆదివారం భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు ఆ ప్రాంతానికి చేరుకుని కూంబింగ్ చేపట్టాయి. ఈ విషయాన్ని గమనించిన మావోయిస్టులు.. భద్రతా దళాలపైకి కాల్పులు ప్రారంభించారు. ఈ వెంటనే భద్రతా దళాలు సైతం ఎదురు కాల్పులకు దిగాయి. దీంతో ఇరు వైపులా హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొన్ని గంటల తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో భద్రతా దళాలు ముందుకు వెళ్లాయి. ఈ కాల్పులు జరిగిన ప్రాంతంలో ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా దళాలు గుర్తించి.. వాటిని స్వాధీనం చేసుకున్నాయి. అలాగే ఈ సంఘటన స్థలంలో కొన్ని ఆయుధాలను సైతం భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆ తర్వాత ఆ ప్రాంతంలో మావోయిస్టుల కోసం కుంబింగ్ ఆపరేషన్‌ను భద్రతా దళాలు చేపట్టాయి. 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించడమే లక్ష్యంగా కేంద్రం వ్యూహాత్మంగా అడుగులు వేస్తోంది. అందులో భాగంగా మావోయిస్టుల ఏరివేతకు చర్యలు చేపట్టింది. ఆ క్రమంలో మావోయిస్టుల ప్రాబల్యం అధికంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లో వరుసగా ఎన్‌కౌంటర్లు చోటు చేసుకొంటున్నాయి. దీంతో మావోయిస్టుల్లో పలువురు అగ్రనేతలు సైతం వివిధ సమయాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నెలకొరిగారు. అలాగే వందల మంది మావోయిస్టులు మరణించారు. ఇక పలువురు మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. త్జాజాగా ఛత్తీస్‌గఢ్‌లో దాదాపు 71 మంది మావోయిస్టులు.. ఒకే సారి రాష్ట్ర ప్రభుత్వం ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ సరిహద్దు రాష్ట్రం మహారాష్ట్ర, జార?ండ్‌లలో సైతం అడపాదడపా ఎన్‌కౌంటర్లు చోటు చేసుకుంటున్న విషయం విదితమే.

## బాలికను కిడ్నాప్ చేసి ఆరు నెలలుగా అత్యాచారం

**లక్నో:** ఒక వ్యక్తి బాలికను కిడ్నాప్ చేశాడు. ఒకచోట నిర్బంధించి ఆరు నెలలుగా అత్యాచారానికి పాల్పడ్డాడు. చివరకు బాలికను నిర్బంధించిన ప్రాంతాన్ని పోలీసులు గుర్తించారు. ఆమెను రక్షించడంతోపాటు నిందితుడ్ని అరెస్ట్ చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని భదోహి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. మోధ్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామానికి చెందిన 16 ఏళ్ల బాలిక మార్చి 22న అదృశ్యమైంది. ఆమె తల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. దీంతో పోలీసులు కేసు నమోదు చేశారు. మూడు రోజులపాటు అన్ని చోట్ల వెతికారు.కాగా, 21 ఏళ్ల ఆశిష్ కుమార్ సరోజ్ ఆ యువతిని మభ్యపెట్టి లోబర్చుకుని కిడ్నాప్ చేసినట్లు దర్యాప్తులో పోలీసులు తెలుసుకున్నారు. ఆరు నెలల తర్వాత సెప్టెంబర్ 26న ప్రయాగ్‌రాజ్ జిల్లాలోని సంగం రైల్వే స్టేషన్ సమీపంలో ఆ బాలికను రక్షించారు. ఆశిష్ కుమార్ తనను నిర్బంధించి పలుమార్లు అత్యాచారానికి పాల్పడినట్లు ఆమె ఆరోపించింది. దీంతో నిందితుడ్ని పోలీసులు అరెస్ట్ చేశారు.మరోవైపు బాధిత బాలికను వైద్య పరీక్షల కోసం పంపినట్లు పోలీస్ అధికారి తెలిపారు. శనివారం కోర్టులో ఆమె వాంగ్మూలాన్ని రికార్డ్ చేసినట్లు చెప్పారు. నిందితుడు ఆశిష్ కుమార్‌పై పోక్సో చట్టంతోపాటు పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వివరించారు. రిమాండ్ కోసం అతడ్ని జైలుకు తరలించినట్లు వెల్లడించారు.

# శారద ఇన్‌స్టిట్యూట్‌లో విద్యార్థినులపై లైంగిక వేధింపులు



**న్యూఢిల్లీ:** లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న శ్రీ శారద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మేనేజ్‌మెంట్ అండ్ రీసెర్చ్ మేనేజర్ స్వామి చైతన్యానంద సరస్వతి అలియాస్ పార్థసారథిని పోలీసులు అరెస్టు చేశారు. కర్ణాటకలోని శృంగేరీ పీఠం ఆధ్వర్యంలో ఢిల్లీలోని వసంత్ కుంజ్‌లో ఎస్‌ఆర్‌ఐఎస్‌ఐఐఎం నడుస్తున్నది. దానికి మేనేజర్‌గా పనిచేస్తున్న స్వామి చైతన్యానంద తమను లైంగికంగా వేధిస్తున్నాడని విద్యార్థినులు ఆరోపించారు. బలహీనవర్గాల కేటగిరీలో పీజీ మేనేజ్‌మెంట్ డిప్లామా కోర్సులు చదువుతున్న విద్యార్థినులు ఈ నెల 24న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఆశ్రమంలోని 32 మంది విద్యార్థినులను పోలీసులు విచారించారు. వీరిలో 17 మంది అమ్మాయిలు చైతన్యానందపై లైంగిక వేధింపులు ఆరోపణలు చేశారు. ద్వేషపూరిత భాషను వాడుతున్నారని, శృంగారభరిత టెక్స్ట్ మెసేజ్‌లు చేస్తున్నా రని, భౌతికంగా తాకేందుకు ప్రయత్నిస్తున్నా రని తమ ఫిర్యాదు లో పేర్కొన్నారు. డైరెక్టర్‌కు లొంగిపోవాలని ఆశ్రమంలోని మహి ళా సిబ్బంది, అడ్మినిస్ట్రేటివ్ సిబ్బంది కూడా ఒత్తిడి చేస్తున్నట్లు విద్యార్థినులు తెలిపారు. దీంతో బీఎన్ఎస్ సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. అప్పటి నుంచి ఆయన పరారీలో ఉన్నారు. ఈ క్రమంలో ఆగ్రాలో అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ఢిల్లీకి తరలించారు.

# దుర్గామాత సన్నిధిలో మహా అన్నదాన కార్యక్రమం

**- అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్**





**చౌటుప్పల్ : సెప్టెంబర్ 27,**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తాళ్ల సింగారం గ్రామం లోని దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు వారిని పూలమాలవేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ చేతుల మీదగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దుర్గమ్మ సన్నిధిలో అన్నదాన కార్యక్రమానికి నన్ను ఆహ్వానించి నాతోటి ప్రారంభించిన ఉత్సాహ కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మవారి ఆశీర్వాదంతో చౌటుప్పల్ మున్సిపాలిటీ ప్రజలు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి పూజలు నిర్వహించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎస్ఐ అజయ్ భార్గవ్, చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, సుర్వి మహేష్, బాతరాజు నగేష్, బొంగు రాజు, బొంగు నగేష్, బత్తుల రాజు, గోపగోని వెంకటేష్ గౌడ్,నల్ల గణేష్, బొంగు వెంకటేష్, ఉష్కాగుల సురేష్, నల్ల అంజయ్య, వెంకటేష్,గ్రామ పెద్దలు, భవాని మాలాదారులు, కమిటి నిర్వాహకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ జడ్పీటీసీ అభ్యర్థిగా బచ్చన బోయిన శ్రీను



**గుర్రంపోడు: సెప్టెంబర్ 28,**
గుర్రంపోడ్ మండలంలో బిఆరెస్ పార్టీ జడ్పీటీసీ అభ్యర్థిగా ఎస్. వెంకటాపురం గ్రామానికి చెందిన బచ్చనబోయిన శ్రీనుకు దాదాపు టికెట్ ఖరారు ఐనట్టు వార్తలు విన్పిస్తున్నాయి. గతంలో 2006లో అదే గ్రామానికి చెందిన బచ్చనబోయిన వెంకటయ్య కమ్యూనిస్టు పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ మద్దతుతో మండల కేంద్రానికి చెందిన టీడీపీ అభ్యర్థి గాలి రవిపై గెలుపొందాడు.ప్రస్తుతం బిఆరెస్ అభ్యర్థిగా శ్రీను బరిలో దిగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎవరు పోటీ చేస్తారు అనేది మండలంలో ఆసక్తిగా మారింది.ఏదేమైనా మండలంలో స్థానిక ఎన్నికలు ఏకపక్షంగా జరిగే అవకాశం ఐతే లేదనే చెప్పాలి.

# ఘనంగా రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ పున: ప్రతిష్ట కార్యక్రమం

**- హాజరైన అన్ని వర్గాల నాయకులు**



**గరిడేపల్లి : సెప్టెంబర్ 28 :** గరిడేపల్లి మండల కేంద్రంలో 1994వ సంవత్సరంలో ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం తిరిగి పున:ప్రతిష్ట చేయుట కొరకు భూమి పూజ,శంకుస్థాపన కార్యక్రమం జై భీమ్ కమిటీ అధ్యక్షులు కొత్తపల్లి రవి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి శంకుస్థాపన కార్యక్రమంలో గరిడేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ త్రిపురం అంజన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పెండెం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీటీసీ కడియం స్వప్న, షెడ్యూలు కులాల సంక్షేమ అధ్యక్షులు పిట్ట బాబు, గరిడేపల్లి మాజీ సర్పంచ్ సీతారాం రెడ్డి, మాజీ ఎంపీపీ సోమమ్మ శ్రీనివాస్, బీసీ సంఘాల రాష్ట్ర కార్యదర్శి ధనుంజయ నాయుడు, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి షేక్ యాకోబు, ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి హుజూర్నగర్ నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకూరి ప్రసాద్ మొదలైన వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు అని కులాలకు,మతాలకు, పార్టీలకు అతీతంగా ఆ మహానుభావుడు రాజ్యాంగాన్ని రచించాడని,అందరు కలిసి ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలని, విగ్రహ ఏర్పాటుకి మనమందరం కలిసికట్టుగా ఏర్పాటు చేసుకుందామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో మత పెద్దలు రెంటలసతీష్, మర్రి అబ్రహం పోస్త మస్, షేక్ సద్దాం హుస్సేన్,గౌరవ అతిథులుగా కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ అధ్యక్షులు పిట్ట సైదులు, లైన్స్ క్లబ్ మాజీ అధ్యక్షులు జిలకర రామస్వామి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు రాపోలు నవీన్, నేరేడుచర్ల ఎమ్మార్పీఎస్ నాయకులు ఇంజమూరి మల్లయ్య, కల్లూరు మాజీ సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేకపోతుల చంద్రయ్య, టిడిపి మండల అధ్యక్షులు కీసరి నాగయ్య, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాచర్ల రవి,శంబిరెడ్డి, ఐ.ఎఫ్.టి.యు జిల్లా అధ్యక్షులు పిట్ట గణేష్,ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు నన్నెపంగ సైదులు, మాజీ ఎంపీటీసీ నకిరేకంటి సువార్త సైదులు, మండల ఎమ్మార్పీఎస్ కోఆర్డినేటర్ కుర్రి వెంకన్న, మాజీ వార్డ్ మెంబర్ పిట్ట నరసయ్య, ఎమ్మార్పీఎస్ అబ్బిరెడ్డి గూడెం గ్రామ అధ్యక్షు రేపూరి సాయి కిరణ్ , చిలక సైదా బాబు,రాము,పంచాయతీ కార్యదర్శులు మచ్చ నరసింహ, కొత్తపల్లి నాగరాజు,గ్రామ పెద్ద మనుషులు పిట్ట బిక్షం,కొత్తపల్లి పెద్ద ముత్తయ్య, పిట్ట సోములు, పిట్ట కాశయ్య, పిట్ట శ్రీను, మైసయ్య, శంకర్, నాగరాజు, కాశయ్య,వెంకటయ్య, మచ్చ పాపులు, గురవయ్య,రెడపంగు సైదులు, మాతంగి రమేష్, కొత్తపల్లి వెంకన్న, పిట్ట మరియమ్మ,సుతారి మేస్త్రి దశరథ్, మాతంగి రాములు, జై భీమ్ కమిటీ ప్రధాన కార్యదర్శి నకిరేకంటి రవి, పిట్ట రాజు, పిట్ట నాగరాజ్,బచ్చలకూరి నాగార్జున ఆలంపల్లి శేఖర్, మచ్చ విష్ణు, కొత్తపల్లి మైసయ్య, కొత్తపల్లి పవన్, అలాగే యూత్ సభ్యులు పిట్ట అశోక్, నందిపాటి రవి,రవీందర్, మచ్చ హుస్సేన్, మాతంగి దావీదు,మచ్చ ఆదాం, మచ్చ గురేష్,పిట్ట వెంకటేష్, ఆలంపల్లి రాము, బచ్చలకూరి రాంబాబు, చందాల సైదులు, మచ్చ గౌతం, ఉడుముల నవీన్, పిట్టరేమంత్,మాచర్ల నాగార్జున, యాసారపు పున్నయ్య, ఆంజనేయ చారి,నల్లగొండ సాంబయ్య, శివ, మచ్చ రాంబాబు, కాశి,గణేష్, నరసింహ, సైదులు,మొదలైన వారు పాల్గొన్నారు.

# మంచిర్యాల జిల్లాలో నకిలీ నోట్ల కలకలం

**- మంచిర్యాల జిల్లాలో నకిలీ నోట్ల కలకలం**



**మంచిర్యాల : సెప్టెంబర్ 28**
మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలం గుడిపేటలో నకిలీ నోట్ల వ్యవహారం కలకలం రేపింది. నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు కారులో నకిలీ నోట్లను మార్పిడి చేస్తుండగా స్థానికులతో వివాదం తలెత్తింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ నోట్లు 'చిల్డ్రన్ బ్యాంకు' పేరుతో ముద్రించినట్లు ప్రాథమిక సమాచారం.

# తెలంగాణ మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శిగా నియమితులు అయినా సాట్లపల్లి శ్రీధర్ పటేల్, గుర్రం సమ్మయ్య పటేల్.



**కోటపల్లి : సెప్టెంబర్ 28** మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శులుగా నియమితులైన కత్తెరసాల గ్రామం నుండి సట్లపల్లి శ్రీధర్ పటేల్ ,మరియు రాపనపల్లి గ్రామానికి చెందిన గుర్రం సమ్మయ్య పటేల్ ను నియమిస్తూ పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో నెలకొన్న రైతుల సమస్యలు విద్యార్థులు హాస్టల్లో కొరకు బీసీ రిజర్వేషన్ల కొరకు మున్నూరు కాపు జాతి ఎదుర్కొంటున్న సమస్యల కొరకు పోరాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది అని గుర్తు చేశారు. ప్రతి నగరం పట్టణ ంలో మున్నూరు కాపు వసతి గృహాలు ప్రభుత్వ స్థలాలు ఇండ్లు ఇప్పించే ఏర్పాటుకై కృషి చేయాలని సామాజికంగా నష్టపోతున్న వారిని గుర్తించి మనం అండగా నిలవాలని తద్వారా బీసీ రాజ్యా ధికార దిశగా ప్రజల్లో చైతన్యం తీసుకురావలసిన బాధ్యత మన పైన ఉందని గుర్తు చేశారు. అనంతరం శ్రీధర్ పటేల్ గుర్రం సమ్మయ్య పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు జాతి ఎదు ర్కొంటున్న సమస్యలు బాధ్యతలు గుర్తు చేస్తూ తనపై నమ్మకం ఉంచి మున్నూరు కాపు రాష్ట్ర కార్యదర్శులుగా ఎను ్నకున్న సంద ర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియమ నిబంధనలకు లోబడి పని చేస్తానని అన్నారు.

# ఆదివాసి ధర్మ యుద్ధం









**భద్రాచలం: సెప్టెంబర్ 28,** భద్రాచలంలో"ధర్మ యుద్ధం" ఆదివాసీ భారీ బహిరంగ సభలోలి తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పొదెం వీరయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సభలో ఆయనకు గౌరవ వేదికపై ఆహ్వానం లభించగా, వేలాది మంది ఆదివాసీలు జెండాలు, నినాదాలతో ఉత్సాహంగా స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీ పొదెం వీరయ్య గారు, "ఆదివాసీ%-%లంబాడా తెగల మధ్య నెలకొన్న వివాదం చాలా సున్నితమైనది, చారిత్రకమైనది. ఈ సమస్యను విస్మరించకుండా, న్యాయబద్ధంగా పరిష్కరించే దిశగా కృషి చేయడం మా బాధ్యత. ఈ సమస్యను నేను స్వయంగా తెలంగాణ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి దృష్టికి మరియు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు దృష్టికి తీసుకువెల్తాను. త్వరలో వారితో పలుమార్లు సమావేశమై, పూర్తి వివరాలు చెప్పి, ఆదివాసీల న్యాయమైన డిమాండ్లకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకునేలా కృషి చేస్తాను" అని భరోసా అలాగే, ఆదివాసీల పోరాట చరిత్రను గుర్తుచేసుకుంటూ, "మన హక్కుల కోసం ఎన్నో దశాబ్దాలుగా నిరంతర పోరాటాలు జరిగాయి. ఈ నేపథ్యంలోనే 'తుడుందెబ్బ' అనే ఆదివాసీ సంఘాన్ని స్థాపించి, దానికి నామకరణం చేసినది కూడా మా బృందమే. అది కేవలం ఒక ఆర్గనైజేషన్ మాత్రమే కాదు, అది మనకు మనుగడకు ప్రతీక" అని పేర్కొన్నారు.తన రాజకీయ జీవితమంతా ఆదివాసీల పక్షానే పోరాడిన విషయాన్ని గుర్తు చేస్తూ, "ఎన్నో సార్లు ఉద్యమాల్లో పాల్గొన్నాను. ఎన్నో సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లాను. ఫలితాలు వచ్చేవరకు, మన హక్కులు సాధించేవరకు నా పోరాటం ఆగదు. ఓపిక ఉన్నంతవరకు ఈ సేవలు కొనసాగిస్తూనే ఉంటాను" అని దృడంగా తెలిపారు.సభలో అనేక మంది ఆదివాసీ పెద్దలు, నాయకులు, యువజనులు పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు.

# గొలనకొండ వేణుకు తెలుగు సంస్కృతి సాహితి సేవ ట్రస్టు ఆధ్వర్యంలో డాక్టరేట్ పురస్కారం

**-ప్రముఖ సినీ నటులు డా.బాబూ మోహన్ చేతుల మీదుగా వేణుకు పురస్కారం అందజేత.**





**నర్సంపేట: 28 సెప్టెంబర్**
సామాజిక సేవా రంగంలో ఆర్టీసీ నర్సంపేట డిపో కండక్టర్ గొలనకొండ వేణుకు తెలుగు సంస్కృతి సాహితి సేవ ట్రస్టు గౌరవ డాక్టరేట్ పురస్కారంతో హైదరాబాద్ లో ఆదివారం సన్మానించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ నటులు డా.బాబూ మోహన్ చేతుల మీదుగా వేణు ఈ పురస్కారాన్ని అందుకున్నారు.నర్సంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన వేణు 17 సంవత్సరాల నుండి కండక్టర్ ఉద్యోగం చేస్తున్నారు. ఆయన ఉద్యోగంతో పాటు గత కొన్నేళ్ల నుండి చేస్తున్నటువంటి సామాజిక సేవలను గుర్తించి వారు ఈ పురస్కారం హైదరాబాద్ లోని బాగ్ లింగంపల్లి, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అందించారు. కరోనా, క్యాన్సర్, గుండెపోటు.ఇలా వివిధ కారణాలతో చనిపోయిన, అనారోగ్యానికి గురైన ఆర్టీసీ కార్మికుల కుటుంబాలకు ముందడుగు వేసి ఉద్యోగుల సాయంతో విరాళాలు సేకరించి ఇప్పటి వరకు లక్షల్లో ఆర్థిక సహాయం అందించి స్ఫూర్తిదాయకంగా నిలిచారు. సొంత గ్రామంలో తమ పిల్లల పుట్టిన రోజు సందర్భంగా గ్రామ పంచాయతీ సిబ్బందికి జీవితాంతం దుస్తుల పంపిణీకి శ్రీకారం చుట్టడం, గ్రామస్తుల సహాయంతో అనారోగ్యానికి గురైన వారిని ఆదుకోవడం, స్వచ్ఛందంగా రక్తదానం చేయడం తదితర సేవా కార్యక్రమాలు చేశారు. గ్రామ అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి గ్రామ ఉద్యోగుల ఐక్యవేదిక సృష్టించడమే కాకుండా, వ్యవస్థాపక అధ్యక్షుడిగా వినూత్న కార్యక్రమాలు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. తెలంగాణ ఉద్యమ నేత, ఆర్టీసీ జేఏసీ నాయకుడు, టీజేఎంయూ డిపో సెక్రటరీ, ఆర్టీసీ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా తనదైన ముద్ర వేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు, ఆర్టీసీ ప్రభుత్వ విలీనం కోసం నిరహార దీక్షలు తదితర సుదీర్ఘ సమస్యల కొరకై వేణు విశేష కృషి చేశారు. ఆపదలోనున్న ఆర్టీసీ కుటుంబాలకు భవిష్యత్తులో "ఆర్టీసీ కార్మికుల సెల్ఫ్ కేర్ టీం మరియు గురిజాల విలేజర్స్ సెల్ఫ్ కేర్ టీం" లను ఏర్పాటు చేసి, "క్రౌడ్ ఫండింగ్" నిధుల ద్వారా అట్టి కుటుంబాలను లక్షల రూపాయలతో ఆదుకునే ఆలోచన ఉన్నట్లు ఆయన తెలిపారు. గౌరవ డాక్టరేట్ అందుకోవడం పట్ల నర్సంపేట డీఎం కె. ప్రసూనలక్ష్మీ వేణును అభినందించింది. తోటి ఉద్యోగులు, గురిజాల గ్రామస్తులు, సన్నిహితులు మరియు స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక సేవలో గౌరవ డాక్టరేట్ రావడం పట్ల సహకరించిన ప్రతి తోటి ఆర్టీసీ మిత్రులు, అధికారులు, గురిజాల గ్రామస్తులకు పేరు పేరున వేణు కృతజ్ఞతలు తెలిపారు

సోమవారం,
సెప్టెంబర్ 29, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# పరిగిలో ఆత్మ కమిటీ నూతన భవనాన్ని ప్రారంభించిన - స్థానిక ఎమ్మెల్యే




**వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 29 పరిగి :** పరిగి పట్టణంలో వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ (అగ్రికల్చరల్ టెక్నాలజీ మేనేజ్మెంట్ ఏజెన్సీ- ఆత్మ కమిటీ నూతన భవనాన్ని వ్యవసాయ అధికారి రజిత, ఆత్మ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,తో కలిసి ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతుల అభివృద్ధికి ఆత్మ కమిటీ కీలకపాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు.ఈ భవనం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం,ఆధునిక వ్యవసాయ పద్ధతులు,ప్రభుత్వ పథకాలపై అవగాహన మరింత సులభంగా అందుతుందని వారు తెలిపారు.అలాగే భూమికి భూసార పరీక్షలు చేయించడం ద్వారా పంట దిగుబడి ఎక్కువగా పెరుగుతుందని రైతులకు సూచించారు. వ్యవసాయ శాఖలో అధునాతన పద్ధతులను రైతులు తప్పనిసరిగా తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.దేశంలో ఎక్కడలేని విధంగా తెలంగాణలో వరి పంట అధికంగా పండబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే ను సన్మానించిన - రాకేష్



**వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 29 పరిగి :** ఉన్నతమైన చదువులు చదివి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న యువకుడికి ఉద్యోగ అవకాశం కల్పించిన పరిగి మాజీ ఎమ్మెల్యే ,ను సన్మానించిన రాకేష్ రెడ్డి, అనే ఓ నిరుద్యోగ యువకుడు, వికారాబాద్ జిల్లా పరిగి మండలం తొండపల్లి గ్రామానికి చెందిన రాకేష్ రెడ్డి, అనే యువకుడు ఉద్యోగం కోసం అనేక ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలుసుకున్న పరిగి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా కొత్తూరు, లో ఉన్నటువంటి ఎంఎస్ఎన్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మసీ కంపెనీ యాజమాన్యంతో మాట్లాడి రాకేష్ కి ఉద్యోగం ఇప్పించడం జరిగింది. టెన్షన్ పై గ్రామస్తులందరితో కలిసి ఆదివారం మాజీ ఎమ్మెల్యేను స్వాగతం సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పరిగి మండల మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్ పేట్, ఆల్మస్ గూడా,గుర్రంగూడ, రోడ్ల మరియు డ్రైనేజీ వేవస్థ పై అధికారులకు శ్రద్ధ లేదా, ప్రజా సమస్యలు గాలికి వదిలేసారా,బిఆర్ఎస్ అధ్యక్షులు రామిడి రాంరెడ్డి!




**మహేశ్వరం ప్రతినిధి :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఆల్మస్ గూడాలో పలు కాలనీలు సందర్శించి ముఖ్యంగా రోడ్డు మరియు డ్రైనేజీ వ్యవస్థ మరమ్మతు విషయంలో బడంగ్ పేట్ కమీషనర్ కి, శానిటేషన్ అధికారులకు పలుమార్లు చెప్పినా,పట్టించుకువడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్నా, టెండర్లు వేసి ఫండ్స్ వచ్చిన ఇంకా ఇక్కడ ఎలాంటి అభివృద్ధి చేయకుండా కాలయాపన చేస్తూ సోద్యం చూస్తున్నారని, మాజీ మంత్రి,ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి అధికారులను కోరిన,ఎస్ ఎన్ డి పి.పనులు ప్రారంభించామని చేపిన స్పందించకపోవడం,కమీషనర్, గైర్హుజారు కావడం,ప్రజా సమస్యలు పట్టనట్టు ఉండడమే కాక,అధికార పార్టీలో ఎలాంటి హర్హత లేని నాయకులు వచ్చినపుడు కొబ్బరికాయలు కొట్టి పనులు ప్రారంభించడం ఏంటని పర్శించారు, అసలు కమిషనర్ అధికార పార్టీ కార్యకర్తల వ్యవరిస్తున్నారని మండిపడ్డారు, తక్షణమే డ్రైనేజీ వేవస్థ, రోడ్ల మరమ్మతు జెరపాలని పలు కాలనీ అధ్యక్షులు మరియు బడంగ్ పేట్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు రాంరెడ్డి డిమాండ్ చేసారు.

# మోదీ మాన్ కి బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన జక్కా రఘునందన్ రెడ్డి



**నాగర్ కర్నూల్ 28/9/25** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిర్వహించే మాన్ కి బాత్ ని ప్రతి ఎపిసోడ్ లో వీక్షిస్తానని ప్రధాని నరేంద్ర మోడీ ఆశయ సాధనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని అందరూ వీక్షించాలని బిజెపి రాష్ట్ర నాయకులు జక్క రఘునందన్ రెడ్డి కోరారు

# కీర్తి పాండయ్య ప్రాణాలను సైతం లెక్కచేయని పోరాట యోధుడు



**సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ** అర్వపల్లి మండలం పర్సయ్య పల్లి గ్రామ నివాసం పోరాట యోధుడు రజాకార్ల వెన్నులో వణుకు పుట్టించిన పులిబిడ్డ మృతి పట్ల పలువురు నాయకులు మేధావులు సామాజిక కార్యకర్తలు ప్రాణాలను సైతం లెక్కచేయని పోరాట యోధుడు మృతి పట్ల సంతాపం తెలియజేశారు, కీర్తి పాండయ్య అనేక సామాజిక కార్యక్రమాల్లో పాల్గొని తమదైన శైలిలో సమాజానికి సేవలు అందించారు, ఆదివారం పర్సయ్య పల్లి ఆర్ఎస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మృతికి సంతాపం తెలియజేశారు, పలువురు టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులు ఆయన మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు, తుంగతుర్తి ఎమ్మెల్యే బందుల సామిల్ ఆయన సందేశాన్ని ఫోన్ ద్వారా తెలియజేశారు, ఆయన చేసిన మంచి కార్యక్రమాలపై చర్చ వేదిక పై నడిచింది ఆయన చాలా మృదుస్వభావి ఎవరిని నోప్పించకుండా అందరి మనసులను గెలుచుకున్నారని తెలియజేశారు, వారి కుటుంబ సభ్యులలో ఆయన భార్య కమలమ్మ కుమారులు కీర్తి వెంకన్న, కీర్తి చిట్టి బాబు, కీర్తి రాజు, కూతురు అల్లుడు ఉమాదేవి అక్కినపల్లి సైదులు వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

# నేర రహిత సమాజానికి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం

**- సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలు అరికట్టవచ్చు : ఎస్ఐ రమేష్**



**వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 29 పరిగి :** సీసీ కెమెరాల ఏర్పాటుతో గ్రామాలలో జరిగే నేరాలు అరికట్టవచ్చునని కుల్కచర్ల ఎస్సై రమేష్ అన్నారు. ఆదివారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం ముజాహిద్ పూర్ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుపై గ్రామస్తులతో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై రమేష్ మాట్లాడుతూ.. గ్రామంలో సీసీ కుమరలు ఏర్పాటు చేసుకుంటే నేరాలు అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు. సీసీ కెమెరాల వల్ల భద్రత ప్రమాణాలు మెరుగుపడతాయని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు, దొంగతనాల నివారణకు రోడ్డు ప్రమాదాల్లో వాహనాలను గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రధాన రహదారులు, బస్టాండ్ చౌరస్తాలో ఏర్పాటు చేస్తే నేరాలను అరికట్టవచ్చని చెప్పారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ పెద్దలు, దాతలు సహకరించాలని ఎస్ఐ. రమేష్ కోరారు. గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనబడితే వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సీసీ కెమెరాలు పెట్టడం ముఖ్యమే కానీ గ్రామాలలో ఏర్పాటు చేసిన తర్వాత అలాగే వదిలేయకుండా సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా లేదా అనేది తెలుసుకునేందుకు ప్రతిరోజు మానిటర్ చేయడం చాలా ముఖ్యమని ఎస్సై తెలిపారు. ఈ కారిక్రమంలో మాజీ సర్పంచ్.లు మాజీ ఎంపీటీసి. లు వార్డు మెంబర్లు. వివిధ పార్టీల నాయకులు. గ్రామ పెద్దలు. తదిదారులు,పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ బాకీ కార్డు ద్వారా ప్రతి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పాలన గురించి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించిన. ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.

**స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలి**



**మహేశ్వరం ప్రతినిధి :** రంగారెడ్డి జిల్లా శంషాబాద్‌లోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి మహే శ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భం గా ఆమె మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉన్నందున కార్యకర్తలు సర్వం సిద్ధంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు పూర్తిగా ప్రజలను మోసం చేసే విధంగా ఉందని విమర్శించారు. ఇచ్చిన హామీలను ఏవీ నెరవేర్చకుండా, కొత్త కొత్త పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందని తెలిపారు. ప్రత్యేకంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజల్ని మోసం చేస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ బాకీ కార్డు ద్వారా ప్రతి గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ మోసపూరిత పాలన గురించి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచిం చారు. అలాగే ముఖ్యమంత్రి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇస్తామంటూ మోసం చేస్తున్నారని, ఇచ్చిన జీవో చెల్లదని తెలిసి కూడా బీసీలతో చెలగాటం ఆడుతున్నారని విమర్శించారు .ఎన్నికలు ఉన్నా లేకపోయినా మనం సిద్ధంగా ఉండాలి. మరల మన కెసిఆర్ నాయకత్వంలో స్థానిక సంస్థలపై రంగారెడ్డి జిల్లా అంతటా బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయాలి అని ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, క్యామ మల్లేష్,రాజేంద్రనగర్ టీఆర్ఎస్ ఇన్‌చార్జ్ పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, అవినాష్, గ్రంథాలయ చైర్మన్ వెంకటరమణారెడ్డి, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వయం సేవక్ ల శక్తి ప్రదర్శన ర్యాలీ

**దసరా మరియు దశాబ్ద ఉత్సవాల కోసం సిద్ధమవుతున్న స్వయం సేవక్ లు**







**బిజినపల్లి: సెప్టెంబర్29:** నాగర్ కర్నూల్ జిల్లా బిజినపల్లి మండలం పాలెం గ్రామ శాఖ వారు దసరా ఉత్సవాన్ని మరియు ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాల కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు స్వయం సేవక్ లు నిన్న గ్రామంలో శక్తి ప్రదర్శన ర్యాలీని నిర్వహించారు. గ్రామంలోని యువకులు ఎక్కువ మొత్తంలో పూర్తి గణవెష్(ఆర్ఎస్ఎస్ డ్రెస్) తో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ గ్రామ శాఖ ఉత్సవ ప్రముఖ్ జన్ను మాట్లాడుతూ దేశ ఐక్యత కోసం, ఆర్ఎస్ఎస్ ను డాక్టర్ హెడ్గేవార్ 1925 సంవత్సరంలో దసరా నాడు ప్రారంభిం చారని, దేశంలో నిత్య శాఖ ద్వారా అనేకమంది స్వయం సేవకు లు దేశభక్తులుగా యువకులను తయారు చేస్తూ జాతీయవాద సిద్ధాంతం ద్వారా నిత్యం నిరంతరం దేశంలో ధర్మం కోసం కృషి చేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ దేశంలో ఒక లక్షయాభై వేల బస్తీలలో అనేకమైనటువంటి సేవా కార్యక్రమాలను గత 100 సంవత్సరాలుగా చేస్తుందన్నారు ఆర్ఎస్ఎస్ ఒక మత సంస్థ కాదని, ఇది భారతదేశం యొక్క సాంస్కృతిక పునర్జీవం కోసం కృషి చేస్తున్న సంస్థని వారు తెలిపారు. ఆర్ఎస్ఎస్ క్రమశిక్షణ కలిగినటువంటి వ్యక్తులను, నిత్య శాఖ ద్వారా తయారు చేస్తుందన్నారు. ఇలా తయారు కాబడిన స్వయంసేవకులు వివిధ రంగాల్లో ఈ దేశం కోసం కృషి చేస్తున్నారన్నారు. దేశంలో వరదలు, భూకంపాలు వచ్చినప్పుడు స్వయం సేవకులు నిస్వార్థంగా అక్కడికి వెళ్లి అనేక సేవా కార్యక్రమాలను చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్వయం సేవక్ లు పుష్పరిశివుడు, కిషోర్, కొంకలి మధు, మహేష్, విష్ణు తోపాటు స్వయం సేవక్ లు, గ్రామ యువకులు అధికంగా పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వం కాదు- బాకీ ప్రభుత్వం

**ప్రజా ప్రభుత్వం కాదు- బాకీ ప్రభుత్వం బీ ఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**
**అచ్చంపేటలో త్వరలో కొత్త నాయకుడు రాబోతున్నాడు- కేటిఆర్**
**కేసీఆర్ బొట్టు పెట్టి పంపిన అతనినే మనం గెలిపించుకోవాలి- అచ్చంపేట సభ లో కేటిఆర్**
**ఎవరు పోయిన ఉన్నా మీరంతా ఉన్నారు పార్టీకి- ఉద్వేగంగా మాట్లాడిన కేటీఆర్**
**గులాబీ మాయమైన అచ్చంపేట**





**నాగర్ కర్నూల్ 28/9/25:** నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట లో జరిగిన బీ ఆర్ ఎస్ పార్టీ బహిరంగా సభలో బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం బాకీ రాష్ట్రంగా చేశారని, ప్రజలకి అన్ని విధాలా అండగా ఉంటామని హామీ ఇచ్చి నేడు అన్ని బాకీలే అని చెప్పారు. కళ్యాణ లక్ష్మి బాకీ, షాదిముబారక్ బాకీ, ఉద్యోగాలు బాకీ, నాలుగు వేలరూపాయలు బాకీ, రుణ మాఫీ బాకీ అని అన్నారు. రానున్న ఎన్నికల్లో బీ ఆర్ ఎస్ పార్టీ ని గెలిపిస్తే తెలంగాణ ప్రజలు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అచ్చంపేట లో కేసీఆర్ పంపించే కొత్త నాయకుడిని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు శ్రీనివాస్ గౌడ్, లక్ష్మా రెడ్డి మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు న్యాయం జరిగేలా రిజర్వేషన్ల ప్రక్రియ విడుదల చేయాలి

**- గ్రామాలలో ఎప్పటిలాగే రిజర్వేషన్లు కొనసాగించడం సరైనది కాదు**
**- రిజర్వేషన్లు మారని గ్రామాలను గుర్తించి వెంటనే మార్చాలి**
**- లేనియెడల న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించిన**
**తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మందిపాల్ వెంకట్**



**వికారాబాద్ జిల్లా సెప్టెంబర్ 29 పరిగి :** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రిజర్వేషన్లలో చాలా అవకతవకులు ఉన్నాయి ఎన్నో ఏళ్లుగా గ్రామాలకు సరైన రిజర్వేషన్ల ప్రక్రియ విడుదల చేస్తారేమోనని ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఆశావాహులకు నిరాశ మిగులుతుందని మండిపడ్డారు తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి మందీపాల్ వెంకట్, ఆదివారం చౌడాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... శనివారం విడుదల చేసిన రిజర్వేషన్ల ప్రక్రియ జిల్లావ్యాప్తంగా చాలా గ్రామాలలో పాత రిజర్వేషన్ల ప్రక్రియ మాత్రమే విడుదల చేసినట్టు తెలుస్తుంది. ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచు,ల రిజర్వేషన్లపై అధికారులను అడుగగా మాకు అధికారికంగా ఎలాంటి సమాచారం లేదు ఇప్పుడు విడుదల చేసిన ప్రక్రియ, ఎంతవరకు నిజం అనేది మాకె సందేహంగా ఉందంటున్నారు. ఇదిలా ఉంటే అధికారులు చెబుతున్న మాటలకు రాజకీయ నాయకులు చేస్తున్న ప్రచారానికి ప్రజలు అయోమయంలో పడుతున్నారు అంటూ ఆయన తెలిపారు.వికారాబాద్ జిల్లాలో అసలు ఒక్కసారి కూడా రిజర్వేషన్ పరంగా అవకాశం రాని చాలా గ్రామాలు ఉన్నాయి కానీ అలాంటి గ్రామాలకు అవకాశం ఇవ్వకుండా ఇంతకుముందు వచ్చినటువంటి రిజర్వేషన్లను యధావిధిగా ప్రోత్సహిస్తూ.. సోషల్ మీడియాలో రిజర్వేషన్ల ప్రక్రియ విడుదల చేసి ప్రచారం చేయడం జరుగుతుంది. ఇట్టి విషయంపై మేము అధికారులను పాలకులను కోరేది ఒక్కటే వికారాబాద్ జిల్లాలో ఇప్పటివరకు ఏ గ్రామాలకైతే ఎస్సీలైనా ఎస్టీలైనా బీసీలైన మండల వ్యవస్థ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు అవకాశం రానటువంటి గ్రామాలు ఉన్నాయి వాటిని దృష్టిలో పెట్టుకొని వారికి అనుకూలమైన రిజర్వేషన్ కేటాయించాలి తప్ప రాజకీయ ఒత్తిళ్లకు లోనై ఆ గ్రామాలకు అన్యాయం చేయొద్దని వారు అధికారులను కోరారు.అదేవిధంగా మండలలో ఉన్నటువంటి ఎంపీపీ, జడ్పిటిసి,లు రెండు కూడా ఒకే సామాజిక వర్గానికి చెందినటువంటి వ్యక్తుల కేటాయించడం చాలా విడ్డూరంగా ఉంది ఎందుకంటే బాబాసాహెబ్ అంబేద్కర్ కోరుకున్నట్టుగా సామాజిక న్యాయం జరగాలంటే అట్టడుగు వర్గాలకు రాజకీయం అవకాశాలు రావాలంటే జనాభా ప్రాతిపదికన రోస్టర్ విధానాన్ని పరిగణలోనికి తీసుకొని రిజర్వేషన్ కేటాయించాలి అంతేగాని ఈ రిజర్వేషన్ల విధానాన్ని చూస్తుంటే ఇది ఏ మండలంలో వ్యక్తులు రాజకీయంగా బలంగా ఉన్నారో ఆ వ్యక్తులకు అవకాశం రాకుండా చూస్తున్నారు. కాబట్టి రాజకీయ కోణంలో కాకుండా సామాజిక కోణంలో ఆలోచించి ఈ రిజర్వేషన్ ప్రక్రియలు కొనసాగించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ఏ సామాజిక వర్గాలకైతే గ్రామపంచాయతీలో అవకాశాలు రాలేవు ఆ గ్రామ పంచాయతీలకు రిజర్వేషన్ కేటాయించకపోతే న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో బహుజన సంఘ నాయకులు, అంబేద్కర్ సంఘ నాయకులు.తదిదారులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కు నివాళులర్పించిన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి...





**కరీంనగర్ :**భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం రోజున భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు . కరీంనగర్లోని భగత్ నగర్ చౌరస్తా వద్ద గల భగత్ సింగ్ చేపట్టిన ఈ వేడుకలకు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి హాజరయ్యారు . ఈ సందర్భంగా గంగాడి కృష్ణారెడ్డి స్థానిక బిజెపి శ్రేణులతో కలిసి భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడన్నారు. శౌర్యానికి, పరాక్రమానికి అద్వితీయ ప్రతీకగా భగత్ సింగ్ చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. ఇంక్విలాబ్ జిందాబాద్, విప్లవం వర్ధిల్లాలి అనే నినాదాన్ని ప్రజల్లో రగిలించి , స్వాతంత్ర పోరాట స్ఫూర్తిని రగిలించిన గొప్ప దేశభక్తుడు భగత్ సింగ్ అని కొనియాడారు. తన 23ఏళ్ల వయసులో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి ఉరి తీయబడినప్పటికీ తన ఆశయాలను, సిద్ధాంతాలను చంపలేరని చాటి చెప్పిన గొప్ప యోధుడు భగత్ సింగ్ అని తెలిపారు. భగత్ సింగ్ దేశభక్తి కి, త్యాగానికి ప్రతీకగా నిలిచారని, ఆయన స్ఫూర్తిని నేటితరం ఆదర్శంగా తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మేయర్ సునీల్ రావు, నాయకులు నాంపల్లి శ్రీనివాస్, అడిచర్ల రాజు, గుంజేటి శివ, గాయత్రీ దేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఆస్ట్రియా దేశంలో బతుకమ్మ సంబరాలు...





**కరీంనగర్ :**ఆస్ట్రియా దేశ రాజధాని వియన్నా నగరంలో తెలుగు సంగం ఆస్ట్రియా ఆధ్వర్యంలో సద్దుల బతుకమ్మ సంబరాలు ఎంతో వైభవంగా నిర్వహించారు. తెలంగాణ మహిళలు సంప్రదాయ వేషధారణలో, తీరొక్క పూలతో అలంకరించిన బతుకమ్మల చుట్టూ ఆడిపాడుతూ పూల సోయగం, సాంప్రదాయ గీతాల మాధుర్యం, ఆటల సందడితో వేదికను తెలంగాణ ఊరితనంతో నింపేశారు. చిన్నారుల నుండి పెద్దల వరకు అందరూ పాల్గొనడంతో పండుగ మరింత ఉత్సాహంగా సాగింది. ఈ కార్యక్రమానికి భారత రాయబార కార్యాలయం ఐఎఫ్ఎస్ అధికారి నిధి ధిమన్ ముఖ్య అతిథిగా విచ్చేసి, మహిళలతో కలిసి బతుకమ్మ చుట్టూ ఆడిపాడుతూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విదేశాల్లోనూ భారతీయులు తమ మూలాలను మరువకుండా పండుగలు ఘనంగా జరుపుకోవడం నిజంగా అభినందనీయమని, ఇది తెలంగాణ సంస్కృతి వైభవానికి ప్రతిబింబమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గాజుల పండుగను కూడా ప్రత్యేకంగా జరిపారు. పూల వాసన, పాటల మాధుర్యం, భక్తి, ఉత్సాహం అన్ని కలసి ఆస్ట్రియాలో బతుకమ్మ సంబరాలను మరపురాని జ్ఞాపకంగా నిలిపాయి. బతుకమ్మ పూల పండుగ కేవలం ఒక ఉత్సవం మాత్రమే కాక, మన సంస్కృతిని, మన మూలాలను ఎక్కడ ఉన్నా మనతోనే ఉంటాయని గుర్తు చేసే ఆధ్యాత్మిక చిహ్నమని ప్రవాస భారతీయులు సంతోషం వ్యక్తం చేశారు.

## వైయస్సార్సీపి డిజిటల్ క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరించిన తలారి రంగయ్య





**కుందుర్పి సెప్టెంబర్ 28 :**కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు పార్టీ అధినేత వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి అండగా డిజిటల్ఉంటారని, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తల అరాచకాలకు తగిన బుద్ధి చెప్పేందుకే 'డిజిటల్ బుక్'ను తీసుకొచ్చారని మాజీ ఎంపీ, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య తెలిపారు.కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎక్కడైనా పార్టీ శ్రేణులపై కూటమి నేతలు దాడులు చేస్తే 'డిజిటల్ బుక్-క్యూఆర్ కోడ్'లో నమోదు చేయాలని సూచించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో వైసీపీ నాయకులు కార్యకర్తలతో కలిసి కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి 'డిజిటల్ బుక్-క్యూఆర్ కోడ్' నుఆవిష్కరించారు.కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎక్కడైనా పార్టీ శ్రేణులపై కూటమి నేతలు దాడులు చేస్తే 'డిజిటల్ బుక్-క్యూఆర్ కోడ్'లో నమోదు చేయాలని సూచించారు. వెంటనే ఓటీపీ వస్తుందని, మళ్లీ ఎంటర్ చేయడం వల్ల యాప్ లో అప్లోడ్ అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వ పాలనలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులపై దాడులు పెరిగిపోయాయని.. వైసీపీ అధికారంలోకి వచ్చిన మరుక్షణం డిజిటల్ బుక్ ఆధారంగా వారికి చట్ట బద్ధంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు మండలాల కన్వీనర్లు ఎంపీపీలు జెడ్పిటిసిలు పార్టీ శ్రేణులు అనుబంధ విభాగాల కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జిఎస్టి సంస్కరణలు అమలవుతున్న సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ఫోటోలకు పాలాభిషేకం చేసినలింగపాలెం మండల బిజెపి నాయకులు




**ఏలూరు జిల్లా :**ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామంలో మెయిన్ రోడ్డు ప్రక్కన భారతీయ జనతా పార్టీజెండా స్తూపం దగ్గర కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణలు అమలవుతున్న సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్కి పాలాభిషేకం చేయటం అయినది కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ వలన చాలామంది లబ్ధి చేస్తుందని ముఖ్యంగా పేద ప్రజలకు ఉపయోగపడుతుంది కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదములు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు, ఆర్ఎస్ఎస్ చక్రధర్ రావు, ఏలూరు భారతీయ జనతా పార్టీ కార్యదర్శి కుర్ర వెంకటసుబ్రహ్మణ్యేశ్వర వర ప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి ఎస్ వి నాగేశ్వరావు, ప్రవీణ్, సాయి కృష్ణ, కొత్తూరి పుల్లయ్య, సత్యనారాయణ, తాళ్లూరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వల్ప జీవనశైలి మార్పులతో గుండె ఆరోగ్యం పదిలం

**(29 సెప్టెంబర్ "ప్రపంచ గుండె దినం" సందర్భంగా)**

శరీరంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో గుండె ముందు వరుసలో ఉంటుంది. గుండె సంబంధ వ్యాధులను హృదయ నాళ వ్యాధులు(కార్డియోవాస్కులార్ డిసీజెస్) గా కూడా పిలవడం జరుగుతుంది. గుండె సంబంధ వ్యాధులను నిసదయంత్రణకు స్వల్ప జీవనశైలి మార్పులు చేసుకోవలసి ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా సాలీనా దాదాపు 18 మిలియన్ల ప్రజలు గుండె జబ్బుల బారిన పడడం, ప్రపంచ మొత్తం మరణాల్లో 31 శాతం గుండె జబ్బుల కారణంగా (గుండె పోటు, హార్ట్ స్ట్రోక్, హార్ట్ ఫెయిల్యూర్) నమోదు అవుతున్నాయి. ప్రపంచ స్థాయిలో ప్రతి లక్ష మందిలో 235 మంది గుండె జబ్బులతో మరణించగా, భారత్లో మాత్రం 272 మంది ప్రాణాలు కోల్పోతున్నారు. పాశ్చాత్య దేశాల్లో సీనియర్ సిటిజెన్స్ 23 శాతం మంది గుండె జబ్బులతో ప్రాణాలు కోల్పోతుండగా, భారత్లో 52 శాతం మంది తుది శ్వాస విడుస్తున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. తెలుగు రాష్ట్రాలు, మహారాష్ట్ర, కర్నాటక, గుజరాత్ రాష్ట్రాల్లో జాతీయ సగటు కన్న అధికంగా గుండె జబ్బు కారణ మరణాలు సంభవించడం విచారకరం. గుండె జబ్బులు అల్పదాయ, మధ్యాదాయ వర్గాల్లోనే అధికంగా కనిపిస్తున్నాయి. నేటి డిజిటల్ యుగంలో వయసు మళ్లిన వారిలో మాత్రమే కాకుండా యువతలో కూడా గుండె సంబంధ వ్యాధులు పెరుగుతున్నాయి. తీసుకునే అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ కొరవడడం, అధిక ఒత్తిడికి గురి కావడం, నిద్రలేమి రుగ్మతలు, అతిగా ఆల్కహాల్ సేవనం, ధూమపాన దురలవాటు, పర్యావరణ కాలుష్యం లాంటి అలవాట్లతో హృదయ సంబంధ వ్యాధులు బయట పడుతున్నాయి.

**ప్రపంచ గుండె దినం-2025 ఇతివృత్తం:**

హృదయనాళ సంబంధ వ్యాధుల పట్ల అవగాహన, వ్యాధుల కట్టడికి తీసుకోవలసిన జీవనశైలి మార్పులు, గుండెను పరిరక్షించుదునే మార్గాల వివరణ లాంటివని చర్చించడానికి 2000 నుంచి ప్రతి ఏట 29 సెప్టెంబర్ రోజున "ప్రపంచ గుండె దినం (వరల్డ్ హార్ట్ డే)" పాటించడం ఆనవాయితీగా మారింది. ప్రపంచ గుండె దినం-2025 నినాదంగా "గుండె లబ్‌డబ్‌లను ఒక్క క్షణం కూడా మిస్ కావద్దు (డోంట్ మిస్ ఏ బీట్)" అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం కొనసాగుతున్నది. హృదయనాళ సంబంధ వ్యాధుల నియంత్రణకు ప్రభుత్వాలు, ప్రజారోగ్య సిబ్బంది, పౌర సమాజం కలిసికట్టుగా చేయి చేయి కలిపి ముందడుగు వేయాల్సి ఉన్నది. మనం తీసుకునే అతి చిన్న జీవనశైలి మార్పు సహితం గుండెకు కొండంత రక్షణను ఇస్తుందని మరువరాదు. సానుకూల జీవనశైలి మార్పులతో ఆరోగ్య సౌభాగ్యం వర్ధిల్లుతుంది. సులభంగా నియంత్రించగల గుండె జబ్బుల బారిన యువ పడడం సోచనీయం, కడు విచారకరం.

**హృదయనాళ లేదా గుండె జబ్బులకు కారణాలు:**

హృదయనాళ ఆరోగ్యానికి మనం పాటించే ఆధునిక ఆహార అలవాట్లు దోహదపడుతున్నాయి. అధిక ప్రమాదకర సంతృప్త కొవ్వులు, ఉప్పు, చక్కెర, శీతలపానీయాలు, ప్రాసెస్డ ప్యాకేజ్డ్ ఫుడ్స్, ఫాస్ట్ అండ జంక్ ఫుడ్స్, బేకరీ ఫుడ్స్, వేపుడు చేసిన చిరుతిండ్లు లాంటివి తీసుకోవడానికి అలవాటు పడిన వారిలో అధిక రక్తపోటు (బీపీ), మధుమేహం, స్థూలకాయం, కొలెస్టరాల్ స్థాయి పెరగడం లాంటి రుగ్మతలు కన్పిస్తాయి. నిత్యం శారీరక వ్యాయామానికి దూరంగా నిశ్చల జీవనశైలిని పాటిస్తే గుండె జబ్బుల సంభావ్యత పెరుగుతుంది. మన జీవనశైలిలో శారీరక వ్యాయామాన్ని జోడిస్తే బరువు అదుపు, కొలెస్టరాల్ పరిమితుల్లో ఉండడం, హృదయ కండరాలు బలపడడం జరుగుతుంది. పొగ తాగడం అదుపు తప్పితే రక్తంలో ఆక్సిజన్ సరఫరా తగ్గడంతో పాటు ఆర్టరీస్‌లో కొవ్వు పెరుకుపోవడంతో గుండె ఆరోగ్యం బలహీనపడుతుంది. పొర తాగడం అపరిమితంగా జరిగితే బీపీ పెరగడం, గుండె సవ్వడి గతి తప్పడం, హృదయ కండరాలు క్షీణించడం లాంటివి జరిగి గుండె పోటు వచ్చే అవకాశాలు పెంచడం, గుండె వైఫల్యం కూడా జరగవచ్చు. మానసిక ఒత్తిడి పెరిగితే హార్మోన్ల సమతుల్యత దెబ్బతిని బీపీ పెరుగుతుంది. హృదయ ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవలసిన సమతుల పోషకాహారంలో తాజా పండ్లు, కూరగాయలు, తృణ ధాన్యాలు, నట్స్, గింజలు, లెగ్యూమ్స్, చేపలు, తక్కువ కొనదవ్వు కలిగిన పాల ఉత్పత్తులు, ఆలివ్ ఆయిల్ లాంటివి మన జీవనశైలిలో భాగం కావాలి. ప్రతి ఏట ఒకసారి మన గుండె పరీక్షలను చేయించుకోవాలి. రోగం రాక ముందే నివారణ మార్గాలను పాటించాలి. మన గుండె ఆరోగ్యం మన చేతల్లోనే ఉందని తెలుసుకోవాలి. హృదయ సంబంధ వ్యాధుల పట్ల సాధారణ ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలి. మన గుండెను మన హృదయంలో పెట్టి భద్రంగా చూసుకోవాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

# రామేశ్వరంబండలో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు

**- సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు**





**పటాన్ చెరు :**పటాన్ చెరు మండలం రామేశ్వరంబండ గ్రామంలో సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఆదివారం ఏడవ రోజు శ్రీ దుర్గా మాత, శ్రీ మహాచండీ దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. మాజీ సర్పంచ్ అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి ఆధ్వర్యంలో అమ్మవారి మండపం వద్ద గ్రామస్తులతో కలిసి చండీ హోమం నిర్వహించారు. అదేవిధంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంతిరెడ్డిగారి ధరణి అంతిరెడ్డి మాట్లాడుతూ... విజయదశమి పండగను పురస్కరించుకొని శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రోజువారీగా శ్రీ దుర్గామాత అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపడుతున్నమని తెలిపారు. ప్రతిరోజు గ్రామంలో అమ్మవారి మండపం వద్ద అన్నదాన కార్యక్రమం కొనసాగుతుందని చెప్పారు. అమ్మవారి దయతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామేశ్వరంబండ ఉప సర్పంచ్ నాగేష్, ఆంజనేయులు, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, శివశంకర్, లక్ష్మారెడ్డి, పాండు, దానయ్య, రమేష్, సురేష్, చంద్రశేఖర్ రెడ్డి, అంతిరెడ్డిగారి చంద్రశేఖర్ రెడ్డి, అంతిరెడ్డిగారి జీవన్ రెడ్డి, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు, తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం







**కరీంనగర్ :**వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ నిరంజనా చారి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్ ఎస్ ఎస్ మంకమ్మతోట శాఖ ఆధ్వర్యంలో స్థానిక సాయి మానేర్ స్కూల్ లో విజయదశమి ఉత్సవం జరిగింది. కార్యక్రమంలో ప్రధాన వక్తగా మాననీయ జిల్లా సంఘచాలక్ నిరంజనాచారి పాల్గొని ఆయన ప్రసంగించారు. 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. ఎన్నో విదేశీ శక్తులు మన దేశ ఐక్యతను దెబ్బ తీయాలని అలాగే మన అభివృద్ధికి అడ్డంకులు సృష్టిస్తున్నాయి. సామాజిక పరివర్తన మరియు దేశ అభివృద్ధి కొరకు భారతీయులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత, కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం , పర్యావరణ పరిరక్షణ, మరియు పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రోడ్డు స్వప్నాలు శాఖలో పని చేసి రిటైర్ అయిన శ్రీ ఎరుకల రమేష్, పురప్రముఖులు, మరియు స్వయంసేవకులు పాల్గొన్నారు.

# మాతృభూమి సేవ కోసమే ఆర్ఎస్ఎస్....

**జిల్లా ప్రచార ప్రముక్ గీకూరి శ్రీనివాస్ జి....**





**కరీంనగర్ :**భారతదేశాన్ని ఆర్ఎస్ఎస్ మాతృభూమిగా భావిస్తుందని, మాతృ భూమి సేవకోసమే వందేళ్లుగా ఆర్ఎస్ఎస్ నిరంతరం పని చేస్తుందనిజిల్లా ప్రచార ప్రముక్ గీకూరి శ్రీనివాస్ జి తెలిపారు. తిమ్మాపూర్ ఖండ విజయదశమి ఉత్సవము ఆదివారం రోజున మహాత్మ నగర్ లో గల శ్రీ తపాల లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో జరిగింది. ఈ ఉత్సవ కార్యక్రమానికి ముఖ్య వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ సంఘం ప్రారంభించి ఈ విజయదశమికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతుం దన్నారు. డాక్టర్ హెగ్డేవార్ 16 మంది బాలలతో నాగపూర్ కేంద్రంగా ప్రారంభించిన రాష్ట్రీయ స్వయంసేవక సంఘ్ నేడు దేశవ్యాప్తంగా విస్తరించిందన్నారు. దేశంలోని అన్ని జిల్లాలు , మండలాలు, గ్రామాలలో ఆర్ఎస్ఎస్ శాఖలు కొనసాగుతు న్నాయని , కోట్లాదిమంది స్వయం సేవకులు నిరంతరం సమాజ , దేశసేవ కోసం పనిచేస్తున్నారని తెలిపారు. ఈ వంద సంవత్సరములలో భాగంగా పంచ పరివర్తన్ దేశానికి ఎంతో అవసరమని ఆర్ఎస్ఎస్ భావిస్తుందన్నారు. అందులో భాగం గా సామాజిక సమరసత, ప్రకృతి పర్యావరణ, కుటుంబ ప్రబోధన్, పౌర విధులు, స్వదేశీలను వివరించే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ శతాబ్ది ఉత్సవంలో భాగంగా స్వయం సేవకు లు తమ తమ ప్రాంతాలలో పంచ పరివర్తన్ కార్యక్రమాలను విజయవంతంగా చేపడుతున్నారని తెలిపారు. అనంతరం ముఖ్య అతిథి ఆధ్యాత్మిక గురూజీ,శ్రీ గోకులం గోశాల వ్యవస్థాపకులు రాకాడి మాట్లాడారు. ప్రోగ్రాంలో భాగంగా ఆయుధ పూజ,అందరికీ "షమ్మీ బంగారం" అందిం చారు. ఈ కార్యక్రమంలోఖండ కార్యవహ ఆవుల కుమార్ జి, ఖండ శరీరక్ ప్రముఖ్, కొయ్యడ రవిచంద్ర, ఖండ వ్యవస్థ ప్రముఖ్ కొంటు సంపత్, ఖండ సేవా ప్రముఖ్ గాజుల అజయ్, రావుల సత్యనారాయణ,మురళి,తిమ్మాపూర్ ఉపమండలం ప్రముఖ్ కన్నం సాయి కృష్ణ ,స్వయం సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ

**- సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి.రాంగోపాల్, శ్రీ సిద్ధి గణపతి దేవస్థానం డైరెక్టర్ మంజుల రాంగోపాల్**



**పటాన్ చెరు :**తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో పేద ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని, బడుగు, బలహీన వర్గాలకు, పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని పటాన్ చెరు నియోజకవర్గం రుద్రారం గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు బి.రాంగోపాల్, శ్రీ సిద్ధి గణపతి దేవస్థానం డైరెక్టర్ మంజుల రాంగోపాల్ లు అన్నారు. ఆదివారం వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ జాతీయ అగ్ర నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున కార్గే సలహా సూచనలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో వివిధ శాఖలలో 562 ఉద్యోగాల నియామకం చేపట్టిందని చెప్పారు. పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో అండగా ఉంటుందని అన్నారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గత పది సంవత్సరాలలో బీఆర్ఎస్ ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందన్నారు. వీటన్నింటిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలతో ప్రజా ప్రభుత్వాన్ని కొనసాగిస్తుందని అన్నారు. ఎల్లవేళలా బడుగు బలమైన వర్గాలకు, పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనే విధాల కండగా ఉంటుందని వారు తెలిపారు.

# సేవా గుణంతో 14 అవార్డులు అందుకున్న చెడిపోతుల వీరప్ప




**ధర్మవరం సెప్టెంబర్ 28 :** ధర్మవరం నియోజకవర్గంలోని పోట్లమర్రి గ్రామానికి చెందిన చెడిపోతుల వీరప్ప సేవా గుణంతో 14 అవార్డులు అందుకున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా పలు ప్రాంతాలలో రక్తదానం, అన్నదానం చేస్తూ సోషల్ మీడియా ద్వారా పలువురికి రక్తదానంపై అవగాహన కల్పిస్తున్నందుకు గాను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల నుంచి 14 అవార్డులు అందుకోని యువతకు ఆదర్శంగా నిలిచారు. బత్తలపల్లి RDT అసుపత్రి నందు గల తలసేమియాతో బాధపడుతున్న చిన్నారులకు రక్తదానం చేస్తూ పలువురితో రక్తదానం చేయిస్తూ మానవత్వాన్ని చాటుతున్నాడు.

## మండల పార్టీ అధ్యక్షులు మరియుమట్టం గూడెం సొసైటీ చైర్మన్గ గరిమళ్ల. చలపతిరావును సన్మానించిన ఆంధ్రప్రదేశ్ జి అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ పల్లి శ్రీను పసుపు సైనికులు




**ఏలూరు జిల్లా :** కొనిజర్ల మాకు రాజకీయ గురువు,మాకు అత్యంత ఆప్తులు,జగన్మోసపు౼ ఒడ్డి ఆరాచక పరిపాలనలో రొమ్ము విరిచి నిలబడిన ఆయుధ (పసుపు జెండా) రథసారధి,మాలాంటి ఎందరినో పసువు సైనికులుగా తీర్చిదిద్దిన అనుభవశాలి,లింగపాలెం మండల టీడీపీ అధ్యక్షులు %ఆ% మఠంగూడెం సొసైటీ అధ్యక్షులు గరిమళ్ళ చలపతిరావు ఆశీస్సులు నా సోదరులు మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు తాడేపల్లి దాసుబాబు ఆధ్వర్యంలో తీసుకున్న ఆంధ్రప్రదేశ్ గ్రీనింగ్ అండ్ బ్యూటీఫికేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పల్లి శ్రీను ఈ కార్యక్రమంలో కొణిజర్ల గ్రామ టీడీపీ నాయకులు గాలంకి కుటుంబరావు,బూత్ ఇంచార్జిలు పొదిల రాజు, యాదాల అశోక్, ముళ్ళపూడి పండుబాబు,పచ్చిగోళ్ళ పండు రాం,జాలాది మధు పాల్గొన్నారు.

## శ్రీ తిక్కనారాయణ స్వామి ఆలయంలో అన్నదానం



**ధర్మవరం సెప్టెంబర్ 28 :**ధర్మవరం పట్టణంలోని సాయినగర్ నందు వెలసిన శ్రీ తిక్కనారాయణ స్వామి ఆలయంలో ఆదివారం మధ్యాహ్నం అన్నదానం నిర్వహించామని నిర్వాహకులు చిప్పల కళ్యాణ్ చక్రవర్తి తెలిపారు. అయన మట్లాడుతూ.. శ్రీ తిక్కనారాయణ స్వామి ఆలయంలో శ్రీ కృష్ణ చైతన్య భక్త భజన మండలి అధ్వర్యంలో జరుగుచున్న నిత్యాన్నదానం కార్యక్రమములో భాగంగా కీ.శే. చిప్పల రెడ్డప్ప గారి జ్ఞాపకార్థ%శీ% అన్నార్తులకు అన్నదానం చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో కుటుంబ సభ్యులు, పూజారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిటకిటలాడుతున్న దేవరగట్టు





**ఆలూరు :**హొళగుందా మండలం లో వెలసిన దేవరగట్టు భక్తులతో కిట కిట శ్రీ మళమాల్లేశ్వర స్వామి వారికి అభిషేకం బిల్వ అర్చన బండారు అర్చన అమ్మా వారికి కుంకుమ అర్చన ఆకు పూజ అర్చకులు పంప స్వామి మహేష్ స్వామి పూజలు చేశారు చిన్నరాలు కుంకుమ బండారు అట్టిస్తూ వచ్చిన భక్తులకు అన్నదాన్నం ఏర్పాటు చేశారు

## శ్రీ వేదమాత గాయత్రీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు



**ధర్మవరం సెప్టెంబర్ 28 :**ధర్మవరం మునిసిపాలిటీలోని యాదవ వీధిలో వెలసిన శ్రీ వేదమాత గాయత్రి దేవి అలయంలో అలయ అర్చకులు ఆలూరి సంపత్ కుమార్ శర్మ అదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవి శరన్నవరాత్రులలో భాగంగా శ్రీ గాయత్రి దేవి అలంకరణ సేవా నిర్వహించామని తెలిపారు. భక్తులు విరివిగా విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. అమ్మవారి తీర్థప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశామని పేర్కొన్నారు.

## భగత్ సింగ్ జయంతినీ పురస్కరించుకుని డీవైఎఫ్ఐ సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం శ్రమదానం నిర్వహించారు



**ఆదోని :** దోని మండలం లో బాలేకల్లు గ్రామం లో ఈ కార్యక్రమాన్ని సిఐటియు మండల కార్యదర్శి బి వీరారెడ్డి ప్రారంభించారు. సీఐటీయూ, ఆటో యూనియన్ మండల కార్యదర్శి వీరేష్ DYFI అధ్యక్షుడు శ్రీకృష్ణ మాట్లాడుతూ భగత్ సింగ్ యువతకు ఆదర్శమని, ఆయన ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ గ్రామ కార్యదర్శి ఉరుకుందు, ఆటో యూనియన్ నాయకులు రవి, డివైఎఫ్ఐ మండల నాయకులు రమేష్ ఆటో యూనియన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# పారిశుధ్య సేవలు అమూల్యమైనవి...

### బిఆర్ఎస్ నాయకులు - ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ మున్సిపల్ కార్మికులకు దసరా కానుక.. గద్వాల చీరలు, 1500 రూపాయలు కానుక పంపిణీ.




**రామచంద్రాపురం :** మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యమైనవి అని ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ రాజ్ కుమార్ అన్నారు. పౌర సేవల నిమిత్తం శ్రమించే మున్సిపల్ సహాయ సిబ్బంది సేవలకు గుర్తింపుగా తమ ఫౌండేషన్ తరపున వారికి దసరా కానుకలను అందిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఆదివారం తెల్లపూర్ మున్సిపల్ కార్యాలయం లో పనిచేస్తున్న మున్సిపల్ సిబ్బందికి నూతన వస్త్రాలతో పాటు 1500 రూపాయల కానుకను అందించారు. నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై ఉండే మున్సిపల్ సిబ్బంది, పారిశుధ్య కార్మికులను గుర్తించి వారిని సన్మానించడం సామాజిక బాధ్యతగా భావించి ఈ కార్యక్రమం చేపట్టినట్లు రాజ్ కుమార్ తెలిపారు.మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న 200 మంది సిబ్బందిలోని మహిళలకు గద్వాల చీరలు, పురుషులకు రేమండ్స్ వస్త్రాలు అందించారు.రాజ్ కుమార్ ఔదార్యం పట్ల మున్సిపల్ కార్మికులు ధన్యవాదాలు తెలియ చేశారు. తమకు ఏ కష్టం వచ్చిన తమ ఫౌండేషన్ తరపున అండగా ఉంటామని కార్మికులకు రాజ్ కుమార్ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కొమరయ్య, పాండు, సాయి,పాల్గొన్నారు..

## కూటమి ప్రభుత్వానికి ఎమ్మెల్యే రోషన్ కుమార్ కి మర్యాదపూర్వకంగా ధన్యవాదాలు తెలిపిన డీఎస్సీ విద్యార్థి కొండపల్లి సాయికుమార్



**ఏలూరు జిల్లా :**ఏలూరు జిల్లా. లింగపాలెం మండలం అయ్యప్పరాజుగూడెం గ్రామానికి చెందిన కొండపల్లి.సాయికుమార్ తండ్రి సుబ్బారాయుడు కూటమి ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ జోన్ 2 లో టి.జి.టి ఉద్యోగం సాధించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం గ్రామ పార్టీ అధ్యక్షులు మేడికొండ ప్రసాద్ ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తాను ఎన్నో ఏళ్లుగా డి.ఎస్.సి కోసం ఎదురుచూస్తున్నానని కూటమి ప్రభుత్వం తమకు ఎంతో మేలు చేసిందని డీఎస్సీ లో ఉద్యోగం సంపాదించడం ఎంతో ఆనందంగా ఉందని సాయికుమార్ తెలిపారు కూటమి ప్రభుత్వానికి చింతలపూడి ఎమ్మెల్యే రేషన్ కుమార్కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. టిడిపినాయకులు మేడికొండ ప్రసాద్ మాట్లాడుతూ మాట ఇచ్చి తప్పే ప్రభుత్వం తమది కాదని, సూపర్ సిక్స్ పథకాలు అన్ని పూర్తి చేసామని ఇంకా వాగ్దానం చేయని పథకాలు ఎన్నో చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడపడానికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే కి కూటమి నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు.

## అధిక వర్షాల వల్ల విపత్తు కారణం వల్ల మరణించిన ప్రతి ఒక్క గొర్రెలకు కాపరులకు ఒక్క గొర్రెలకు 15000 ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్

### భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య



**ఆస్పరి :**కర్నూలు జిల్లా ఆస్పరి మండలంలో గత నెల నుండి పడుతున్న భారీ వర్షాలకు విపత్తుల కారణంగా మరణించిన వంటి. ప్రతి ఒక్క గొర్రెలకు ప్రభుత్వం 15000 రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని. సిపిఐ జిల్లా కార్యదర్శి బి గిడ్డయ్య ప్రభుత్వానికి. డిమాండ్ చేశారు. ఆస్పరి మండలంలో గత. నేల నుండి అత్యధిక వర్షాలకు. గొర్రెలు తట్టుకోలేక దాదాపు 500 నుండి 1000. గొర్రెలు. మండల వ్యాప్తంగా గొర్రెలు చనిపోవడం జరిగింది చనిపోయిన ప్రతి ఒక్క గొర్రెకు ప్రభుత్వం 15000 రూపాయలు . గొర్రెల కాపరులకు ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వాధికారులను విజ్ఞప్తి చేశారు. ఆస్పరి మండలంలో ఉన్న కైరుప్పల. పుప్పాల దొడ్డి. బిల్లేకల్. పుటికలమర్రి. వలగొండ. ముత్తుకూరు. కారుమంచి. కల్లపారి. దొడగుండ. టీ కోటకొండ .ములుగుందం. బయలు పత్తికొండ. తురవగల్లు. గ్రామాల్లో నివసించే గొర్రెల కాపరులు గొర్రెల పైనే వాళ్ళ జీవన ఉపాధి ఉంటుంది అలాంటి జీవన ఉపాధి పై అకాల వర్షాల వల్ల. విపత్తుల కారణంగా మరణించిన వంటి. ప్రతి ఒక్క గొర్రెకు 15000 రూపాయలు ఇవ్వాలని గొర్రెల కాపరులను ఆదుకోవాలని. ఉన్నతాధికారులు వారికి డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి విరుపాక్షి ఏపీ రైతు సంఘం మండల అధ్యక్షులు బడా సాబ్. ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మన్న రమేష్. సిపిఐ నాయకులు. జయరాముడు నాగేషు నాగరాజు కృష్ణ. రాజు ఎర్ర స్వామి గొర్రెల కాపరులు వీరప్ప ఆంజనేయ రంగన్న. బో రెడ్డి. తురువగల రామాంజనేయులు పురుషోత్తం కల్లపరి తిమ్మప్ప తదితర గొర్రె కాపరులు పాల్గొన్నారు

## ఆశ్చర్య పోటీలలో చింతలపూడి ప్రభుత్వా డిగ్రీ కళాశాల విద్యార్థులు







**ఏలూరు జిల్లా :**ఆచార్య పోటీలలో విజేతలుగా నిలిచిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడి విద్యార్థులు గోపన్నపాలెం ప్రభుత్వ వ్యాయామ కళాశాలలో పురుషులు,మహిళల విభాగాలలో ఆదికవి నన్నయ విశ్వవిద్యాల య అంతర కళాశాలల ఆర్చరీ పోటీలు ది .26/9/2025 న నిర్వహించడం జరిగింది. రెండు విభాగాలలోను ప్రభుత్వ డిగ్రీ కళాశాల చింతలపూడి విద్యార్థులు విజేతలుగా నిలిచారు. తదుపరి జరిగిన యూనివర్సిటీ టీం ఎంపికలో ఇద్దరు బాలికలు ,ఇద్దరు బాలురు యూనివర్సిటీ ఆర్చరీ జట్టుకు ఎంపికయ్యారు. ఈ ఎంపికైన యూనివర్సిటీ జట్టు గురుకాసి యూనివర్సిటీ పంజాబ్ లో జరిగే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ ఆర్చరీ పోటీలలో పాల్గొంటారని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డా.అంజద్ ఆలీ తెలిపారు.మా చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన ఆర్చరీ ఆచార్య పోటీలలో ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. ఈ పోటీలలో విద్యార్థులు తమ ఏకాగ్రత, క్రమశిక్షణ, శారీరక చురుకుదనం, మరియు క్రీడాస్ఫూర్తిని ప్రతిభావంతంగా ప్రదర్శించారు. విద్యార్థులు క్రీడలలో విజయం సాధించడం అనేది ఒక విషయం అయితే, రెండవది వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ అంజద్ ఆలీ కృషీనని, క్రమశిక్షణతో కూడిన శిక్షణ అని గర్వంగా చెప్పుకోవచ్చునని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి శ్రీనివాస్ రావు హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయంతో విద్యాసంస్థకు గౌరవం తీసుకువచ్చిన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి శ్రీనివాసరావు అభినందించారు. ఈ విజయానికి విద్యార్థుల కృషి, క్రీడా శిక్షకుల మార్గదర్శకత్వం, మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహమే కారణమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలలో విజయాలు సాధించాలని కళాశాల అధ్యాపకులు ఆకాంక్షిస్తూ, అభినందనలు తెలియజేశారు.

# గుర్రం జాషువా 130వ జయంతి వేడుకలు



**ఏలూరు, సెప్టెంబర్ 28** ఆదివారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ,ఏలూరుజిల్లాకేంద్ర గ్రంథాల యంలో ఆధునిక కవితాపితామహులు,కవి కోకిల,కవితా విశారద, కవిదిగ్గజ, నవయుగకవి చక్రవర్తి, పద్మ భూషణ్ గుర్రం జాషువా "130వ" జయంతి ను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంను జిల్లాకేంద్ర గ్రంథాలయం ఆధ్వర్యంలో నిర్వహించడమైనది. ఈసందర్భంగా ముందుగా కె.ప్రభాకర్ "సెట్ వెల్ సీఈవో" ముఖ్య అతిథిగాపాల్గొని గుఱ్ఱం జాషువా చిత్రపటంనకు పూలమాలవేసి నివాళులర్పించారు. నగరప్రముఖులు,సామాజిక కార్యకర్త,మానవతస్వచంధ సేవా సంస్థ అభివృద్ధి కమిటీ అధ్యక్షులుమేతర అజయ్ బాబు ఈ కార్యక్రమంనుఉద్దేశించి సామాజిక కార్యకర్తలు మాట్లాడుతూ ఆధునిక తెలుగుకవులలో విశ్వకవిసామ్రాట్ గా గొప్పస్థానంపేరు పొందినవారిలోగుర్రం జాషువా ఘనులు,ప్రసిద్ధులు. ఈయన 1932 వ సంవత్సరంలో రచించినపుస్తకాలలో ఫిరదౌసి, ముంతాజ్ మహల్, 1941లో "గబ్బిలం"అనేరచన ఎంతో ప్రసిద్ధిచెందింది. అయితే ఇందులో సందేశాన్ని పంపేది యక్షుడుకాదు. ఒక అంటరానికులానికిచెందిన కథానాయకుడు తనగోడును కాశీవిశ్వనాధుని కీ చేరవేయడమని "గబ్బిలం"తో సందేశం పంపడమేదీనికథాంశం. ఈయనచేసినసేవలను గుర్తించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం1964 లో ఏ.పీ. శాసనమండలి సభ్యులుగా నియమించారు. 1970లోఆంధ్రవిశ్వ విద్యాలయం వారు "కళాప్రపూర్ణ" బిరుదుతో సత్కరించారు. మరియు1970 లో భారతప్రభుత్వం "పద్మ భూషణ్ పురస్కారం" అందజేసింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవాసంస్థల అధ్యక్షులు, సామాజిక కార్యకర్తలు, పి.తంబి, డొమినిక్, రెడ్డిబాబు, గణేష్, నరసింహారావు, మిల్టన్, వి.టి సందీప్ కుమార్, మరియుజిల్లా కేంద్ర గ్రంథాలయంసిబ్బంది,విద్యార్థులు, పాఠకులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులకు కె. ప్రభాకర్ (సి.ఈ.ఓ సెట్ వెల్ ) గ్రంథాలయాలువిజ్ఞాన నిలయాలు తరచు గ్రంథాలయానికివచ్చివిజ్ఞాన వంతులు కావాలని అవగాహన కల్పిస్తూవిలువైన సూచనలుతెలియజేశారు.

## విజయవాడ కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యురాలుగా మొరుశ్రావణి

**ఏలూరు,సెప్టెంబర్ 28.** తెలుగు దేశం మహిళా నాయకురాలు పెద్దపాడు మండల మాజీ ఎం.పీ.పీ. మోరు శ్రావణి కి దేశములోనే అత్యంత ప్రజాదరణ కలిగిన దేవాలయంలో ఒకటైనవిజయవాడ ఇంద్రకి లాద్రీ పై వెలసిన కనక దుర్గ గుడి ఆలయ కమిటీ సభ్యులు దెందులూరు ఎం. ఎల్. ఎ. చింతమనేని ప్రభాకర్ ఆశీస్సులు, సూచనలతో దెందులూరు నియోజకవర్గం పెదపాడు మండలం గుడిపాడు గ్రామానికి చెందిన మోరు శ్రావణి ని విజయవాడ శ్రీ కనకదుర్గ మల్లేశ్వరి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సుభ్య రాలుగా ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ సందర్భంగా తనపై ఎంతో నమ్మకము తో ఎంపిక చేసిన దెందులూరు శాసనసుభ్యులు చింతమనేని ప్రభాకర్ కి దెందులూరు ని యోజకవర్గ, పెదపాడు మండల తెలుదేశం, జనసేన, బి.జె. పి. కూటమి స భ్యులందరికి మోరు శ్రావణి దశరథ్ దన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా దెందులూరు వ్యసాయమార్కెట్ కమిటీ ఛైర్మెన్ గారపాటి రామసీత,పలువురు నాయకులు మోరు శ్రావణి కి బొకే ను అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.



# టీ20ల్లో చరిత్ర సృష్టించిన నేపాల్ వెస్టిండీస్‌పై ఘన విజయం



షార్జా: నేపాల్ క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. షార్జా వేదికగా జరిగిన టీ20 మ్యాచ్‌లో వెస్టిండీస్‌ను 19 పరుగుల తేడాతో మట్టికరిపించింది. దీంతో ఐసీసీలో టెస్టు హెూదా కలిగిన ఓ జట్టుపై తొలిసారిగా విజయం సాధించింది రికార్డుల్లోకెక్కింది. 3 మ్యాచుల టీ20 సిరీస్‌లో భాగంగా శనివారం ఇరు జట్టు తొలి మ్యాచ్‌లో తలపడ్డాయి. మొదట బ్యాటింగ్ చేసిన నేపాల్ 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 148 రన్స్ చేసింది. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఛేదించేందుకు అష్టకష్టాలు పడిన విండీస్ జట్టు.. నేపాల్ బౌలర్లను ఎదుర్కోలేక 129 పరుగుల వద్ద చతికలబడింది. దీంతో 19 పరుగుల తేడాతో కరీబీయన్ జట్టుపై హిమాలయ దేశం విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో లీడ్‌లో నిలిచింది.నేపాల్ కెప్టెన్ రోహిత్ పౌడెల్ ఆల్‌రౌండ్‌తో షోతో అదరగొట్టాడు. 35 బాల్స్‌లో 38 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచిన పౌడెల్.. 3 ఓవర్లు వేసి ఒక వికెట్ పడగొట్టాడు. చేజింగ్‌లో నేపాల్‌కు వెస్టిండీస్ ఏ దశలో పోటీ నివ్వలేకపోయింది. రెండో ఓవర్‌లోనే 5 రన్స్ వద్ద ఓపెనర్ కైల్ మేయర్స్ వికెట్ కోల్పోయిన విండీస్ జట్టు మళ్లీ కోలుకోలేకపోయింది. క్రమం తప్పకుండా వికెట్లు కోల్పోయి ప్రత్యర్థికి మ్యాచ్‌ను సమర్పించుకుంది. కాగా, ఈ విజయాన్ని ఇటీవల జెన్-జెడ్ ఆందోళనల్లో మరణించిన వారికి అంకితమిస్తున్నట్లు నేపాల్ కెప్టెన్ పౌడేల్ ప్రకటించాడు.

# దాయాదుల మధ్య పోరు అది ఆట మాత్రమే యుద్ధం కాదు




ఆసియాకప్‌లో దాయాదులు భారత్, పాకిస్థాన్ పోరుకు సర్వం సిద్ధమైంది. క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న క్షణం రానే వచ్చింది. పహల్గాం ఉగ్రదాడి తర్వాత ఇరు దేశాల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితి నెలకొన్నది. టోర్నీలో ఇప్పటికే రెండుసార్లు పాక్‌ను మట్టికరిపించిన టీమ్‌ఇండియా మూడోసారి ఓడించాలన్న పట్టుదలతో ఉంది. అయితే భారత్, పాక్ మ్యాచ్‌లో భావోద్వేగాలు రెచ్చగొట్టి తమకు లబ్ధి పొందాలన్న శక్తులు రెండు దేశాల్లో సమాయత్తమవుతున్నాయి. క్రికెట్ మ్యాచ్‌కు మతం, రాజకీయ రంగు పులమటం నిజంగా అత్యంత విషాదం. భారత్, పాక్ పోరాడటం ఇది కొత్త కాదు, ఆఖరి సారి కాదు. మ్యాచ్ గెలిచినప్పుడు కొందరు విపరీత పోకడలు కనబరుస్తున్నారు.అసలు ఇంతటి వివాదాలకు కారణమవుతున్న ఆసియాకప్‌లో భారత్ పోటీపడటం, దానికి బీసీసీఐ అభ్యంతరం చెప్పకపోవడం నిజయంగా ఆశ్చర్యం కల్గిస్తున్నది. బీసీసీఐకి కాసుల పంటకు దేశాన్ని కుదువ పెట్టారని పలువురు ఆరోపిస్తున్నారు. అత్యంత సంపన్న బోర్డుగా బీసీసీఐ క్రికెట్‌ను ఎలా శాసిస్తుందో మనం చూస్తున్నదే. కాకపోతే ఇరు దేశాల్లోని కొంత మంది ప్రజలు దీన్ని జీవన్మరణ సమస్య చేయడం దుర్మార్గం. భారత్, పాక్ మధ్య క్రికెట్ వివాదాలు కొత్తవి కావు. పాక్ అనైతికి బౌలింగ్‌కు సమాధానంగా మ్యాచ్‌ను విరమించిన బిషన్‌సింగ్ బేడీ గతంలో వార్తల్లో నిలిచాడు. అంపైరింగ్‌లో పాకిస్థాన్ వివాదాలు కొత్తవి కావు.ఈ మధ్య భారత్ ఆధిపత్యం ప్రదర్శిస్తున్నప్పటికీ గతంలో పాక్ గొప్ప జట్టు అన్న విషయం మర్చిపోరాదు. హఫీజ్‌ఖాన్, మాజీద్‌ఖాన్, ఇమ్రాన్‌ఖాన్, సర్ఫరాజ్ నవాజ్, జహీర్ అబ్బాస్, మియాందాద్, మదస్సర్ నాజర్, వసీం అక్రమ్, వకార్ యూనిస్, షాహిద్ అఫ్రిది, సయిద్ అన్వర్, షోయబ్ అక్తర్, అబ్దుల్ ఖాదిర్, ఇంజామాముల్ హక్, యూసుఫ్ యోహానా వంటి హేమాహేమీలు పాక్‌ను బలమైన జట్టుగా మార్చారు. అయితే భారత్‌కు లాలా అమర్‌నాథ్, గవాస్కర్, కపిల్‌దేవ్, గుండప్ప విశ్వనాథ్, బేడీ, చంద్రశేఖర్, ప్రసన్న లాంటి వారు పాక్‌తో పోరాడారు. ఐపీఎల్ ఆగమనంతో భారత క్రికెట్ రూపురేఖలు మారిపోయాయి. కోహ్లీ, రోహిత్, సూర్యకుమార్ లాంటి క్రికెటర్ల ఆటతో భారత్ చిరస్మరణీయ విజయాలు సాధించిందిఅంతమాత్రాన పాక్‌పై విజయాన్ని భూతద్దంలో చూడటం సరికాదు. ఇక్కడ భారత ప్రేక్షకులు ఒకటి గుర్తుంచుకోవాలి. బెన్సన్ హెడ్జెస్ వరల్డ్‌కప్ తర్వాత దశాబ్దం పాటు పాక్ చేతిలో ప్రతీసారి ఓటమిపాలయ్యాం. షార్జాలో మియాందాద్ ఆఖరి బంతికి సిక్స్ కొట్టి పాక్‌ను గెలిపించడం ఎవరం మర్చిపోం. ఆ తర్వాత కెనడాలో జరిగిన ద్వైపాక్షిక సిరీస్‌లో తొలిసారి దేబశిష్ మహంతి సూపర్ బౌలింగ్‌తో పాక్‌ను ఓడించాం. కానీ సిరీస్‌ను పాక్ 3-2తో కైవసం చేసుకుంది. ఆ తర్వాత 1996 వరల్డ్‌కప్‌లో పాక్‌పై జడేజా అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన అభిమానుల మదిల ఇప్పటికీ మెదలుతూనే ఉంటుంది.పాకిస్థాన్‌లో లంక జట్టుపై ఉగ్రదాడి తర్వాత ఏ జట్టు అక్కడ ఆడేందుకు ముందుకు రాలేదు. 1992 ప్రపంచకప్ తర్వాత పాక్ మళ్లీ గెలువలేదు. ఇతర క్రీడల్లో భారత్‌పై పాక్ గెలుస్తున్నా..క్రికెట్‌లో మాత్రం కొందరు యాంకర్లు యుద్ధోన్మాదాన్ని సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. ఈ మధ్య మైదానంలో రవూఫ్, ఫర్హాన్ రెచ్చగొట్టే విన్యాసాలు ఈ క్రీడకు మచ్చ తెచ్చాయి. భావోద్వేగాలు గురయ్యేది ప్రేక్షకులు తప్ప..నిజమైన ప్లేయర్లకు రాగద్వేషాలు ఉండవు. గతంలో కత్తులు దూసుకున్న ఇమ్రాన్‌ఖాన్, మియాందాద్, జహీర్ అబ్బాస్, ఇంజామాముల్ హక్, గవాస్కర్, సిద్ధు, కపిల్‌దేవ్, గంగూలీ మధ్య మంచి సంబంధాలు ఉన్నాయి.గతంలో ఒకసారి పాక్‌ను తీవ్రంగా వ్యతిరేకించిన బాల్‌థాక్రే%ొ%మియాందాద్‌ను తన ఇంటికి ఆహ్వానించాడంటే ఆ అభిమాని ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ప్రపంచంలో ఎన్నో దేశాలు యుద్ధాల్లో తలపడ్డాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని క్రీడల్లో విజయం సాధించాలనుకోవడం పొరపాటు. ఏ జట్టు మంచి ఆటను ప్రదర్శిస్తే ఆ రోజు విజయం వారిని వరిస్తుంది. ఆదివారం మ్యాచ్‌లో ఎవరు గెలిచినా, ఓడినా క్రీడాస్ఫూర్తితో అంగీకరించా లి. అనవసర భావోద్వేగాలు రెచ్చగొట్టవద్దు. క్రికెట్ ఇప్పుడు జెంటిల్మన్ గేమ్ కాదు..ఇప్పుడు మరయంత్రం. మ్యాచ్‌లో అనవసర విషయాలు చొప్పించి, ఉద్రిక్తలు రెచ్చగొట్టి పబ్బం గడుపుతున్నారు. వారి నుంచి దూరంగా కేవలం క్రికెట్‌ను ఆస్వాదిస్తూ ఎవరు గెలిచినా ఆటకు జై కొట్టాలి. ఇది ఆట మాత్రమే, యుద్ధం కాదు.

# 11 పరుగులే దూరం..రోహిత్, కోహ్లీ, రిజ్వాన్ రికార్డులను బద్దలు కొట్టే దిశగా అభిషేక్ శర్మ



ఆసియా కప్ 2025 ఫైనల్‌లో దాయాది దేశం పాకిస్థాన్‌తో తలపడటానికి టీమిండియా సిద్ధమవుతుంది. యంగ్ ఓపెనర్ అభిషేక్ శర్మ పలు రికార్డులను బద్దలు కొట్టే అంచున నిలిచాడు. టీ20%×% క్రికెట్ దిగ్గజాలైన రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, మహ్మద్ రిజ్వాన్ వంటి ఆటగాళ్ల రికార్డులను అధిగమించే అవకాశం అతనికి దక్కింది. టోర్నమెంట్‌కు ముందు, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆస్ట్రేలియన్ స్టార్ ట్రావిస్ హెడ్‌తో కలిసి అద్భుతమైన ప్రదర్శనలతో అభిషేక్ శర్మపై చాలా అంచనాలు ఉండేవి.ఆసియా కప్‌లో ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్‌లలో అభిషేక్ శర్మ 51.50 సగటుతో, 204.63 స్ట్రైక్ రేట్‌తో 309 పరుగులు సాధించి టాప్ రన్-గేటర్‌గా నిలిచాడు. ఇందులో మూడు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అన్నీ సూపర్ ఫోర్ దశలో వరుసగా వచ్చాయి. అతని అత్యుత్తమ స్కోరు 75 పరుగులు.అభిషేక్ శర్మ ఇప్పుడు ఒక మల్టీ-నేషన్ టీ20%×% టోర్నమెంట్‌లో ఒక భారతీయుడు చేసిన అత్యధిక పరుగుల రికార్డును బద్దలు కొట్టడానికి కేవలం 11 పరుగుల దూరంలో ఉన్నాడు. 2014 టీ20 ప్రపంచ కప్‌లో విరాట్ కోహ్లీ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును గెలుచుకున్నాడు. ఆ టోర్నమెంట్‌లో కోహ్లీ ఆరు ఇన్నింగ్స్‌లలో నాలుగు హాఫ్ సెంచరీలతో 106.33 సగటుతో 319 పరుగులు సాధించాడు. ఈ రికార్డును అధిగమించడానికి అభిషేక్‌కు కేవలం 11 పరుగులు మాత్రమే అవసరం.అంతేకాకుండా, ఒక టెస్ట్ ఆడే దేశం నుండి టీ20%×% టోర్నమెంట్ లేదా సిరీస్‌లో ఒక బ్యాటర్‌గా అత్యధిక పరుగులు చేసిన ఇంగ్లండ్ ఓపెనర్ ఫిల్ సాల్ట్ రికార్డును కూడా అధిగమించడానికి అభిషేక్ శర్మ కేవలం 23 పరుగుల దూరంలో ఉన్నాడు. 2023లో వెస్టిండీస్ పర్యటన సందర్భంగా, సాల్ట్ ఐదు టీ20%×% మ్యాచ్‌లలో రెండు సెంచరీలు, 119 అత్యుత్తమ స్కోరుతో 82.75 సగటుతో, 185.95 స్ట్రైక్ రేట్‌తో 331 పరుగులు సాధించాడు.అభిషేక్ శర్మ %ు%20లలో అత్యధిక వరుసగా 30o స్కోర్ల విషయంలో రోహిత్ శర్మ (నవంబర్ 2021 నుండి ఫిబ్రవరి 2022 వరకు), మహ్మద్ రిజ్వాన్ (ఏప్రిల్ నుండి అక్టోబర్ 2021 వరకు)తో సమానంగా ఉన్నాడు. అతను మొత్తం ఏడు సార్లు 30కి పైగా స్కోర్లు చేశాడు. మరోసారి 30కి పైగా స్కోరు చేస్తే ఈ ఇద్దరు స్టార్ ఆటగాళ్లను అధిగమించి అగ్రస్థానంలో నిలుస్తాడు.ఈ సంవత్సరం టీ20%×%లలో అభిషేక్ దూకుడు ప్రదర్శించాడు. 11 మ్యాచ్‌లలో 53.45 సగటుతో, 211.51 స్ట్రైక్ రేట్‌తో 588 పరుగులు సాధించాడు. ఇందులో ఒక సెంచరీ, నాలుగు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని మొత్తం టీ20%×% గణాంకాలు 23 మ్యాచ్‌లలో 22 ఇన్నింగ్స్‌లలో 38.36 సగటుతో, 197.65 స్ట్రైక్ రేట్‌తో 844 పరుగులు ఉన్నాయి. ఇందులో రెండు సెంచరీలు, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అతని అత్యుత్తమ స్కోరు 135.

# 5 రోజుల్లో రూ.16 లక్షల కోట్ల నష్టం



స్టాక్ మార్కెట్లో నష్టాలు కొనసాగుతున్నాయి. ఈ కాలంలో భారత స్టాక్ మార్కెట్ తీవ్ర క్షీణతను నమోదు చేసింది. ఈ క్షీణత చాలా తీవ్రంగా ఉండటంతో పెట్టుబడిదారులు కేవలం ఐదు రోజుల్లోనే రూ.16 లక్షల కోట్లు కోల్పోయారు. శుక్రవారం ఒక్క రోజే సుమారు రూ.7 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. శుక్రవారం సెన్సెక్స్ 733.22 పాయింట్లు లేదా 0.90% పడిపోయి 80,426.46 వద్ద ముగిసింది. దీనితో గత వారంలో దాదాపు 2,587 పాయింట్ల క్షీణతను నమోదు చేసింది. ఇంతలో నిఫ్టీ 50 కూడా 236.15 పాయింట్లు లేదా 0.95% పడిపోయి 24,654.70 వద్ద ముగిసింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ %ు-1బీ% వీసాల కోసం ఫీజులను పెంచాలని తీసుకున్న నిర్ణయం కారణంగా ఐటీ స్టాక్‌లు ఒత్తిడిలో ఉన్నాయి. దీని కారణంగా ఐటీ స్టాక్‌లు అత్యధికంగా క్షీణించాయి. దీని కారణంగా శుక్రవారం నిఫ్టీ ఐటీ అత్యధికంగా నష్టపోయింది. టీసీఎస్, హెచ్‌సీఎల్‌టెక్, ఇన్ఫోసిస్ వంటి భారతీయ ఐటీ కంపెనీల షేర్లు శుక్రవారం వరుసగా ఆరో సెషన్‌లో క్షీణతను నమోదు చేశాయి. నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 8% తగ్గింది. టీసీఎస్ అతిపెద్ద నష్టాన్ని చవిచూసింది. టీసీఎస్ 52 వారాల కనిష్ట స్థాయికి పడిపోయింది. అలాగే ఈ వారం మార్చి 2020 తర్వాత టీసీఎస్‌కు అత్యంత దారుణంగా ఉంది. ఐటీ స్టాక్‌లలో ఆరు రోజుల క్షీణత మార్కెట్ క్యాప్‌లో రూ.2 లక్షల కోట్లకు పైగా నష్టాన్ని కలిగించింది.బ్రాండెడ్, పేటెంట్ పొందిన ఔషధాల దిగుమతులపై అక్టోబర్ 1 నుండి 100% సుంకాన్ని ట్రంప్ ప్రకటించారు. దీని తరువాత సన్ ఫార్మా, లుపిన్, అరబిందో ఫార్మా, గ్లాండ్ ఫార్మా, సిప్లాతో సహా అనేక భారతీయ ఔషధ కంపెనీల షేర్లు శుక్రవారం 10% వరకు తగ్గాయి. ఈ సుంకాలు ఈ కంపెనీల పోర్ట్‌ఫోలియోలలో గణనీయమైన భాగాన్ని కలిగి ఉన్న జనరిక్ ఔషధాలను కూడా కవర్ చేస్తాయనే భయాలు కూడా ఉన్నాయి. వోకార్డ్, కాప్లిన్ పాయింట్ వంటి చిన్న ఔషధ కంపెనీల షేర్లు 10% వరకు పడిపోయాయి. సన్ ఫార్మా షేర్లు 52 వారాల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి.స్టాక్ మార్కెట్ క్షీణతకు విదేశీ పెట్టుబడిదారులు అమ్మకాలు జరపడం కూడా ఒక ప్రధాన కారణం. శుక్రవారం విదేశీ పెట్టుబడిదారులు రూ.16,057.38 కోట్ల విలువైన దేశీయ వాటాలను విక్రయించారు. అదే సమయంలో భారతీయ పెట్టుబడిదారులు కూడా రూ.11,464.79 కోట్ల విలువైన వాటాలను విక్రయించారు.గత వారం ఇండెక్స్ 1,000 పాయింట్ల లాభానికి నిఫ్టీ బ్యాంక్ అతిపెద్ద సహకారి. అయితే నిఫ్టీ బ్యాంక్‌కు బ్యాంకింగ్ ఇండెక్స్ నుండి తక్కువ మద్దతు లభించింది. నిఫ్టీ బ్యాంక్ 55,700 స్థాయినిపైకి నిలబెట్టడంలో విఫలమవడమే కాకుండా 55,000 మార్క్, కీలకమైన 54,500 సపోర్ట్ జోన్ కంటే దిగువకు పడిపోయి నిఫ్టీపై ఒత్తిడిని పెంచింది.సోమవారం నుండి డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్షీణించడం కూడా స్టాక్ మార్కెట్‌ను ప్రభావితం చేసింది. డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ దాదాపు 88కి బలహీనపడింది.వచ్చే వారం మార్కెట్‌కు కీలకం. రెండవ త్రైమాసిక వ్యాపార అప్‌డేట్‌లు వచ్చే వారంలో రావడం ప్రారంభమవుతుంది. అక్టోబర్ 1 నుండి ఆటో రంగ అమ్మకాల డేటా కూడా విడుదల అవుతుంది. ఆర్బీఐ ద్రవ్య విధాన కమిటీ కూడా వచ్చే వారం సమావేశం కానుంది. ఇక్కడ రెపో రేటుపై అప్‌డేట్‌ను ఆశించవచ్చు. అక్టోబర్ 9న %ుజూ% త్రైమాసిక ఫలితాల ప్రకటనతో త్రైమాసిక ఫలితాల సీజన్ ప్రారంభమవుతుంది. గురువారం సెలవు దినం కావడంతో తదుపరి వారం కూడా తక్కువగా ఉంటుంది.

# ముత్తూట్ ఫిన్‌కార్ప్‌పై ఆర్బీఐ భారీ జరిమానా.




నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2.7 లక్షల జరిమానా విధించింది. అంతర్గత అంబుడ్స్‌మన్‌కు సంబంధించిన నియంత్రణ ఆదేశాలను కంపెనీ పాటించనందుకు కేంద్ర బ్యాంకు ఈ చర్య తీసుకుంది. మార్చి 31, 2024 నాటికి కంపెనీ ఆర్థిక స్థితి ఆధారంగా ఈ జరిమానా విధించినట్లు శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపింది.షోకాజ్ నోటీసు కూడా జారీ:తనిఖీ సమయంలో కంపెనీ అనేక కీలక నియంత్రణ నిబంధనలను పాటించడం లేదని ఆర్బీఐ తెలిపింది. తదనంతరం ఉల్లంఘనలకు జరిమానా ఎందుకు విధించకూడదో అడుగుతూ కంపెనీకి షో-కాజ్ నోటీసు జారీ చేసింది. ముత్తూట్ ఫిన్‌కార్ప్ తన కేసును లిఖితపూర్వకంగా, వ్యక్తిగత విచారణలో సమర్పించింది. అయితే కంపెనీ లోపాలు తీవ్రమైనవిగా ఆర్బీఐ గుర్తించింది. అలాగే జరిమానా విధించాలని ఆదేశించింది.పోస్టాఫీసులో అద్భుతమైన రాబడి అందించే 5 బెస్ట్ స్కీమ్స్ ఇవే.ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో లోపాలు:కంపెనీ అంతర్గత ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా పాక్షికంగా లేదా పూర్తిగా తిరస్కరించిన ఫిర్యాదులను అంతర్గత అంబుడ్స్‌మన్‌కు స్వయంచాలకంగా చేరవేసే వ్యవస్థను ముత్తూట్ ఫిన్‌కార్ప్ ఏర్పాటు చేయలేదని ఆర్బీఐ తన ఉత్తర్వులో పేర్కొంది. నిబంధనల ప్రకారం.. కస్టమర్లకు న్యాయమైన విచారణ జరిగేలా చూసుకోవడానికి అటువంటి ఫిర్యాదులను స్వయంచాలకంగా తదుపరి స్థాయికి చేరవేయాలి. ఈ మినహాయింపు కంపెనీ అంతర్గత ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో తీవ్రమైన లోపాన్ని ప్రతిబింబిస్తుంది. లావాదేవీలపై ప్రభావం లేదు:ఈ జరిమానా పూర్తిగా నియంత్రణ సమ్మతి లోపాలపై ఆధారపడి ఉంటుందని ఆర్బీఐ స్పష్టం చేసింది. కంపెనీ తన కస్టమర్లతో కుదుర్చుకున్న ఏవైనా లావాదేవీలు, ఒప్పందాలు లేదా ఒప్పందాల చెల్లుబాటును ఇది ప్రభావితం చేయదు. దీని అర్థం కస్టమర్లు చేసుకున్న లావాదేవీలు సురక్షితంగా ఉంటాయి.ఈ జరిమానాతో పాటు బయటపడితే కంపెనీపై మరిన్ని నియంత్రణ చర్యలు తీసుకోవచ్చని కూడా సెంట్రల్ బ్యాంక్ పేర్కొంది. ఈ నిర్ణయం ఆర్థిక సంస్థల పర్యవేక్షణ, నియంత్రణ కఠినతను ప్రతిబింబిస్తుంది. ఇది ఆర్థిక సంస్థల పారదర్శకత, జవాబుదారీతనాన్ని నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకుంది. కంపెనీకి పెద్ద సందేశం: జరిమానా ముఖ్యమైనది కాకపోయినా దాని సందేశం ముఖ్యమైనది. ఈ సంఘటన రంగానికి కస్టమర్ ఫిర్యాదు పరిష్కార ప్రక్రియ ఎలలో పారదర్శకత, కఠినత అవసరమని గుర్తు చేస్తుంది. నిబంధనలకు అనుగుణంగా ఆర్థిక సంస్థలను అప్రమత్తం చేయడానికి కాలాను గుణంగా ఇటువంటి చర్య తీసుకుంటుంది.

# టారిఫ్‌తో వృద్ధికి ముప్పే




: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న ప్రతీకార సుంకాలతో భారత్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నది. దేశీయ ఫార్మా ఎగుమతులపై 100 శాతం టారిఫ్‌లను విధిస్తూ ట్రంప్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఫార్మా రంగ సంస్థలు ఆందోళన చెందుతున్నాయి. ఈ ప్రతీకార సుంకాలతో దేశీయ వృద్ధిరేటు కూడా ఢీలా పడే ప్రమాదం ఉన్నదని ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ క్రిసిల్ అనుబంధ సంస్థయైన క్రిసిల్ ఇంటెలిజెన్స్ తన నివేదికలో వెల్లడించింది. సెప్టెంబర్ నెలకుగాను విడుదల చేసిన రిపోర్ట్‌లో ఈ విషయాన్ని స్పష్టంచేసింది. దేశీయ వినిమయం భారీగా పుంజుకున్నప్పటికీ అంతర్జాతీయ స్థాయిలో ఎగుమతులు ఢీలా పడే హెచ్చరించింది.పెట్టుబడులపై కూడా.దేశీయ వస్తువులపై ట్రంప్ టారిఫ్ బాంబు వేయడంతో ఇప్పటికే ఢీలా పడిన పరిశ్రమ రంగాలు తాజాగా సుంకం విధించడంతో ఫార్మా రంగ సంస్థలపై తీవ్ర స్థాయిలో ప్రభావం చూపనున్నదని తన నివేదిక వెల్లడించింది. దీంతోపాటు దేశీయంగా పెట్టుబడులు పెట్టేవారు వెనుకంజ వేసే అవకాశాలు కూడా ఉన్నాయని పేర్కొంది. అయినప్పటికీ ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడం, వడ్డీరేట్ల కోతల ద్వారా దేశీయ వినిమయం పుంజుకోనుండటంతో వృద్ధికి బాటలు వేయనున్నదని అభిప్రాయపడింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారత వృద్ధిరేటు ఐదు త్రైమాసికాల గరిష్ఠ స్థాయి 7.8 శాతంగా నమోదైంది. క్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో నమోదైన 7.4 శాతం కంటే ఇది అధికం.అలాగే ధరల సూచీ 3.5 శాతానికి తగ్గుముఖం పట్టడంతో రిజర్వు బ్యాంక్ వడ్డీరేట్లను తగ్గించడానికి వీలు పడనున్నదని, దీంతో వృద్ధి మరింత పరుగులు పెట్టే అవకాశాలు కూడా ఉన్నాయని తన నివేదికలో వెల్లడించింది. అధిక వర్షపాతం ప్రభావాన్ని ఇంకా పూర్తిగా అంచనావేయనప్పటికీ, ఆరోగ్యకరమైన వ్యవసాయ వృద్ధితో ఆహార ద్రవ్యోల్బణాన్ని అదుపులో ఉంచుతుందని భావిస్తున్నట్టు వెల్లడించింది. అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు తగ్గుముఖం పట్టడం, కమోడిటీ ఉత్పత్తులు కూడా చౌక కావడం కూడా కలిసిరానున్నదని పేర్కొంది.వడ్డీ కోతలు రెండుసార్లుప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిజర్వుబ్యాంక్ రెండు సార్లు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలున్నాయని తెలిపింది. అమెరికా ఫెడరల్ రిజర్వు క్రమంగా వడ్డీరేట్లను తగ్గిస్తుండటంతో ఈ ప్రభావాన్ని తట్టుకోవడానికి ఆర్బీఐ కూడా వచ్చే సమీక్షల్లో పావు శాతం చొప్పున రేట్లను రెండు సార్లు తగ్గిస్తుందని ఆశిస్తున్నట్టు వెల్లడించింది. ఆ తర్వాతి రేట్లను ముట్టుకోకపోవచ్చని తెలిపింది.

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక



# కాకరేపిన కోమలి ప్రసాద్



కోమలి ప్రసాద్ ఇప్పుడిప్పుడే తెలుగులో పాపులర్ అవుతుంది. హీరోయిన్ గా%ూ% క్యారెక్టర్ ఆర్టిస్టుగా వరుస సినిమాలు, వెబ్ సిరీస్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. తాజాగా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న హిట్ 3 చిత్రంలో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రను పోషించింది.కోమలి ప్రసాద్ ఇప్పుడిప్పుడే తెలుగులో పాపులర్ అవుతుంది. హీరోయిన్ గా%ూ% క్యారెక్టర్ ఆర్టిస్టుగా వరుస సినిమాలు, వెబ్ సిరీస్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. తాజాగా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న హిట్ 3 చిత్రంలో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రను పోషించింది.కోమలి ప్రసాద్ ఇప్పుడిప్పుడే తెలుగులో పాపులర్ అవుతుంది. హీరోయిన్ గా%ూ% క్యారెక్టర్ ఆర్టిస్టుగా వరుస సినిమాలు, వెబ్ సిరీస్ చేస్తూ ప్రేక్షకులను అలరిస్తుంది. తాజాగా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న హిట్ 3 చిత్రంలో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రను పోషించింది.హిట్ 2లో పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించింది. ఇక ఇప్పుడు హిట్ 3లోనూ పోలీస్ ఆఫీసర్ గా అదరగొట్టేసింది. ఈ సినిమాతోనే ఈ ముద్దుగుమ్మకు మరింత క్రేజ్ వచ్చేసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కోమలీ ప్రసాద్.. తన గురించి ఆసక్తికర విషయాలను బయటపెట్టింది. కోమలీ ప్రసాద్ మాట్లాడుతూ.హిట్ 2లో పోలీస్ ఆఫీసర్ పాత్రలో నటించింది. ఇక ఇప్పుడు హిట్ 3లోనూ పోలీస్ ఆఫీసర్ గా అదరగొట్టేసింది. ఈ సినిమాతోనే ఈ ముద్దుగుమ్మకు మరింత క్రేజ్ వచ్చేసింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న కోమలీ ప్రసాద్.. తన గురించి ఆసక్తికర విషయాలను బయటపెట్టింది. కోమలీ ప్రసాద్ మాట్లాడుతూ."నేను డెంటిస్ట్ ను.. డాక్టర్ చదువు పూర్తి చేసి డెంటిస్ట్ గా పనిచేశాను. సినిమాల్లోకి వస్తానంటే నాన్న ఒప్పుకోలేదు. డాక్టర్ సర్టిఫికెట్ ఉన్నాకే ఏదైనా చేయమన్నారు. చేతిలో డిగ్రీ ఉంటే సేఫ్గా ఉంటుంది అని చెప్పారు. అందుకే ఇండస్ట్రీలోకి లేట్ గా వచ్చాను. న్యూయార్క్ వెళ్లి మాస్టర్స్ చేద్దాం అనుకున్నాను. అప్పుడే నేను సీత దేవి సినిమా ఛాన్స్ వచ్చింది."నేను డెంటిస్ట్ ను.. డాక్టర్ చదువు పూర్తి చేసి డెంటిస్ట్ గా పనిచేశాను. సినిమాల్లోకి వస్తానంటే నాన్న ఒప్పుకోలేదు. డాక్టర్ సర్టిఫికెట్ ఉన్నాకే ఏదైనా చేయమన్నారు. చేతిలో డిగ్రీ ఉంటే సేఫ్గా ఉంటుంది అని చెప్పారు. అందుకే ఇండస్ట్రీలోకి లేట్ గా వచ్చాను. న్యూయార్క్ వెళ్లి మాస్టర్స్ చేద్దాం అనుకున్నాను. అప్పుడే నేను సీత దేవి సినిమా ఛాన్స్ వచ్చింది.నా సెకండ్ సినిమా డైరెక్టర్ అందులో హీరో. నటించమని అడగడంతో నా మాస్టర్స్ అప్లికేషన్ చింపేసి సినిమాల్లోకి వచ్చాను" అంటూ చెప్పుకొచ్చింది. కోమలీ ప్రసాద్ క్యాసికల్ డ్యానర్. తెలుగులో నెపోలియన్, హిట్, టచ్ మీ నాట్, లూజర్ వంటి చిత్రాల్లో నటించింది.నా సెకండ్ సినిమా డైరెక్టర్ అందులో హీరో. నటించమని అడగడంతో నా మాస్టర్స్ అప్లికేషన్ చింపేసి సినిమాల్లోకి వచ్చాను" అంటూ చెప్పుకొచ్చింది. కోమలీ ప్రసాద్ క్యాసికల్ డ్యానర్. తెలుగులో నెపోలియన్, హిట్, టచ్ మీ నాట్, లూజర్ వంటి చిత్రాల్లో నటించింది.ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ చిన్నది షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తుంది ఈ ముద్దుగుమ్మ.ఇక ఈ చిన్నది సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఈ చిన్నది షేర్ చేసిన ఫోటోలు సోషల్ మీడియాను షేక్ చేస్తుంది ఈ ముద్దుగుమ్మ.

# ముఖ్యమంత్రితో కలిసి ఢిల్లీలో బతుకమ్మ ఆడిన ఉపాసన



తెలంగాణ రాష్ట్రానికి చెందిన గొప్ప సాంస్కృతిక పండుగ బతుకమ్మ ఉత్సవాలు ఇప్పుడు దేశ రాజధాని ఢిల్లీలోనూ అట్టహాసంగా జరిగాయి. ఢిల్లీలోని ఒక ప్రముఖ కాలేజీలో తెలుగు విద్యార్థుల ఏర్పాటు చేసిన ఈ బతుకమ్మ వేడుకలు ఎంతో ఉత్సాహంగా, భక్తిశ్రద్ధలతో సాగాయి. ఈ కార్యక్రమానికి ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, మెగా హీరో రామ్ చరణ్ సతీమణి ఉపాసన కొణిదెల ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. బతుకమ్మను నెత్తిపై ఎత్తుకుని విద్యార్థులతో కలిసి పాటలు పాడుతూ సీఎం రేఖా గుప్తా, ఉపాసన ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అనంతరం ఈ వేడుకకు సంబంధించిన ఫోటోలు, వీడియోలను రేఖా గుప్తా తన సోషల్ మీడియా ఖాతాలో షేర్ చేశారు."ఇది కేవలం పూల పండుగ మాత్రమే కాదు. ఇది మాతృత్వానికి, జీవానికి, ప్రకృతికి గల గౌరవానికి ప్రతీక. తెలంగాణ మహిళలు తరతరాలుగా కొనసాగిస్తున్న ఈ సంప్రదాయం, భారతదేశ సాంస్కృతిక ఐక్యతకు చిహ్నం. ఢిల్లీలోని తెలుగు విద్యార్థులు ఇలా నిర్వహించటం అభినందనీయం. రాష్ట్రాల మధ్య సాంస్కృతిక బంధాన్ని బలోపేతం చేస్తుంది." అని పేర్కొన్నారు. రేఖా గుప్తా ట్వీట్‌ను ఉపాసన కొణిదెల రీట్వీట్ చేస్తూ, "తెలంగాణ సంస్కృతిని గౌరవిస్తూ, మాతో కలిసి బతుకమ్మ జరుపుకున్నందుకు ఢిల్లీ ముఖ్యమంత్రికి ప్రత్యేక ధన్యవాదాలు," అంటూ స్పందించారు. ఉపాసన హాజరు కావడం ఈ వేడుకకు మరింత ప్రజ్ఞను తీసుకొచ్చిందని అక్కడి తెలుగు విద్యార్థులు భావిస్తున్నారు. ప్రస్తుతం రేఖా గుప్తా, ఉపాసన పాల్గొన్న బతుకమ్మ వేడుకల ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. పూలతో తయారుచేసిన బతుకమ్మలు, సంప్రదాయ తెలంగాణ దుస్తులలో విద్యార్థులు, అతిథులు ఇవన్నీ ఢిల్లీలో ఒక చిన్న తెలంగాణను గుర్తు చేసాయి. తెలంగాణ సాంస్కృతిక సంపదను దేశ రాజధానిలో కూడా ఇలా ఘనంగా నిర్వహించడం అనేది సాంస్కృతిక ఐక్యతకు ప్రతీక. బతుకమ్మ వేడుకల్లో ఢిల్లీ ముఖ్యమంత్రి, ప్రముఖులు పాల్గొనడం, యువతతో కలిసి సంబరాల్లో మునిగితేలడం మన సంప్రదాయాల విలువను దేశవ్యాప్తంగా చాటింది

# చిన్న గ్యాప్ ఇచ్చింది

ప్రస్తుతం దక్షిణాదిలోని క్రేజీ హీరోయిన్లలో ఆమె ఒకరు. ఒక్క సినిమాతోనే విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించింది. అయితే తెలుగులో ఈ బ్యూటీకి అనుకున్నంత క్రేజ్ వచ్చినా.. ఆశించిన స్థాయిలో ఆఫర్స్ మాత్రం రాలేదు ఆమె సంయుక్తమీనన్. ప్రస్తుతం దక్షిణాదిలోని క్రేజీ హీరోయిన్లలో ఆమె ఒకరు. ఒక్క సినిమాతోనే విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించింది. అయితే తెలుగులో ఈ బ్యూటీకి అనుకున్నంత క్రేజ్ వచ్చినా.. ఆశించిన స్థాయిలో ఆపర్స్ మాత్రం రాలేదు ఆమె సంయుక్తమీనన్. ప్రస్తుతం దక్షిణాదిలోని క్రేజీ హీరోయిన్లలో ఆమె ఒకరు. ఒక్క సినిమాతోనే విపరీతమైన క్రేజ్ సొంతం చేసుకుంది. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటించింది. అయితే తెలుగులో ఈ బ్యూటీకి అనుకున్నంత క్రేజ్ వచ్చినా.. ఆశించిన స్థాయిలో ఆపర్స్ మాత్రం రాలేదు ఆమె సంయుక్తమీనన్. గోల్డెన్ బ్యూటీగా ఇండస్ట్రీలో స్టార్ డమ్ సంపాదించుకుంది సంయుక్తా మీనన్.. అయినా టాలీవుడ్ మాత్రం పట్టించుకోలేదు. దీంతో సంవత్సరంపాటు తెలుగులో ఒక్క సినిమా చేయలేదు. కానీ ఇప్పుడు ఆమె చేతిలో ఏకంగా 8 సినిమాలు ఉన్నాయి.గోల్డెన్ బ్యూటీగా ఇండస్ట్రీలో స్టార్ డమ్ సంపాదించుకుంది సంయుక్తా మీనన్.. అయినా టాలీవుడ్ మాత్రం పట్టించుకోలేదు. దీంతో సంవత్సరంపాటు తెలుగులో ఒక్క సినిమా చేయలేదు. కానీ ఇప్పుడు ఆమె చేతిలో ఏకంగా 8 సినిమాలు ఉన్నాయి.2016 నుంచి మలయాళంలో పలు చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. పవన్ కళ్యాణ్, రానా కలిసి నటించిన భీమ్లా నాయక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత బింబిసార, సార్, విరూపాక్ష చిత్రాలతో వరుస హిట్స్ అందుకుంది. ఇప్పటివరకు ఆమె నటించిన చిత్రాలన్ని బాక్సాఫీస్ వద్ద విజయం సాధించాయి.2016 నుంచి మలయాళంలో పలు చిత్రాల్లో నటిస్తూ తనకంటూ ఓ ఇమేజ్ క్రియేట్ చేసుకుంది. పవన్ కళ్యాణ్, రానా కలిసి నటించిన భీమ్లా నాయక్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది. ఆ తర్వాత బింబిసార, సార్, విరూపాక్ష చిత్రాలతో వరుస హిట్స్ అందుకుంది. ఇప్పటివరకు ఆమె నటించిన చిత్రాలన్ని బాక్సాఫీస్ వద్ద విజయం సాధించాయి.దీంతో ఈ అమ్మడిని గోల్డెన్ బ్యూటీ అన్నారు. కానీ వరుస హిట్స్ అందుకున్నప్పటికీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో ఆఫర్స్ మాత్రం రాలేదు. 2023లో ఆమె హీరోయిన్ గా చేసిన డెవిల్ మూవీ అంతగా ఆకట్టుకోలేదు. ఆ తర్వాత మరో సినిమా అనౌన్స్ చేయలేదు.దీంతో ఈ అమ్మడిని గోల్డెన్ బ్యూటీ అన్నారు. కానీ వరుస హిట్స్ అందుకున్నప్పటికీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో ఆఫర్స్ మాత్రం రాలేదు. 2023లో ఆమె హీరోయిన్ గా చేసిన డెవిల్ మూవీ అంతగా ఆకట్టుకోలేదు. ఆ తర్వాత మరో సినిమా అనౌన్స్ చేయలేదు.చాలా కాలంగా మరో సినిమా చేయకుండా సైలెంట్ అయిన ఈ బ్యూటీ ఇప్పుడు 8 సినిమాల్లో నటిస్తుంది. బాలకృష్ణతో అఖండ 2, పూరీ, విజయ్ సేతుపతి కాంబో, శర్వానంద్ జోడిగా నారీ నారీ నడుమ మురారీ, బెల్లంకొండ శ్రీనివాస్ తో హైందవ, నిఖిల్ జోడిగా స్వయంభు, లారెన్స్ బెంజ్, హిందీలో మహారాణి చిత్రాల్లో నటిస్తుంది. చాలా కాలంగా మరో సినిమా చేయకుండా సైలెంట్ అయిన ఈ బ్యూటీ ఇప్పుడు 8 సినిమాల్లో నటిస్తుంది. బాలకృష్ణతో అఖండ 2, పూరీ, విజయ్ సేతుపతి కాంబో, శర్వానంద్ జోడిగా నారీ నారీ నడుమ మురారీ, బెల్లంకొండ శ్రీనివాస్ తో హైందవ, నిఖిల్ జోడిగా స్వయంభు, లారెన్స్ బెంజ్, హిందీలో మహారాణి చిత్రాల్లో నటిస్తుంది.



# టాలీవుడ్‌లో లెనిన్ హవా మొదలైంది




అక్కినేని యంగ్ హీరో అఖిల్ ఇప్పుడు తన కెరీర్‌లో మంచి హిట్ కొట్టాలనే కసితో ఉన్నాడు. "ఏజెంట్" మూవీ ఫెయిల్యూర్ తర్వాత పెద్ద సక్సెస్ కోసం వెయిట్ చేస్తున్న అఖిల్, ఇప్పుడు "లెనిన్" పేరుతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. తాజా సమాచారం ప్రకారం ఈ సినిమా నవంబర్ 17వ తేదీన వరల్డ్ వైడ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే షూటింగ్ దాదాపు 80 శాతం పూర్తవగా, మిగిలిన భాగాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని మేకర్స్ ఫిక్స్ అయ్యారు. ఆ వెంటనే పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలవనున్నాయి. త్వరలోనే ఆఫిషియల్ రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్ రాబోతుందని టాక్. అంతేకాదు, ప్రమోషన్స్ కూడా అదే సమయంలో మొదలు పెట్టేలా ప్లాన్ చేస్తున్నారు."లెనిన్" నుంచి విడుదలైన టైటిల్ గ్లింప్స్ వీడియోకు సోషల్ మీడియాలో మంచి రెస్పాన్స్ వచ్చింది. రగ్గడ్ లుక్‌లో అఖిల్ కనిపించిన విధానం ఫ్యాన్స్‌ని ఆశ్చర్యపరిచింది. మైథాలజీ టచ్‌తో రూపొందించిన గ్లింప్స్ వీడియో.. సినిమాపై బజ్ పెంచింది. ఈ సినిమాకు "వినరో భాగ్యం విష్ణు కథ" ఫేమ్ మురళి కిషోర్ అబ్బూరి దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండగా, అన్నపూర్ణ స్టూడియోస్ భాగస్వామిగా ఉంది. మ్యూజిక్ డైరెక్టర్‌గా తమన్ సాహిత్యం, సంగీతం అందిస్తున్నారు.మొదట అఖిల్ సరసన శ్రీలీల హీరోయిన్‌గా అనౌన్స్ చేసినప్పటికీ, డేట్స్ సమస్యల కారణంగా ఆమె స్థానంలో భాగ్యశ్రీ బోర్సేను తీసుకున్నారు. ఇప్పటికే శ్రీలీలతో తెరకెక్కించిన కొన్ని సన్నివేశాలను భాగ్యశ్రీతో తిరిగి షూట్ చేయాల్సి రావడం వల్ల కొంత డబుల్ వర్క్ అయినా, మూవీ ప్రొగ్రెస్స్ లో ఎలాంటి ఆలస్యం లేకుండా ముందుకు సాగుతోంది. అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు మళ్లీ ప్రొఫెషనల్ లైఫ్‌పై ఫోకస్ పెట్టారు. "లెనిన్" సినిమాని పూర్తి చేసే పనిలో పడ్డారు. ఈ ప్రాజెక్ట్‌తో అఖిల్ తన కెరీర్‌ను మళ్లీ పట్టాలెక్కించగలరా అన్నది సినీ వర్గాల్లో ఆసక్తికర చర్చగా మారింది. మొత్తానికి, "లెనిన్" మూవీ అఖిల్ కెరీర్‌లో కీలకంగా మారనుంది. సినిమా రిలీజ్ తేదీ నవంబర్ 17గా ఫిక్స్ కావడంతో, అక్కినేని అభిమానులు ఊపిరి పీల్చుకుంటున్నారు. మరి ఈ సారి అఖిల్ బ్లాక్‌బస్టర్ కొడతాడో లేదో చూడాలి.

# సుమన్ శెట్టితో గొడవ దెబ్బకు ఓటింగ్‌లో ఫసక్



బిగ్ బాస్ తెలుగు సీజన్ 9 రసవత్తరంగా సాగుతోంది. సెప్టెంబర్ 07న ప్రారంభమైన ఈ రియాలిటీ షో ఇప్పటికే మూడో వారం ఎండింగ్ కు చేరుకుంది. మొత్తం 15 మంది హౌస్ లోకి అడుగు పెడితే ఇద్దరూ ఎలిమినేట్ అయ్యారు. గత రెండు వారాల్లో శ్రష్ఠి వర్మ, మనీష్ ఎలిమినేట్ అయ్యారు. మూడో వారం మాత్రం డబుల్ ఎలిమినేషన్ ఉండనుందని ప్రచారం జరిగింది. ఇలాంటి పరిస్థితుల్లో వైల్డ్ కార్డ్ అంటూ మరో కామనర్ దివ్య నిఖితని హౌసులోకి తీసుకొచ్చారు. ఈమె బదులుగా ఎవరిని హౌస్ నుంచి బయటకు పంపాలని హౌస్ మేట్స్ ను అడిగాడు బిగ్ బాస్. దీనికి అందరూ సంజనా పేరు చెప్పారు. దీంతో ఆమెను శనివారం ఎపిసోడ్‌లోనే బిగ్ బాస్ స్టేజీపై తీసుకొచ్చేశారు. అయితే సంజనాను నిజంగానే ఎలిమినేట్ చేసేస్తారా? లేదా సీక్రెట్ రూంలోకి పంపిస్తారా అన్నది ఆదివారం ఎపిసోడ్ లో తేలనుంది. మరోవైపు ఈ వారం నామినేషన్లలో పవన్ కళ్యాణ్, హరీశ్, ప్రియ, ఫ్లోరా సైనీ, రాము రాథోడ్, రీతూ చౌదరి ఉండగా ఉన్నారు. వీరికి ఆన్ లైన్ ఓటింగ్ కూడా జరిగింది. శుక్రవారం రాత్రిలో ఓటింగ్ లైన్స్ కూడా క్లోజ్ అయ్యాయి.ఆన్ లైన్ ఓటింగ్ పరంగా ప్రస్తుతం రాము రాథోడ్ టాప్ లో ఉన్నట్లు తెలుస్తోంది. గత రెండు వారాలు త్రుటిలో ఎలిమినేషన్ తప్పించుకున్న ఫ్లోరా సైనీ ఇప్పుడు ఏకంగా రెండో స్థానంలో ఉండడం గమనార్హం. ఇక కాంట్రవర్సీ క్వీన్ రీతూ చౌదరి మూడో స్థానంలో ఉండగా మాస్క్ మ్యాన్ హరీశ్ నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. ఇక ఐదు, ఆరు స్థానాల్లో పవన్ కల్యాణ్, ప్రియ ఉన్నారు. అంటే ప్రస్తుతం కల్యాణ్, ప్రియ డేంజర్ జోన్ లో ఉన్నారన్న మాట. మరీ ముఖ్యంగా ప్రియ ఈ వీక్ లో బయటకు వెళ్లనుందని తెలుస్తోంది. ఈ సీజన్ ప్రారంభంలో కామనర్ కోటాలో అడుగు పెట్టిన ప్రియ ఆడియెన్స్ నుంచి పాజిటివ్ రెస్పాన్స్ తెచ్చుకుంది. అయితే అనవసరంగా సెలబ్రిటీలతో గొడవకు దిగడం, యాటిట్యూడ్ చూపిస్తూ అనవరసరంగా నెగెటివ్ ఫీడ్ బ్యాక్ తెచ్చుకుంది. ఇక గతవారం సుమన్ శెట్టితో గొడవ ప్రియకు మరింత మైనస్ గా మారింది. అది ఓటింగ్ ప్రతికూల ప్రభావం చూపించింది.

# ప్రభాస్ అభిమానుల ఎదురు చూపులకి తెర పడింది




హారర్ కామెడీ మిశ్రమంగా తెరకెక్కుతున్న రిబెల్ స్టార్ ప్రభాస్ సినిమా 'ది రాజా సాబ్' ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొల్పుతోంది. మారుతి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో వింటేజ్ ప్రభాస్ కామెడీ టైమింగ్, డార్లింగ్ ప్రభాస్ స్టైల్ ప్రేక్షకులకి పిచ్చెక్కిస్తుందని దర్శకుడు ఇప్పటికే హింట్ ఇచ్చారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్, టీజర్‌లతో మంచి బజ్ క్రియేట్ అయిన ఈ సినిమాకు ట్రైలర్ విడుదలకు రంగం సిద్ధమైంది. తాజాగా చిత్ర బృందం అధికారికంగా ప్రకటించిన సమాచారం ప్రకారం, 'ది రాజా సాబ్' ట్రైలర్‌ను సెప్టెంబర్ 29వ తేదీ సోమవారం సాయంత్రం 6 గంటలకు విడుదల చేయనున్నారు.ఇది కేవలం డిజిటల్ రిలీజ్ మాత్రమే కాకుండా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ఎంపిక చేసిన థియేటర్లలో స్పెషల్ స్క్రీనింగ్ కూడా ప్లాన్ చేసినట్లు సమాచారం. ఈ మూవీపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్న నేపథ్యంలో ట్రైలర్ మరింత హైప్ క్రియేట్ చేయనుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇక ఈ ట్రైలర్ మరో హైలైట్ ఏమిటంటే%ూ% అక్టోబర్ 2న థియేటర్లలో విడుదల అవుతున్న 'కాంతార: ఏ లెజెండ్' సినిమాతో పాటు స్క్రీనింగ్ చేయనున్నారు. రిషబ్ శెట్టి హీరోగా నటించి, దర్శకత్వం వహించిన ఈ పాన్ ఇండియా సినిమాతో 'ది రాజా సాబ్' ట్రైలర్ థియేటర్లో ప్రేక్షకులను అలరించనుంది.ఇక ప్రభాస్ పుట్టినరోజు (అక్టోబర్ 23) ను పురస్కరించుకుని, ఈ సినిమా నుంచి ఫస్ట్ సాంగ్‌ను రిలీజ్ చేయడానికి కూడా మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ ఇప్పటికే ఈ విషయంపై క్లారిటీ ఇచ్చారు. ఈ సినిమాలో ప్రభాస్ సరసన నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. అలాగే సంజయ్ దత్ కీలక పాత్రలో కనిపించనుండగా, ప్రభాస్ శీను, సప్తగిరి, వీటీవీ గణేష్ వంటి హాస్య నటులు సినిమాకు మరింత ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించనున్నారు. చిత్రానికి మ్యూజిక్ ఎస్.ఎస్. తమన్ అందిస్తున్నారు. మొత్తం మీద డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వస్తున్న 'ది రాజా సాబ్' ట్రైలర్ విడుదలపై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com